*Issued on 21-2-61*

Volume. 71

No. 3

23rd March, 1960
(Wednesday)
3rd Chaitra 1882 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Business of the House | ... 171 |
| Calling attention to matters of urgent public Importance | |
| re: Strike by the Students of Government Ayurvedic College, Hyderabad. | ... 171-183 |
| Budget for the year 1960-61—Voting of Demands for Grants | |
| Demand No. IX — Irrigation—Rs. 2,35,93,300<br>Demand No. XXXIX — Capital Outlay on Irrigation —Rs. 7,94,50,100<br>Demand No. XLIII — Capital Outlay on Multipurpose River Schemes—Rs. 9,01,79,000 (Passed) | ... 184-243 |
| Demand No. XXVI—Welfare of Scheduled Castes and Tribes Rs. 3,15,97,200 | ... 244-256 |
| Government Bill: | |
| The Hyderabad Gram Panchayat (Andhra Pradesh Amendment) Bill, 1960 | ... 257-282 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Sixty second day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 23rd March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### BUSINESS OF THE HOUSE

శ్రీ బసవ మానయ్య (ఆంథోల్) : అధ్యక్షా, ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు అసెంబ్లీ సమావేశం అవుతుందని సెక్రటరీగారు తెల్పారు. రీజినల్ కమిటీకూడ ఈరోజే మూడు గంటలకు జరుగుతుందని మాకు చాలారోజుల క్రిందటే నోటీసు పంపించారు. రెండూ ఇక్కడనే సమావేశం అవుతాయి కనుక రెండూ ఒకేటైమ్‌కు ఎలా జరుగుతాయి ?

మిస్టర్ స్పీకర్ : అసెంబ్లీ సమావేశానికి ఒక అరగంట ముందుగా రీజినల్ కమిటీ సమావేశం అవుతుంది.

### CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re : Strike by the Students of Government Ayurvedic College, Hyderabad.*

*Mr. Speaker :* Now, hon. Sri Vavilala Gopalakrishnayya will speak for a few minutes on his Motion Under Rule 74 regarding the strike of the students of Government Ayurvedic College at Hyderabad.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఇదివరకు గవర్నమెంటు ఆయుర్వేదకళాశాల నడుపుతున్నది. అంతకుముందు పణిక్కర్ స్కూల్ ఒకటిఉండేది. దానికి దీనికి అట్టే సంబంధంలేదు; దానిలో స్టూడెంట్సు కొందరు దీనిలోకి వచ్చారు తప్పితే. జాటియా కమిటి వేసినప్పుడు మోడరన్ మెడిసిన్ దీనిలో కలపాలని వారు చెప్పారు.

"In Midwifery, Surgical and Ophthalmic Wards, the students were instructed to see certain Antibiotics, Chemotherapeutics, and other essential Drugs, to avoid post-natal and post-operative complications. Without knowing the Pharmacological Actions and the dosage of the Drugs, they are instructed to put them in practice. Hence the study of Modern Pharmacology and Modern Medicine are vitally necessary."

అది కావాలని గవర్నమెంటుకు తెలియపరిచారు. దానిని విచారణ చేస్తామని ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టు యింకా రాలేదు. ఆ కమిటీ ప్రెసిడెంట్ సాధ్యంకాదని అన్నారని, అందువల్ల మరో ప్రెసిడెంట్‌ను వేయటం జరిగింది. వారు సమావేశం అయ్యేటప్పటికి ఎగ్జామినేషన్స్ అయిపోయి 4 ఇయర్ పూర్తి అవుతుంది. అది పూర్తయిన తరువాత కొత్తగావచ్చే స్కీమ్సు వారికి ఎప్లయికావు, అందుచేత వారు విధిలేక స్ట్రైక్ ఫాస్టు జరుపుతున్నారు. ఇప్పుడు డ్రగ్ యాక్టుకూడ వచ్చింది. ఆ డ్రగ్ యాక్టుప్రకారం దానిలోవేసిన లిస్టులో ఈ కేటగిరివారు లేరు. వీరినికూడ ఆలిస్టులో చేర్చితేకాని కొన్ని మెడిసన్స్ కొనటానికి వీలులేదు. వాడండి అని చెబుతున్నారు. కాని దానియొక్క రియాక్షన్ చెప్పటంలేదు. కొనుక్కోటానికి పర్మిషన్ ఇవ్వటంలేదు. ఈ డిఫికల్టీస్ వీరికి వున్నాయి. ప్రాక్టీసులోనే వీరికి ఇబ్బంది కలుగుతున్నది. అందుచేత వారికి అవకాశం కలుగజేయాలని ఎటెన్షన్ డ్రా చేస్తున్నాను,

మిస్టర్ స్పీకర్: దీనిలో ఒక్క సంగతి ఉన్నది. నేను కొత్తగా రావటంతోటే ఒక రూలింగ్ ఇచ్చాను; హంగర్ స్ట్రయిక్స్, ఫాస్టుల గురించి ఇక్కడ చర్చించటానికి వీలులేదు అని. ఒకరు హంగర్ స్ట్రయిక్‌చేసి గవర్నమెంటును షేక్ చేస్తాను అంటే ప్రభుత్వం నడిపించడం కష్టం. ఇక ఇక్కడ స్ట్రయిక్ అనే క్వశ్చన్‌కూడా ఉన్నది. **Labour have a right to strike.**

అయితే స్టూడెంట్స్ అంతా స్ట్రయిక్ చేస్తుంటే ఇక్కడ డిస్కస్ చేయవచ్చునా? అనేవిషయంఉన్నది. **I have to seriously consider.** ఏదో వచ్చి జాయిన్ అయి తరువాత ఇప్పుడు మారుస్తారా? మార్చకపోతే 'స్ట్రియిక్

చేస్తాం అంటే మనం ఎంతవరకు ఇక్కడ డిస్కస్ చేయాలి అనే విషయాన్ని ఆలోచించాలి. వారు ఎజిటేట్ చేయవచ్చు. గవర్నమెంటు ఒక కమిటీని వేయవచ్చు. Medical Ministry is responsible for the conducting of the colleges.

ఆయుర్వేదం సిస్టమ్ ఏమిటి? అల్లోపతి ఏమిటి? అనే విషయాలన్నిటిని సీరియస్‌గా ఆలోచించి చేయాలి కాని స్ట్రయిక్ చేస్తున్నారు కనుక ఒక ఎడ్జర్న మెంట్ మోషన్ తీసుకువస్తాను, లేకపోతే రూల్ 74 క్రింద ఒక తీర్మానము తీసుకువస్తాను అంటే ఎలా? It has to be seriously considered. Anyhow, if the Hon. Minister is prepared to reply, I have no objection.

*పి. సుందరయ్య (గన్నవరం): పాయింట్ ఆఫ్ ఎటెన్షన్ క్రింద తీసుకు వచ్చారు కనుక మంత్రిగారు చెప్పిన తరువాత మరల ప్రశ్నలు వేయటానికి అవకాశం ఇస్తారా?

మిష్టర్ స్పీకర్: We shall see. వెనుక ఒకసారి నాదగ్గరకు వచ్చారు. మాకు యమ్. బి. బి. ఎస్. చెయ్యండి. అని చెప్పారు. 63 పర్సంటుదాకా చేర్చుకొంటున్నారని చెప్పారు. నువ్వు ఏం చదివావని అడిగితే ఎఫ్. ఎ. తప్పాను అంటారు, 63 పర్సంటు వారితో సమానంగా వీరికి ఇవ్వమంటే ఎలా సాధ్యం? ఆ సిస్టమ్ వేరు. It is an important question for the whole of India, There is a serious difference of opinion with regard to the integrated system of medicine. ఆయుర్వేదం సిస్టమ్ వేరు. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ వేరు. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్‌కు నేను ఎగినెస్టు. లక్ష్మీ పతిగారు ఎగినెస్టు. కండ్లు మూసుకొని అంగులో చేరారు కనుక అందులో వుండాల్సిందే. దానిని జాగ్రత్తగా ఆలోచించాలిగాని తొందరపడి చేసే విషయం కాదు. ఒక కమిటీని వేయాలో ఏం చేయాలో అన్నీ ఆలోచించాలికాని ఏదో పిల్లకాయలు అల్లరి చేయగానే సపోర్టు చేయమంటే ఎలా? అయినా గోపాల కృష్ణయ్యలాంటివారు సీరియస్‌గా తీసుకొన్నారు కనుక చూద్దాం. Let us see what the hon. Minister will say.

*The Minister for Health and Medicine (Sri P.V.G. Raju):* An Ayurveda College started in Hyderabad in the year 1934 by a private management was taken over by the then Government in 1944, and it is being run as Government Ayurvedic College since then. The institu-

tion was then admitting only 25 students per year and it had a very limited staff. There was no provision for hospital-training for the students at that time and only an out-patient dispensary with a small pharmacy unit was attached to the college for practical training to the students. The institution was giving training in Ayurvedic medicine only.

In the year 1951 consequent on the Department of Indian Medicine being placed under the Director of Medical and Health Services, the course of training in the Ayurvedic College was reorganised and teaching of certain modern medicine subjects was also included in the curriculum. The subjects then introduced were Anatomy, Physiology, Pathology, Hygeine, Minor Surgery, Midwifery and Medical Jurisprudence. Modern Materia Medica and Modern Medicine were not included deliberately with a view that when these students pass out and get into the field, they should practice Ayurvedic medicine, and that the modern medicine subjects that were taught to the students should serve as grounding knowledge.

From the year 1951 onwards only matriculates or those with equivalent qualifications were admitted into this college in order that they may follow teaching of modern medicine subjects.

The students of the Ayurvedic College were provided with hospital-training from the year 1951 to 1953 in the Nizamia General Hospital by allotting 48 beds in it, for Ayurvedic treatment. Till 1956 it was run on the same lines. During this period the medium of instruction for teaching Ayurvedic subjects was only Hindi. The Modern Medicine subjects were however taught in English and these subjects were more or less taught in the form of notes to suit their standard. Though the Department was separated in the year 1956 and made independent from Medical Department, the institution was run on the same lines till the end of 1956. The number of admissions to the College was raised to 50. The total number of students in the College in 1956 was 175.

After the formation of Andhra Pradesh in 1956 several improvements have been made to the College and facilities for training of the students have been considerably improved.

1. A Telugu Section with additional staff was added to the College.

2. Steps to improve standard of practical and clinical training were taken in respect of Ayurvedic Materia Medica, Pharmacy and bedside clinics were improved. The practical training in Anatomy and Physiology has considerably been improved by toning up their working by increased facilities for dissections, practical demonstrations, etc.

3. In the year 1957-58 under the Scheme of Development of Ayurvedic College, certain additional staff, equipment and some constructions in the compound of the Nizamia General Hospital were effected. Over a lakh of rupees were sanctioned for the development of Ayurvedic College in these schemes.

4. In the year 1958-59, a sum of Rupees Two Lakhs were sanctioned for further development of the Ayurvedic College and Hospital.

5. Four additional Lecturers (including one Junior post in Ayurveda), 2 Lecturers in Modern subjects. were added to the staff and 60 beds were sanctioned for better Hospital-training to these students. Added to these 40 beds sanctioned for Research in Ayurveda with Central assistance are also available for their practical training. There are surgical and maternity wards in the Nizamia General Hospital which are used for clinical training in the respective subjects. They are also being used for the benefit of these students. Besides the above, the Sultan Bazar Hospital was developed to serve as Clinical training centre for these students, in Midwifery and Gynaecology.

6. Provision has been made for special methods of treatment in Ayurveda in Dwara, Pindasweda etc. by sanctioning a special ward recently.

7. In the year 1958 the students of Mrs. Radhabai Palnitkar Medical School were allowed to be admitted, at their own request, as they were in a state of helplessness due to the closure of Radhabai Palnitker Medical School. This School was originally started by Mrs. Radhabai Palnitker Educational Society, promising the students to train them up for L. M. & S. and L. M. P. courses. This college after it was run for 3 years had to be closed due to non-recognition of the college by the Medical Cuoncil of India and the University. As these students were left helpless in the middle of their course, on the various representations received and due to the efforts of Dr. Melkote, the students were permitted to be admitted into the Ayurvedic College on the specific understanding that they will follow the course prescribed in the Ayurvedic College and would be trained to be practitioners in Ayurvedic medicine and not in Modern Medicine. These students were quite aware of the curriculum given in the prospectus of the Ayurvedic College sanctioned by the Government in G. O. No. 1458 Health dated 24-7-1957. The first para of the prospectus reads as follows:

> "The Government Ayurvedic College provides a course of Ayurveda along with modern basic subjects, extending over a period of 4 years and prepares students for the Ayurveda Visharada Examination. The medium of instruction and examination is Hindi and Telugu. The aim of the college is to rear up efficient and self sufficient practitioners of Ayurveda".

The students of Radhabai Palnitker Medical School who originally joind in the defunct Radhabai Palnitker Medical School who had their eyes on an Allopathic course, are now trying to use the precincts of the Ayurvedic College to pass out as Practitioners of Allopathic medicine. At the inducement of these students, the other students of the Ayurvedic college also joined the strike. Their main demand in the strike

is inclusion of Modern Materia Medica and Modern Medicine in their course of training. This question was previously considered by the Board of Indian Medicine which is responsible to lay down the Policy of education in the Government Ayurvedic College. The Board rejected the request.

It will be pertinent to note that there were 2 strikes previously resorted to by these students during the years 1958 and 1959 (both in the month of August). In the strike of August 1958 the following were the demands :—

1. Provisional promotion of the failed students.
2. Arrangements for the Clinical and Maternity Training to the students.
3. Arrangements for the supply of dead-bodies.
4. Adequate number of Telugu Lecturers for the Telugu Sections.
5. Teaching of modern (Allopathic) Materia Medica. The demands 1 to 4 were already under the consideration of the Departmeut and they were sanctioned during the natural course.

The demand for the modern materia medica was placed before the Board (as already stated) and was rejected.

The students again started another strike in August 1959 and the following were their demands:

1. Provision of dead bodies.
2. Provision of well-equipped Physiology and Bio-chemistry Laboratory with adequate staff.
3. Provision of well-equipped Laboratory, Museum and Herbarium for the Dravyaguna Shastra and Rasatantra.
4. Provision of a well-equipped Laboratory for Pathology and Bacteriology sections and provision of adequate microscopes.
5. Arrangements by the Department to visit Dairy Farms, Water Works etc.

6. Posting of students to specialised hospitals.
7. Posting of students to hospitals where facilities for surgery, Midwifery and Gynaecology are available.
8. Making provision for compulsory Housemenship and issue of stipends etc.
9. Inclusion of Modern Materia Medica, Pharmacology and Modern Medicine in the course of studies.
10. Change in the Nomenclature of the Diploma to G. C. I. M.

Of the first eight items, some of them are granted and the rest of them are under consideration of the Government. The last two items viz., Introduction of Materia Medica and granting of G. C. I. M. Diploma to them were not considered by the Government. However, the Government appointed a Committee to suggest suitable curriculum for the Government Ayurvedic and Unani College, in December, 1959, after going through the previous reports of the Committees constituted previously by the Government of India and other Governments. The Committee was constituted with Mag. Gen. Bhatia as Chairman and Director of Medical Services, Special Officer, Indian Medicine and the Principals of the Ayurvedic and Unani Colleges, Hyderabad and the Principal of the Unani College Aligarh as Members. But this Committee could not function due to the resignation of Maj. Gen. Bhatia and the inability of the Aligarh Member to come here during the month of Ramzan. The latter has however agreed to attend the meetings after the 1st week of April, 1960.

The Government are now considering to reconstitute the Committee with Dr. Melkote as Chairman with 2 more Members from Board of Indian Medicine, Hyderabad.

The students were assured that whatever the curriculum of studies (including the demands of the students to include the Modern Materia Medica and

Modern Medicine), the Expert Committee recommendations would be made available to the existing batch of students also including those who pass out this year, by making special arrangements, if necessary. This is the utmost which the Government can do to give a fair and academic consideration to the demands of the students.

Obviously Government cannot agree to make drastic chages in the course of a study of Ayurvedic College, without getting the benefit of opinion of experts.

Government cannot accept the demand of the students to postpone examinations until the Expert Committee concludes its work.

Government has therefore asked the Special Officer, Indian Medicine, to fix revised dates for the examination. The students who have been on strike for the last 3 weeks, have been advised in their own interest to join the classes and appear for the examinations. Otherwise naturally they have to suffer the consequences of their failure to do so.

Government cannot permit a hunger strike to take place in the premises of the College. This undermines discipline and the academic atmosphere of the Institution.

Government hopes that wiser counsels would prevail with the students and they will give heed to the reasonable advice given by Government and accept the assurancess already given.

*Mr. Speaker:* I also want to inform the House one thing: one student is fasting just on the gate of the Legislators' hostel. I have advised that the police should be informed and he should be taken to jail. I cannot permit anybody to carry on hunger strike before our Lagislators' hostels: that is a different matter. Let them start hunger-strike in front of some tree: I have nothing to do. But I won't allow it to be done in front of the hostel in which the hon.. members of this August House reside. Because so many grievances and so many things are coming, are we going to allow all these things? Therefore, I have asked the police to

take charge of the students and deal with them as they like. Of course, under Rule 74, nothing comes, but since the hon. Leader of the opposition wanted just to say a little, I am allowing him as a special case and as the only case.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా! మీరు ఆరకంగా అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞత తెలియచేస్తున్నాను. ఆ విద్యార్థులుకూడా తమ కాళ్ళమీద తామే నిలబడి ఏదోరకంగా బ్రతకాలనే ఉద్దేశంతో తప్ప మొత్తం ఈ policies అన్నీ తలక్రిందులు చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నారని నేను అనుకోవడంలేదు. 3, 4 సంవత్సరాలనుంచి ఈ సమస్య మనముందు ఉంటూనే ఉన్నది. సరె, మీరు చెప్పినప్రకారం ఆయుర్వేదమే కావాలి, integrated medicine అవసరం లేదనే అభిప్రాయం కలిగినవాళ్లు ఉన్నారు. సరే మీరు చెప్పినట్లుగ, దానికి తగినంత గౌరవము ఈ రోజున ప్రజలలో, ప్రభుత్వదృష్టిలో లేకపోతే లేకపోయి ఉండవచ్చుగాని అలాంటి స్కూళ్ళే లేకుంటే, అసలు ప్రభుత్వమే అటువంటి వాటిని ఆరంభించకుండానే ఒక చట్టము తెచ్చిఉంటె ఈ గొడవ లేకుండా ఉండేది. మిగిలిన చదువువిషయం వేరు. ఈ వైద్యం విషయానికి వచ్చేటప్పటికి, వాళ్ళకు వైద్యమునేర్పము అని చెప్పినతరువాత వాళ్ళు ప్రజలలో practice చేసుకోవాలి, అందుచేత దానికి తగినరీతిగా ఏవ్యక్తి అంటె ఆవ్యక్తి practice చేసేదానికి వీలులేకుండానైనా ప్రభుత్వము చేయలేదు. దురదృష్టవశాత్తు ఆరకంగా చేయలేకపోయింది. అందుచేతనే ఇది సమస్యక్రింద వచ్చింది. కేవలం ఆయుర్వేదం కోసం చేరినటువంటి వాళ్ళయితే ఈ రకంగా వాళ్ళు ఆందోళన చేయవలసిన అవకాశం లేకపోయేది. దానివలన వచ్చే లాభనష్టాలు వారే అనుభవించేవారు. ఇప్పుడేమిటంటె, ఇక్కడ కాస్త modern medicine కూడా చెప్పుతారు అనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాము, అదిలేకుండా మాకాళ్ల మీద మేము నిలబడలేము అనే స్థితి ఉన్నది. అందుచేత ఈ ఆయుర్వేదకోర్సు pass అయినటువంటివారికి, జీవించటానికి తగిన ఉపాధులు, గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఉద్యోగాలు ఇచ్చి అయిన లేక ఇంకోవిధంగానైన ఏర్పాటు చేయాలి. నిజంగా ఆయుర్వేదాన్ని encourage చేయదలచుకుంటె ఆవిధంగా చేయండి. లేక ఆయుర్వేదానికి స్థానంలేదు అనుకొన్నప్పుడు, స్పష్టంగా ప్రజల దగ్గరకు వచ్చి ఈరకంగా ఆయుర్వేదం మీరు తీసుకొంటె మీతంటాలు మీరు పడవలసింది తప్పితే మేము చేయగలిగిందేమీలేదు అనైనా చెప్పాలి. అటు గాకుండా, ఇటుగాకుండా కొన్ని రాష్ట్రాలలో G. C. I. M. courses పెట్టి మనంకూడా దానిని తాత్కాలికంగా అంగీకరించి, మరల దానిని ఒకవిధంగా

అంగీకరించకుండా ఉండబట్టి చాల గందరగోళం జరుగుతున్నది. ఒక **batch of students** అయినతరువాత ఇంకొక **batch** వస్తూ ఉన్నది. సరే ఆ **policy** గురించి ఎక్కువగా నేను ఇప్పుడు చెప్పదలచుకోలేదు. ఏమైనప్పటికిని ఈ రోజు ఈ సమస్య మనలను ఎదుర్కొన్నది నిజమే. శాసనసభ్యుల **hostel** ముందు ఈ విషయం గురించి వారు **hunger strike** చేయడం అనేది శాసనసభ్యులకు కూడ కష్టంగా ఉన్నది. సరే వాళ్ళను తీసుకుపోయి జైల్లో పెడితే, మనకు వారు రోజురోజు కనపడకపోవచ్చు. కాని అదికూడ రోజురోజు మనందరిని కూడా బాధిస్తూ ఉంటుంది. అందుచేత ఈ సమస్య చాలాక్లిష్టమైంది. ఇందులో **Government of India policy** కూడ ఇమిడి ఉన్నది. ఆయుర్వేదాన్ని గురించి ఏమి **policy** చేయాలి? ఈ విషయాలన్నింటినీ ఇప్పుడు ఆ **tension** లో **discuss** చేయాలంటే కష్టము. ఏమైనా సరే, మంత్రిగారు ఈ కమిటీ ఏమ రిపోర్టు ఏప్రిల్ 15 ఎప్పటికో ఇస్తుందని అనుకొంటున్నారు. దీనిని అనుసరించి కనీసం ఈ **batches** కైన చేయగిలిగిన సౌకర్యాలు చేయవలెనని కోరుతున్నాను. వాళ్ళ విషయంలో మిగిలినవన్నీ కాకపోయినా ఈ **course** వరకు మాత్రమే ఈ కమిటీ రిపోర్టు వస్తూనే సానుభూతితో ఆలోచిస్తామని వారు చెప్పారు. కాబట్టి దానిని త్వరగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. దానితో ఆ విద్యార్థులు కూడ **hunger strike** మానివేస్తారని, ఒక నెలరోజులలో నే ప్రభుత్వము ఈ విషయంగురించి **decide** చేస్తుందని, ఆ నిర్ణయాలు వారికి అనుకూలంగా ఉంటాయని కూడ ఆశిస్తున్నాను. వాళ్ళు ఈపరీక్షకు కూర్చో డానికి వీలులేకపోయి నప్పటికినీ, వచ్చే సంవత్సరం తప్పక వాళ్ళవిషయం చూస్తుందని మంత్రిగారు చెప్పారు గనుక వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వాళ్ళు **hunger strike** మానేస్తారని మనమంతా కూడ అనుకొంటున్నాము. ముఖ్యంగా ఈ **M. B. B. S.** కాకుండా **modern medicine** లో **shorter course** పెట్టేదానికి అవకాశం ఉన్నదా లేదా అనేది మంత్రిగారు చూడవలసి యున్నది. ఈ విధంగా **integrated medicine** అనేది లేకుండా శుద్ధ ఆయుర్వేదం వరకే ఉండేటటువంటిది పెట్టే అవకాశం ఉన్నదా అనేదికూడా ఆలోచించ వలసి యున్నది. ఇదివరకు ఆయుర్వేదం అలోపతి **combined entity** గా ఉండేవి. ఇప్పుడు హోమియోపతి, అలోపతి **combined institute** బయలు దేరిందట. దానికి గవర్నరుగారి, ఆ మంత్రిగారియొక్క బలంకూడా ఉన్నదన్నారు. వీటన్నింటిని కూడ చూచుకోకపోతే, మళ్ళీ ఇంకొక చిక్కుకూడా వస్తుందని చెబుతూ మీరు అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారములు చెబుతున్నాను.

*Sri P. V. G. Raju*: As the hon. Leader of the Opposition has expressed his view, I want to say something. The problem is not new, Sir. Even about two months ago, the students of the Unani College also struck and one of the students there also went on fast. The plea of the students of that college was that modern medicine and pharmacology be taught there also. However, the students there very reasonably withdrew when I told them that there is an Expert Committee that is appointed and whatever the Expert Committee suggests, in other words, if the Expert Committee suggests that these two subjects be taught - I shall certainly give consideration to their view-point. I would be very wrong as an individual to oppose expert opinion because I am not a medical man. I have no right to express a veiew-point either on Ayurveda or Modern Medicine or Allopathy. Therefore, I told them that if the Expert Committee agrees to implement the course, then I shall certainly do so. Now, they very rightly, I think, withdrew and they are now waiting for the decision of the Expert Committee. Their case is also similar to that of Ayurveda, because both these Ayurveda and Unani are taught in the same hospital, and in this Expert Committee we have specially appointed Professors of Unani Medicine also; the Principal of the Aligarh College is also a member of this Commitee, so that a single decision would be taken regarding both these systems, Ayurveda and Unani.

Now, so far as these students of Ayurveda College are concerned, I have said so here in my Statement, and I repeat it again that if the Expert Committee decides that a certain course of action should be taken, certainly the matter will be given complete consideration. In the meantime, it is right for the students to observe discipline. They should take the examination. Why should they not take the examination, because supposing the Expert Committee does not agree with the view-point that the course be introduced, then what is the course open to them? After all, if the Expert Committee says that no new subjects should be introduced, then obviously, the students have to take the course or the examination that is available to them

to-day. This of conrse, is the obvious position. I am glad that even the Leader of the Opposition has suggested that the students should withdraw the strike. I wish they would do so, Sir, because that would be most welcome on my own personal behalf, that of the Government and from all other considerations.

*Mr. Speaker :* The hon. Leader of the Opposition has rightly suggested: probably that you may consider, because you want more Doctors and therefore you can think of shorter courses on the same lines of what you call modern medicine or allopathy. I do not like the term 'modern medicine' as if this is only modern and the other things are useless. It is the fashion now to call this modern medicine and the other archaic. I do not know whether that is proper. Whatever it is you are using it and so that is different. But what curriculum should be added for Ayurved a and Unani Colleges is an important national question Ayurveda has lived in this country, has served this country and still millions of people are served by it. Simply because some students are going on hunger strike, is the Government to be forced ? If that is the Government, I do not think it deserves to exist. In a national question like Ayurveda and Unani, you have to consider the matter care fully, whether the changes should be on this side or the other side—to make it more Ayurveda or to bring in a combination of Ayurveda and the so-called modern medicine. Therefore, all this has to be considered and every one should advise the students that they are folilowing a dangerous path. If they pursue this way in any college, the Government cannot get on and the House cannot get on. Government represents us; there is no question about it. We cannot merely say the Government is wrong in this and that. Therefore, the House should unanimously advise the studnts to give up the strike immediatcly, unconditionally and come into discipline in the colleges with regard to this important and very difficult question. That is all. So, I also ask the students, to call upon the students, advise them, request them to give up the strike immediately; otherwise, they will suffer very badly. We shall be sorry if our students suffer by being misguided or by ignorance.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. IX—Irrigation - Rs. 2,35,93,300*

### *DEMAND No. XXXIX—Capital Outlay on Irrigation - Rs. 7,94,50,100*

### *DEMAND No. XLIII—Capital Outlay on Multipurpose River Schemes - Rs. 9,01,79,000*

*పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు) : అధ్యక్ష మహోదయా, తమ ద్వారా యీ సభకు నిన్నటి రోజున కోరిన పద్దుల మొత్తమును జ్ఞప్తికి తెస్తున్నాను. తొమ్మిదవ పద్దు- నీటిపారుదలకు గాను రూ. 2,35,93,300 ; 39 వ పద్దు- నీటిపారుదల పెట్టుబడి వినియోగం నిమిత్తం రూ. 7,94,50,000 ; 43 వ పద్దు క్రింద- సకలార్థ సాధక నదీ పథకాలపై పెట్టుబడికి గాను రూ. 9,01,79,000 మంజూరు చేయవలసినదని కోరడం జరిగింది. ఈ డిమాండ్లపైన సభ్యులు చాల శ్రద్ధతీసుకొని, బాగా చదివి, అనేకమైన సూచనలు చేయడం జరిగింది. 36 గురు సభ్యులు రెండు రోజులు ఈ చర్చలో పాల్గొన్నారు. చాలా ఉపయోగకరమైన చర్చ జరిగింది. ఇది కేవలం ముఖస్తుతికై చెప్పిన మాటకాదు. మంచి సూచనలు చేశారు. సభ్యులు చెప్పిన అన్ని సంగతుల గురించి వివరంగా సమాధానం చెప్పవలెనంటే సమయం చాలదు. ఐతే సాధ్యమైనంతవరకు అన్ని పాయింట్స్‌కు సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు చేసిన సూచనలు బాధ్యతాయుతంగా ఉన్నవి. వారి ఉపన్యాసంలో తెలియజేసిన అంశములపై మొదట సమాధానం యిస్తాను. వారు బాధ్యతాయుతమైన ఉపన్యాసం చేశారని చెప్పటానికి ఏమాత్రం సందేహం లేదు. వారు చేసిన ఉపన్యాసం కేవలం అలంకారాలతో గాని, విశేషణాలతో కాని కూడుకొన్నది కాకపోయినప్పటికీ చాలా బాధ్యతాయుతమైనట్టిది. బహుశః ప్రభుత్వపక్షంలో కూర్చుని ఒక మంత్రి చేయవలసినటువంటి ఉపన్యాసంవలె ఉన్నది. ప్రతిపక్షం వారు ఏదో విమర్శ నిమిత్తం విమర్శిస్తారు అనే అపవాదు లేకుండ చాల వాస్తవిక దృష్టితో చేసిన ఉపన్యాసం వారిది. మంచి సూచనలు చేశారు. ఇది ముఖస్తుతి కాదు. మా మా దృక్పథాలలో అంతరం వుండవచ్చు. కేంద్రం నుంచి మనము సంపాదించవలసిన డబ్బు విషయంలో వారు కనపరచిన ఆవేశం, ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయాల గురించి వారు చేసిన ఉపన్యాసం గమనించవలసిఉన్నది. ఐతే శ్రీ సుందరయ్యగారు చెప్పినట్లు ఏదో పాక్షిక వైఖరిని కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్నదని నేను చెప్పదలచుకోలేదు. ఆంధ్రకు జరుగవలసినంత న్యాయం జరుగుటలేదని మాత్రం నేను చెపుతున్నాను. ఐతే

ప్రత్యేకంగా ఆంధ్ర విషయం మాత్రమే మనం మాట్లాడుకొని ఆంధ్ర తప్ప ఇతర రాష్ట్రాలతో మనకు సంబంధం లేదు అని అనుకోవడం మంచిదికాదు. ఆంధ్రకు న్యాయం జరిగే విషయంలో పోరాటం చేస్తాము. దేశంలోని ఇతర రాష్ట్రాలు ఏమైపోయినప్పటికి మాకనవసరం అనే దృక్పథం మంచిది కాదు. ఆంధ్రకు న్యాయం జరుపవలెనని పోరాడవచ్చు. పోరాటమనే మాట నేను వాడుతున్నానంటే అది చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ఉండవలెననే నా అభిప్రాయం. న్యాయాన్ని, ధర్మాన్ని తప్పకుండా మన రాష్ట్రానికి న్యాయము జరుగవలెనని అడగడంలో తప్పేమీలేదు. మనకు న్యాయం కలుగజేయమని కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పడానికి జరిగే ప్రయత్నమే పోరాటం అంటే నాకేమీ అభ్యంతరంలేదు. సంపూర్ణంగా ఏకీభవిస్తాను. కాని ఇంకొక రకమైన పోరాటం అనే అభిప్రాయంతో ప్రతిపక్షంవారు చెబితే నేను ఏకీభవించజాలను.

శ్రీ పి. సుందరయ్య : ఇతర రాష్ట్రాలన్నిటినీ నష్టపెట్టి కేవలం మన రాష్ట్రానికి ప్రాధాన్య మీయవలెను అనేది నా ఉద్దేశ్యం కానేకాదు. ఆవిధంగా ఎవరైనా మాట్లాడితే మంత్రిగారి కన్న నేను ముందుగా వ్యతిరేకిస్తాను. దేశమంతా అభివృద్ధిచెందాలి. ఆంధ్ర ప్రాంతం కూడా దేశంలో ఒక భాగం కాబట్టి ఆంధ్రకు తగినంత న్యాయం జరగడంలేదు కాబట్టి ఆవిధంగా వుంటే దేశం కూడా ముందుకు పోలేదు అనే బాధతోనే నేను చెప్పాను.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అందుకోసమే నేను నా వాక్యాలను చాల జాగ్రత్తగా వాడాను. అది సుందరయ్యగారి ఉద్దేశ్యం అయివుండదు అని నేనన్నాను. వారు చాల బాధ్యతాయుతమైన ఉపన్యాసం చేశారని చెప్పాను. వారికి ఎట్టి దురుద్దేశ్యం నేను ఆపాదించలేదు. శ్రీ సుందరయ్య గారు యిచ్చిన వివరణ నాకు చాల సంతోషాన్ని కలుగజేస్తున్నది. భారత దేశంలో మనము కూడా ఒక ముఖ్యమైన భాగం. భారతదేశానికి అభివృద్ధి వుంటేనే మనకు కూడ అభివృద్ధి వుంటుంది. భారతదేశంతో పాటు ఆంధ్ర కూడ అభివృద్ధిచెందాలి. ఇతర రాష్ట్రాలతో పాటు ఆంధ్ర కూడ అభివృద్ధి చెందాలి. ,దేశంలోని యితర ప్రజలతో పాటు ఆంధ్రదేశ ప్రజలు కూడ అభివృద్ధి చెందాలి అని మా ఉద్దేశ్యం.

**Mr. Speaker :** The Prime Minister of Kashmir has come to see us. So, the hon. Minister's speech will be heard by him. He will stay in the Governor's Box. The Chief Minister is in charge of it.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : భారతదేశములో ఒక భాగమైనటువంటి కాశ్మీర్ యొక్క ప్రధానమంత్రి యిచ్చటకు వచ్చారు. వారికి ప్రభుత్వము

తరఫున సభతరఫున కృతజ్ఞత తెలుపుతున్నాను. వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను.

**Mr. Speaker**: (Addressing the Prime Minister of Kashmir) On behalf of this soverign democratic body of Andhra Pradesh, I welcome you, Sir, the Prime Minister of Kashmir (applause). Now the hon. P.W.D. Minister is delivering his speech.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అయితే మనము సాగిస్తున్న చర్చలలో వారికి మన శబ్దము మాత్రమే వినపడుతుంది కాని మన భాషగానీ, భాషలోని భావం కాని వారు తెలుసుకోలేకపోవచ్చు. అయితే మన ముఖ్యమంత్రిగారు వారి ప్రక్కనే ఉంటారు కనుక వారు మన చర్చలను అనువదించి చెపుతారు. మన ప్రభుత్వం తరఫున శాసన సభ తరఫున తమరు వారిని ఆహ్వానించారు. ఆంధ్రజాతి పితామహులయిన తమకు ఆ హక్కు ఉన్నది. తమరు ఆహ్వానించిన తరువాత మేము ఆహ్వానించనవసరములేదు. అయినప్పటికి ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రజలు తరఫున శ్రీ గులాం బక్షీగారిని సంపూర్ణ హృదయంతో ఆహ్వానిస్తున్నాను (హర్షం).

శ్రీ సుందరయ్యగారు చేసిన సూచనల గురించి తమకు మనవి చేసుకుంటూన్నాను. కేంద్రమునుంచి మనకు రావలసినటువంటి ధనాన్ని శాసనబద్ధమయిన మార్గాలలో న్యాయసమ్మతమయిన మార్గాలలో తెచ్చుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. మనకు న్యాయము జరగటానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తాము. మన హేతువాదాన్ని ఉపయోగించి ఆంధ్రజాతి ఐక్యకంఠంతో కోరుతున్న కోరికలను కేంద్రప్రభుత్వము వారికి తెలియజెప్పి మనకు న్యాయం జరిగేటట్లు సర్వవిధాలా ప్రయత్నం చేస్తాము. ఇందుకు మన ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంవారితో మాట్లాడుతారు. మొన్ననే ప్రైంమినిష్టర్ గారు ఒకమాట చెప్పారు. దానిని తమదృష్టికి తీసుకొని వస్తాను. ఇటీవల ఒకరు అంతర్జాతీయ ప్రఖ్యాతిగన్న ఒక వ్యక్తి ప్రైంమినిష్టరుగారిని చూచారు. వారు స్వదేశానికి వెళ్ళిపోతూ రాష్ట్రపతి రాజేంద్రబాబును చూడవలసి ఉన్నదని చెప్పారు. ఇంకెవరినైన చూడదలచుకొన్నారా అని అడిగితే ఆయన చెప్పినారట-చాలా సీరియస్‌గా చెప్పినారట, అది చెప్పటానికి నేను చాలా సంతోషిస్తున్నాను. "తమను చూచాను, రాష్ట్రపతిని చూడబోతున్నాను, ఇంకొకరిని చూడాలనే కోరిక వున్నది, చూచివెడతాను" అని వారు చెప్పినారట. దక్షిణ భారతంలో ఆంధ్రప్రదేశ్‌లో హరిజనుడైనటువంటి యువకుడైనటువంటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారిని కూడ చూచివెళ్ళాలని అనుకుంటున్నట్లు వారు అన్నారట. అది చాల సంతోషకరమైన గౌరవప్రదమైన సంగతి. అట్టి మన

సంజీవయ్యగారు మొన్ననే కేంద్రప్రభుత్వం దగ్గరకు ప్రైంమినిష్టరుగారి దగ్గరకు ప్లానింగుకమీషన్ దగ్గరకు మొన్ననే వెళ్ళివచ్చారు. ఆంధ్రులకు జరుగవలసిన న్యాయాన్ని గురించి ఆంధ్రుల అభివృద్ధికోసము వారు చేస్తున్న కృషిగురించి వారు ఢిల్లీలో తెలియజేసి వచ్చినారు. మన ఆర్థికమంత్రి ప్లానింగ్‌మంత్రికూడ ఢిల్లీ వెళ్ళి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంగా రావలసివున్న ధనాన్నిగురించి తెలియ జేసి వచ్చారు. వారు సర్వవిధాలా ఆంధ్రదేశాభివృద్ధికి కృషి చేస్తున్నారు. కృషి ఫలితం వెంటనే కాన్పింపకపోవచ్చు. ఒక విత్తనం నాటితే మరుక్షణమే మొక్క మొలవదు. మొక్క మొలచిన మరుక్షణంలోనే పంటకురాదు. పంట రావడానికి కొంతకాలం పడుతుంది. మనం చేసే కృషిలో ఏమాత్రం లోపం లేదు. ఆంధ్రదేశమునకు రావలసినటువంటి ధనమును రాబట్టుకొనుటలో మా శక్తినంత ఉపయోగిస్తామని చెబుతున్నాను. శక్తి అంటే వ్యక్తిగతమైనటువంటి శక్తికాదు. మంత్రుల శక్తిమాత్రమే కాదు. ముఖ్యమంత్రి శక్తిమాత్రమే కాదు. ఆంధ్రజాతి ఐక్యకంఠంతో కోరుతున్న కోర్కెలను న్యాయమైన కోర్కెలను కేంద్రప్రభుత్వం పాటిస్తుందని మా ఆశ. ఆంధ్రజాతి యొక్క సంపూర్ణ సహకారంతో ఆంధ్ర ప్రజాప్రతినిధుల అండదండలతో కేంద్రంనుంచి మనకు రావలసిన ధనాన్ని రాబట్టుకోవడానికి తప్పకుండా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

ఈ డిమాండుపైన సభ్యులు మాట్లాడుతూ చేసిన ప్రసంగమును గమనించి నట్లయితే నీటికి ఎంత ప్రాధాన్యమున్నదో బోధపడుతుంది. అసలే భారతదేశం వ్యవసాయకదేశం. అందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి చాలా ప్రాధాన్యత నిస్తున్నది. ఆంధ్రదేశంలో నీటిపారుదలకు ఎంత ప్రాముఖ్యత యీయవలసి ఉన్నదో నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. గౌరవసభ్యులు ఎన్నెన్నో చిన్న ప్రాజెక్టులు, పెద్దప్రాజెక్టులు, చెరువులు కావలెనని కోరియున్నారు. ఆంధ్ర దేశంలో వ్యవసాయానికి నీటిపారుదలకు ఎంత ప్రాధాన్యం వున్నదో గౌరవ సభ్యుల ఉపన్యాసాలే తెలుపుతున్నవి. మన ఆంధ్ర శాసనసభ తమయొక్క అధ్యక్షతక్రింద సాగిస్తున్న కార్యకలాపాలలో ఎంతో ఐక్యత చూపిస్తున్నది. భావ ఐక్యత చూపిస్తున్నది. ఒక భావ ఐక్యతేకాదు మార్గ ఐక్యతకూడ చూపి స్తున్నది. ఐక్యతలోనే మనం దేనినయినా సాధించగలముగాని అనైక్యతతో దేనిని సాధించలేము. ఆంధ్రదేశములో అన్నివిధాలా అన్ని ఉద్యమాలలో ముందడుగు వేసినదని తమకు తెలుసును. అన్ని జాతీయ వుద్యమాలలో ముందడుగు వేసినది, పెద్దపెద్ద పోరాటాలలో ముందడుగు వేసినది. రవిఅస్తమించని బ్రిటిష్‌సామ్రాజ్య అధినేతలతో, బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో జరిపిన పోరాటాలలో ముందడుగు వేసింది. నిర్మాణ కార్యక్రమాలలో ముందడుగువేసింది. హరిజన సేవ అనండి,

ఖద్దరు ఉద్యమం అనండి హిందీ ప్రచారం విషయంలో ననండి ఆంధ్రప్రదేశ్ పురోగామి అని తమకు తెలిసిన విషయమే. ఈ అన్ని ఉద్యమాలతోటి పెన వేసుకున్న జీవితం మీది. అందుచేత నేను ప్రత్యేకంగా మీకు మనవి చేయనక్కర లేదు. అయితే కొంతకాలం క్రితము ఆంధ్రదేశం అనైక్యతకు ప్రాధాన్యం వహించినది. ఆ అనైక్యతను పోగొట్టుకొని ఐక్యతకు దారి తీస్తున్నాము ఐక్యతతో మాత్రమే, పట్టుదలతో మాత్రమే దీక్షద్వారా మాత్రమే, కార్య రంగములో మనముచేసే కృషిద్వారా మాత్రమే ఏదయినా సాధించగలము. ఈనాడు కనబడుతున్నంత గతంలో లేదేమో. ఐక్యతతో అన్ని స్కీములను సాధించగలమని నా విశ్వాసము. స్వరాజ్యము సాధించడములో నాయకత్వం వహించిన మీరు ఆంధ్రరాష్ట్రము విషయములో నాయకత్వం వహించిన మీరు విశాలాంధ్ర విషయములో నాయకత్వం వహించిన మీరు మీ కాలములోనే, యీ ఐక్యతను చూడగలగడం చాలా గర్వించదగ్గ విషయం. అది మీ వ్యక్తి గత జీవితములో మాత్రమే కాకుండా ఆంధ్రజాతీయోద్యమం యొక్క జీవితములో ప్రధానమైన ఘట్టం.

మనము నిర్మించుకోవలసిన ప్రాజెక్టులగురించి మనము ఆతురత చూపడం సహజం. అయితే కొంతమందికి కనిపిస్తున్నట్లుగా భవిషత్తు నాకుమాత్రము అంధకార బంధురంగా లేదు. భవిష్యత్తును నిస్పృహతో నిరాశతో భావించే వారున్నారు. అందరు ఒకలాగే వుంటారని నేను అనుకోను. మానసిక ప్రవృత్తులు విభిన్నమై ఉంటాయి కాని నాకు సంబంధించినంతవరకు లేక మా ప్రభుత్వానికి సంబంధించినంతవరకు నిరాశగాని, నిస్పృహగాని లేవు. చిక్కులు వచ్చినప్పుడు, కష్టాలు ఆసన్నమైనప్పుడు, ఇంబ్బందులు పడుతున్నప్పుడు, అవరోధాలు అడ్డుతగిలినప్పుడు ఐక్యత పెంచుకోవాలి. ఐక్యతతోపాటు పట్టుదల హెచ్చుకావాలి. తద్వారా మాత్రమే మనము మన ఆశయాలను సాధించుకోగలుగుతాము. నిన్న శ్రీ సుందరయ్యగారు ఒక్కమాట అన్నారు. "మన మంత్రులు ఢిల్లీకివెళ్ళి వచ్చినతర్వాత వారి ముఖవర్చస్సులుచూస్తే, చిహ్నాలుచూస్తే ఎంతో నిరాశతో వచ్చినట్లున్నారు" అన్నారు శ్రీ సుందరయ్యగారు. శ్రీ సుందరయ్యగారు నాకు చిరకాలంగా తెలుసు. దాదాపు 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో నాకు సంబంధము ఉన్నది. జాతీయోద్యమాలలో సంబంధమున్నది. గాంధీ ఉద్యమాలలో సంబంధమున్నది. రాజకీయశాస్త్రంలో శ్రీ సుందరయ్యగారు ప్రావీణ్యులని ఇంతవరకు అనుకున్నానే కాని మానసిక శాస్త్రంలోకూడా వారు ప్రావీణ్యులని నాకుతెలియదు. వారు మానసికశాస్త్రంలోకూడ ప్రావీణ్యులని తెలుసుకోవడానికి సంతోషిస్తున్నాను. ఐతే నా సహచరులగు మంత్రులు అక్కడనుంచి నిరాశతోగాని భగ్న హృదయములతోగాని నిస్పృహ చెందిగాని

ఇక్కడకు రాలేదు. సైనికులవలె వచ్చినారు. వారు తమయొక్క కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహించుకొని వచ్చినారు. ఐతే ఫలితాలు ఎప్పటికి చేకూరుతాయి అనే విషయం వేరు అనుకోండి. తాము తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించుకొని వచ్చినామనే ధీమాతో వచ్చినారు. వారిని నేను అభినందిస్తున్నాను ఇక కొరరదలాపని ఏమైనావుంటే ప్రతిపక్ష సభ్యులు చేసేటటువంటి ఉపన్యాసములవల్లగాని వారు చూపుతున్నటువంటి ఐక్యతవల్లగాని లేక సభ అంతా చూపుతున్న సహకారంవల్లగాని మనం జరుపుకోపోయే కార్యక్రమాల యొక్క ప్రాశస్త్యాన్నిబట్టిగాని మనం మన ఆశయాలను సాధించుకోగలం అనే దృఢ సంకల్పంవల్లగాని మన కోర్కెలు నెరవేరుతాయని నేను అనుకుంటాను. ఐతే నేను 'బారన్ ఆప్టిమిస్టు (born optimist)' నని చాలామంది విమర్శించటం జరుగుతూ వుంటుంది. అందుకు నేను కాదు అని ఎప్పుడు చెప్పుకోలేదు. శ్రీ సుందరయ్యగారుకూడ అనేక సందర్భాలలో నన్ను చాలా అంటూ వుంటారు. ఆప్టిమిజమ్ లేకుండా తమ ఆశావాదం లేకుండా ఉండడం మంచిది కాదు. ఆశావాదం చాల అభివృద్ధికరమైనటువంటిది. నిరాశావాదం చాల నాశనకరమైనటువంటిది. నేను నిరాశావాదినికాను. ఆశావాదిననే పేరు వుంటే తప్పకుండా ఆశావాదిననే చెప్పుతున్నాను. ఆ ఆశ వ్యక్తిగతమైన సాహసంవల్లకాదు. వ్యక్తిగతమైన గొప్పతనంవల్ల అంతకన్నకాదు. నా ఆంధ్ర జాతి భవిష్యత్తుపైన, నా ఆంధ్రజాతి పట్టుదలపైన నాకు దృఢవిశ్వాసమున్నది. ఏపనినైన తలచుకుంటే ఒకప్పుడు కాకపోతే ఇంకొకప్పుడైన సాధించితీరుతామనే ఆశ ఉన్నది. ఉత్సాహ పూరితమైన ఆంధ్రజాతి మా ప్రభుత్వం వెనక వున్నది, మనము మన ఆశయాలను సాధించుకోగలమనే నమ్మకం నాకు ఉన్నది.

శ్రీ సుందరయ్యగారు ఇంకొక విషయం చెప్పారు. ఈ రకంగా కార్యక్రమాలు వేసుకొంటే 40 సంవత్సరాలకాలం పడుతుందన్నారు. 40 సంవత్సరాలనాటికి ఏమవుతుందో తెలియదన్నారు. 40 సంవత్సరాల తర్వాత ఎలా వుంటుందో మంత్రిగారు, నేను చూడడానికి అవకాశం వుంటుందో లేదో అనే అనుమానాన్ని వెలిబుచ్చారు. 40 సంవత్సరాలు చాల దీర్ఘకాలమని శ్రీ సుందరయ్యగారు చెప్పినారు. వాస్తవమే. 40 సంవత్సరాలు ఒక మనిషి జీవితంలో చాల పెద్దకాలం. ఏమాత్రం సందేహం లేదు. ఐతే ఒకజాతి జీవితంలో ఒక దేశముయొక్క జీవితంలో, ఒక దేశముయొక్క పునరుద్ధరణ కార్యక్రమ జీవితంలో 40 సంవత్సరాలు దీర్ఘమైన కాలముగా మనము అనుకోవడానికి వీలులేదు. ఏదైనా ఒక నిర్మాణం చేయాలంటే దానిని ఒకరోజులోనే సాధించడం సాధ్యం కాకపోవచ్చు. శ్రీ సుందరయ్యగారికంటే నేను ప్రభుత్వం యొక్క శ్రేయస్సును గురించి ఎక్కువ శ్రద్ధవహించాలి. సుందరయ్యగారి పార్టీకంటే మాపార్టీయీకార్యక్రమాన్ని త్వరగా వేయగలిగినదనేకీర్తి మర్యాద

తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలి. ప్రగతి సాధించటానికి మేమెంతగానో కృషి చేయాలి. అనతికాలంలో రాష్ట్ర పురోభివృద్ధి సాధించాలి. నిర్మాణం నిర్మూలనకంటె చాలా కష్టతరమైనపని యని అనుభవజ్ఞులైన తమకు నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు, సభ్యులకు చెప్పనక్కరలేదు. నిర్మాణము చాల కష్టమైన విషయము. నిర్మాణము అనే యీ మహాయజ్ఞంలో అందరియొక్క తోడ్పాటు అందరియొక్క సద్భావము అవసరము. 40 సంవత్సరములు వేచి కూర్చొనవలెనని మా ఉద్దేశం కాదు. ఉన్నటువంటి పరిస్థితులను మాత్రమే తెలియజెప్పాము. ఈ కార్యక్రమము యీ అంచనాల ప్రకారం సాగితే 40 సంవత్సరముల కాలం పడుతుందని చెప్పినమాట వాస్తవం.

ఇప్పుడు వేసుకొన్న అంచనాల ప్రకారం సాగితే, అంచనాల ప్రకారమే నడుచుకుంటూ పోతుంటే 40 సంవత్సరాలకాలం అవుతుందనే విషయము నా ప్రథమ ఉపన్యాసంలో చెప్పినమాట వాస్తవమే. దానిలో ప్రాశస్త్యాన్ని గుర్తించాలని సభ్యులను కోరుతున్నాను. రెండోవైపు ప్రతిపక్షాలనుంచి, స్వతంత్రపక్షానికి చెందిన అప్పారావుగారు చెబుతూ అనేక ఆశలు మంత్రులు కల్పిస్తున్నారని అన్నారు. ఆశలు హెచ్చుగా కల్పించి, లేక చౌకబారురకమైన వాతావరణాన్ని కల్పించి, ఓట్లకోసం వాగ్దానాలుచేసి, దానికిభిన్నంగా వ్యవహరించి ప్రజానీకంయొక్క భగ్నహృదయానికి తోడ్పడి, జాతి అంతా నిస్పృహలోకి పోయేట్లు చేయడానికి ఈ రోజులలో అవకాశంలేదు. ఈ విధంగా మేము చూడటంలేదు అని చెప్పడానికే ఆ కార్యక్రమం 40 పళ్ళదాకా పట్టుతుందని చెప్పడంవల్లనే ఋజువు అవుతుంది. లేనిపోని వాగ్దానాలు చేస్తున్నారనే విమర్శ ఒకవైపు వస్తోంది. ఇంకొకవైపు ఇంతదూరం వేచి ఉండమన్నారనే విమర్శ వస్తోంది. ప్రతిపక్షంలో ఉన్న ఈ రెండురకాల విమర్శలనుబట్టి చూస్తే మేము వెళ్ళేది మధ్యేమార్గమని, సక్రమమైన మార్గమని, సవ్యమైన మార్గమని సాధ్యాసాధ్యాలు చూచుకొంటూ అడుగులువేసేమార్గమని సుస్పష్టమవుతోంది. మేము లేనిపోని వాగ్దానాలుచేసి కార్యక్రమాలు వేయుటలేదు. లేక ఈ కార్యక్రమాలు మావల్ల కానేకావు, ఇవి జరిగేవికాదు, అనే నిస్పృహ, నిరాశలతో కూడిన కార్యక్రమాలు వేసుకొనుటలేదు. ఈరెంటినీ చూస్తే, మేము సరైన మార్గాన్ని ప్రపంచంలో సాధ్యమైన మార్గాన్ని, నిర్మాణాత్మకమైన మార్గాన్ని పోతున్నామని మనవిచేస్తున్నాను.

ఇంకొక ప్రధానమైన విషయం సుందరయ్యగారి ఉపన్యాసంలో కాదు, ఎలమందారెడ్డిగారు చెప్పారు. అదేవిధంగా కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు కూడ కొంతమంది దీనిలో పాల్గొన్నారు. రామకృష్ణరాజుగారు, ఆ విషయం చెప్పారు. వారు చాల అనుభవజ్ఞులు, రాజనీతిజ్ఞులు, పెద్ద ప్రాజక్టులకు మాత్రమే హెచ్చుగా ప్రాధాన్యత నిచ్చి చిన్న ప్రాజెక్టులను వదిలివేయడం బాగుండలేదని,

ఎక్కడికక్కడ చెరువులు బాగుచేసి minor projects, minor irrigation works తీసుకొని, అభివృద్ధిచేస్తే, మొత్తం రాష్ట్రం అంతటికి విస్తరింపజేసే కార్యక్రమంగా ఉంటుందని, న్యాయంచేసేట్లు ఉంటుందని, చిన్నవారికి లాభం కలిగించేట్లు ఉంటుందని, చెప్పారు. దానికి నాకెట్టి అభ్యంతరం లేదు. దానిని కాదనిచెప్పే పరిస్థితిలోలేను. అవసరమే అయితే పెద్ద ప్రాజెక్టు అక్కరలేదని చెప్పే సిద్ధాంతానికి, సుందరయ్యగారు చెప్పిన సమాధానంతో నేనుపరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను అని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు (వడమలపేట): పెద్ద ప్రాజెక్టు యివ్వ కూడదనేమాట నేను చెప్పలేదు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ప్రాధాన్యత యివ్వడం విషయం చెప్పాను.

*Mr. Speaker :* Both are right.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అందుచేత ఈ ప్రాధాన్యత emphasis ఎక్కడ అనే విషయం ఉన్నది. పెద్దప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడంవల్ల చిన్న ప్రాజెక్టులు నిర్లక్ష్యము చేయబడుతున్నాయని, ఏ పదిఏళ్లో, 14 ఏళ్ల తరువాతనో ఫలితాలనిచ్చే ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని, నక్షత్రాలు లెక్కపెట్టుతూ వెంటనే అమలులోకి వచ్చే చిన్న ప్రాజెక్టులను, నిర్లక్ష్యం చేయుటవల్ల కష్టం అవుతోందని, చెప్పేటప్పుడు ఉన్న ధనాన్ని ముందు దేనికి ఉపయోగించాలనే emphasis అక్కడ ఉన్నది. అందుచేత ఎవరు చెప్పినా పెద్ద ప్రాజెక్టులు అక్కర లేదనుటలేదు, కావాలంటున్నారు, కాని ప్రత్యేకంగా చిన్న ప్రాజెక్టులకు ప్రాధాన్యం యివ్వాలనే మాటగా చెబుతున్నారు. దానిలో సూక్ష్మాన్ని ఆలోచిస్తే పెద్ద ప్రాజెక్టులవల్ల దీర్ఘకాల ప్రయోజనం ఉంటుందని, చిన్న ప్రాజెక్టులు వెంటనే అమలులోకి వస్తాయని, దీనికి ప్రాధాన్యం యివ్వలేదు అనుకుంటే తప్పులేదు. నిజాయితీగా అనుకొంటున్నారు, సందేహము లేదు. అయితే ఒక విధంగా సభవారు ఆలోచించాలి. ప్రతి సంవత్సరము లోపం లేకుండ వర్షాలు సక్రమంగా కురిస్తే, చెరువులకు సక్రమంగా మరమ్మతులు ఉండి నీరు నింపుకొనగలిగితే అప్పుడు వారు చెప్పిన వాదములో అర్థం ఉంటుంది. పెద్ద ప్రాజెక్టు గ్యారంటీ దేనికి? ఒకప్పుడు రెండు మూడు సంవత్సరాలుగా వర్షములు కురవవు. ఈమధ్య రాయలసీమలో రెండు మూడు సంవత్సరాలు క్షామము రాలేదుగాని, అంతకుముందు ప్రతి రెండు మూడు సంవత్సరాలకు క్షామము వచ్చి క్షామదేవత ఏ విధంగా విలయతాండవం చేస్తూ ఉండేది, ఏ విధంగా అన్నిజిల్లాలకు వెళ్ళి వేసవికాలంలో చెంగుపట్టుకొని భిక్ష మెత్తి, తమ నాయకత్వంలో కూడ అనేకసార్లు ఉద్యమాలు సాగాయో

తెలుసు, ఏ విధంగా గంజికేంద్రాలు పెట్టవలసి వచ్చిందో తెలుసు. భాగ్యవంతులైన రైతులు చిప్ప పట్టుకొని బాధపడ్డారు. క్షామ నివారణకు ఎన్ని బాధలు పడ్డామో గుర్తు చేస్తున్నాను. కనుక ఎప్పుడు వర్షాలు fail అవుతాయో తెలియదు. ఎన్ని చెరువులు బాగుచేసినా వర్షాలు fail అయి, నీరు లేకపోతే, లాభంలేదు. సుందరయ్యగారు చెప్పినట్లు కృత్రిమవర్షం కురిపించే శాస్త్రాన్ని అభివృద్ధి చేసుకొని, వర్షము లేనప్పుడు మీటనొక్కి వర్షము కురిపించేటట్లు చేసుకొంటే (ఇది కల అన్నారు) అప్పుడు తప్పలేదు. కనుక వర్షాలు లేని పరిస్థితులలో గ్యారంటీకోసం పెద్ద ప్రాజెక్ట్సు కట్టుకొని నీరు నిలవచేసుకోవాలి. నాగార్జునసాగరులాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టు బ్రహ్మాండంగా 110 చ. మైళ్ల మహాసాగరం, నిర్మించుకొని నీరు నిలవచేసుకొని ఉపయోగించుకొంటే బాగుంటుంది. ఒకమూల శ్రీకాకుళంలో గాని, రాయలసీమలో గాని క్షామం వస్తే (భగవంతుని దయవలన రాకూడదు) కృష్ణా, గోదావరి నదులమీద కట్టుకొన్న ప్రాజెక్ట్సు ఉంటే అక్కడనుంచి నీరు తెచ్చుకొని పంటలు పండించుకొనవచ్చును. దేశంలో పండించే రైతాంగం ఉన్నారు గనుక, ఒకచోటయినా అక్కడ పండించి, అక్కడ పండింది, ఇక్కడ పండింది అనే విషయం కాకుండ, ఎక్కడైనాసరే పంట పండించ గలిగితే, ఆ పంటద్వారా ఏ ప్రాంతంలోనైనా సరే క్షామదేవతను ఎదుర్కొగలుగుతాము. గ్యారంటీ ఉంటుంది. జనాన్ని ఆ విధంగా క్షామానికి గురికాకుండా చేయవలసిన బాధ్యత మనమీద ఉన్నది. ప్రజానీకానికి క్షామము వస్తే, ప్రభుత్వము కాపాడలేదు, శాసనసభ కాపాడలేదు, అనేమాట లేకుండ, కాపాడడానికి వీలుంటుంది. అటువంటి ప్రమాద పరిస్థితులు వచ్చినప్పుడు పెద్ద ప్రాజెక్ట్సు పనికివస్తాయి. ఇవాళ ఆంధ్రదేశం సర్ప్లస్ ప్రావిన్సు అనేట్లుగా ఉన్నది, అంటే ప్రతివానికి కావలసిన తిండి పెడుతున్నామని గాని, వారు ఆరోగ్యంగా ఉన్నారని గాని, లేకపోతే పంచభక్ష్య పరమాన్నం తింటున్నారనిగాని కాదు. ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతిచేసే పరిస్థితిలో ఉన్నామని అనుకుంటున్నాను. ఆ పరిస్థితులలో మనం ఆంధ్రులం సంకుచితమైన రాష్ట్రవాదులం అనే పేరు ఎవరైనా పెట్టారేమోనని ఆంధ్రజాతి మాత్రం అలాంటి దృష్టిలో లేరు. చాల విశాల దృష్టితో ఉన్నారు, జాతీయభావంతో ఉన్నారు. ఒకవేళ కేంద్రంవారికి అటువంటి అభిప్రాయం ఉంటే అవి తొలగించవలసిన బాధ్యత మనపైన ఉన్నది. భారతదేశ ఐక్యతే ఆంధ్రదేశ ఐక్యత. భారతదేశం బాగోగులే ఆంధ్రదేశం బాగోగులు. భారతదేశంలో ఏ మూల క్షామం వచ్చినా, రైతాంగం ఎక్కడ బాధపడుతున్నా, శరీరంలో ఒకచోట గాయపడితే మొత్తం శరీరం ఏ విధంగా బాధపడుతుందో, అదేవిధంగా భారతదేశ ప్రజానీకం అంతా ఒక్కటే...ఐక్యత ఒక్కటే అనే భావంతో మనం ఉన్నటువంటి వాళ్ళం.

మొన్ననే నేను నాగార్జునసాగర్‌కు సంబంధించిన సొరంగం త్రవ్వే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేయటానికి వెళ్ళినపుడు, నాకు అప్పటికప్పుడు కలిగిన ఒక భావాన్ని ప్రకటించాను. తమరుకూడ పత్రికలలో చూసే ఉంటారు. "ఇది భారతదేశంయొక్క ప్రాజెక్టుగా భావించవలసినది. ఒక రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారముగా మేము చూడటములేదు, మేము ఇప్పటికే ఆహారము విషయములో సర్‌ప్లస్ ప్రావెన్సుగా ఉన్నాము; ఇప్పటికే మేము కేరళ, మద్రాసు మొదలైన రాష్ట్రాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేస్తున్నాము. ఈ పెద్దతెల్ల ఏనుగును (వైట్ ఎలిఫెంట్‌ను) మామీదమాత్రమే పెట్టకండి; ఈ ప్రాజెక్టును మొత్తం భారతదేశంయొక్క ప్రాజెక్టుగా భావించండి" అని నేను ఆనాడు నాకు కలిగినభావాన్ని ప్రకటించాను. ఈ ప్రాజెక్టువల్ల మన రైతులు బాగుపడరనికాదు; మన వ్యవసాయం అభివృద్ధి చెందదనికాదు. తప్పకుండా అభివృద్ధి చెందుతుంది. ఇవాళ ఎకరం రెండొందలు, మూడొందలు రూపాయలు ఖరీదుచేసే భూమి రేపు చెఱకుతోటలతో, అరటి, నిమ్మ, నారింజ తోటలతో, వరిపంటతో సస్యశ్యామలంగా మారినపుడు అదేభూమి ఎకరం నాలుగైదువేల రూపాయిలుదాకా ఖరీదు చేయవచ్చును. దానివల్ల మన రైతాంగంకూడ బాగుపడతారు. కాని, మొత్తము భారతదేశముయొక్క శ్రేయస్సు చూసుకొన్నప్పటికీకూడ ఇది ఆంధ్రదేశంయొక్క ప్రాజెక్టుకాదు. ఇది భారతదేశముయొక్క ప్రాజెక్టు. ఆంధ్రదేశంలోని రైతులు—అవసరమైతే—అన్నిచోట్లకు ధాన్యం ఇస్తున్నారు. ఏ రాష్ట్రానికి కావలసివస్తే, ఆరాష్ట్రానికి ఇస్తున్నారు. వీరికి సంపూర్ణంగా సహాయము చేయాలి. ఆంధ్రరైతాంగం చేసినంత నైపుణ్యంతో వ్యవసాయం చేసేవారు భారతదేశంలో ఎక్కడాలేరని చెప్పినట్లయితే, అది ఆత్మస్తుతికాదు. ఉన్నటువంటి వాస్తవమైన సత్యాన్ని—నగ్నసత్యాన్ని బయటకు చెప్పినట్లు అవుతుంది. వ్యసాయంలో విశేష నైపుణ్యం గలవారు మన ఆంధ్రదేశంలో ఉన్నారు. కష్టపడేవారు ఉన్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, బాధపడి, కష్టపడి, చెమటఒడ్చి, రక్తాన్ని ధారపోసి, పండించి, ఇతరులకుకూడ తిండి పెట్టటానికి కావలసిన ఉదారమైన హృదయం కలిగిన రైతాంగం ఉన్నారు. అలాంటి రైతాంగంయొక్క శక్తి సంపన్నతను మనం ఉపయోగించుకోవాలని, ఆవిధంగా మనం భారత ప్రభుత్వమునకు చెప్పాలనే భావాన్ని నేను వెలిబుచ్చాను. దాంతో ఇక్కడి గౌరవ సభ్యులందరూ ఏకీభవించినందుకు సంతోషంగా ఉంది. ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారుకూడ ఆమాటే చెప్పినారు, ఆ ప్రాజెక్టును సెంటర్ తీసుకొంటే బాగుంటుందని వారు చెప్పారు. అది సంతోషకరమైన విషయము. అందుకొరకు మనము ప్రయత్నము చేస్తున్నాము. ఇంకో విషయంకూడ ఈ వేదిక నుండి ప్రకటిస్తున్నాను. రేపు ప్రొద్దున ఈ ప్రాజెక్టుకు కావలసిన యావత్తు

డబ్బు కేంద్రప్రభుత్వము పెట్టుబడి పెట్టినట్లయితే, దాని ఎగ్జిక్యూషన్ ఇప్పటి మాదిరిగానే మనచేతిలో ఉంచుకొని, ఇప్పటి విధముగానే కార్యక్రమము చేస్తాము. ప్రతిభావంతులైన ఇంజనీర్స్ మనకు ఉన్నారు. వారిని నేను పొగడటంకోసంకాదు యీవిధంగా చెబుతున్నది. భారతదేశం మొత్తంమీద మనకు సమర్థులైన, చాలా అనుభవం గలిగిన ఇంజనీర్స్ ఉన్నారు. వారు ఎంతో విజ్ఞానంతో, శాస్త్రీయ నిపుణత్వంకలిగి, ప్రాజెక్టులు నిర్మిస్తూ, ఎంతో అనుభవం సంపాదించుకొంటూ, కష్టాలుపడి, బాధలుపడి చేస్తున్నటువంటి వారియొక్క కృషి చాలా ప్రశంసాత్మకమైనటువంటిది. మన ఆంధ్రదేశంలోఉన్న ఇంజనీర్స్‌లాంటి ఇంజనీర్స్ ఇతర రాష్ట్రాలలో లేరేమోనని తెలియజేస్తే—అది ఇతర రాష్ట్రాలలోని ఇంజనీర్స్‌ను కించపర్చటంకాదు. మన ఇంజనీర్స్ ప్రతిభావంతంగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇది నాదేశము: వీరు నాప్రజలు, ఇది నాప్రాణం; నాదేశానికి పెద్దలందరు స్వరాజ్యం తీసుకువచ్చారు, మన రాష్ట్రానికి సంబంధించిన పెద్దలందరు భాషాప్రయుక్త రాష్ట్రమైన యీ రాష్ట్రాన్ని తెచ్చారు, మూడుకోట్ల ప్రజానీకాన్ని ఒకటిగా కలిపారు. నా రాష్ట్రం అభివృద్ధి చెందాలి—అనే దేశభక్తితో మన ఇంజనీర్స్ పనిచేస్తున్నారు. ఇంత చక్కని ఇంజనీర్స్ మన రాష్ట్రంలో ఉన్నందువల్ల మనము గర్వముతో తలఎత్తి తిరగవచ్చును. నేను పెద్ద ఇంజనీర్స్ గురించే చెప్పటంలేదు. కొత్తగా వచ్చిన ఇంజనీర్స్ కూడ శ్రద్ధగా గట్టిగా పనిచేస్తున్నారు. వారిలో పాత భావాలు లేవు. పాతరకమైన ఆలోచనలు లేవు. ఏదో పొట్టకూటికోసం వచ్చాము ; ఏదోవిధంగా పనిచేసి పోదాము—అనే భావాలు వారిలో లేవు. కొత్తగా వచ్చిన ఇంజనీర్స్‌ను చూస్తే నాకు ఆశ్చర్యము, ఆనందము కూడ కలుగుతుంది. వారికి కలుగజేయవలసినంత న్యాయం మనం కలుగజేయలేక పోతున్నామేమోననే బాధ, ఆవేదన నాకు కలుగుతూఉంటుంది. నిజానికి చెప్పవలసివస్తే– ఇంకా హెచ్చువేతనాలు వారికి ఇవ్వవలసిఉన్నది. వారిని హెచ్చుగా ఆదరించవలసిఉన్నది. నాగార్జునసాగర్ కాలవకు నేను వెళ్లటం తటస్థించింది. అక్కడ కాలవపైకి ఇంజనీర్స్ నన్ను తీసుకువెళ్లి చూపించారు. ఆ అడవుల్లో, జీపులు కూడ పోలేని ప్రాంతాలలో కాలినడక పోతూంటే, ఆ ఇంజనీర్స్ పడుతున్న కష్టము లేమిటో, శ్రమ ఏమిటో అర్థం అవుతుంది. నీళ్లు లేనటువంటి, చెట్టు కొంపా లేనటువంటి ప్రాంతాలలో వారు కాపరం చేస్తున్నారు. వారు ఆవిధంగా గొలుసులు లాగుతూ, స్కెచెస్ వేస్తూ, ఎటువంటి ప్రమాదాలనైనా లెక్కచేయకుండా రాత్రింబగళ్లు పని చేస్తూండటం చూస్తుంటే నిజానికి ఎంతో ఆవేదన కలుగుతుంది. ఎంతో ఆవేశం కలుగుతుంది. వాళ్లను చూస్తూంటే నమస్కరించ బుద్ధివేస్తుంది. ఆవిధంగా దేశం యొక్క అభివృద్ధి కార్యక్రమాలు సాగిస్తున్నారు.

ఎక్కడా లోపాలు లేవని నేను చెప్పను. లోపాలు ఉన్నవాళ్లు ఉంటారు ప్రపంచంలో లోపాలు లేకుండా ఎవరూ ఉండరు. మానవచరిత్ర చూస్తే, లోపాలులేని మానవులను ఎక్కడా చూడలేము. ప్రపంచంలో లోపంలేని ప్రాంతం ఎక్కడా చూడలేము. సముద్రములో పెద్ద నత్తగుల్లలు ఉంటాయి. గులకరాళ్ళు ఉంటాయి, మణులు మాణిక్యాలు ఉంటాయి. ముత్యాలు ఉంటాయి. సముద్రములో అన్నీకూడ ఉంటాయి. కాబట్టి పెద్దసముద్రంలాంటి యజ్ఞం (ప్రాజెక్టు) జరుగుతున్నప్పుడు అక్కడ అంతా నిజాయితీగా జరుగుతున్నదని చెప్పటానికి లేదు. కాని మొత్తంమీద కార్యక్రమము సంతృప్తికరంగా జరుగుతున్నది. ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులు ఇంజనీర్స్‌యొక్క కృషిని ప్రశంసిస్తూ, వారికి న్యాయం కలుగచేయాలని చెప్పారు. మనకున్న శక్తినిబట్టి, మనకున్న పరిస్థితులనుబట్టి, మనకున్న డబ్బునుబట్టి చేయగలిగిన న్యాయం కలుగజేయటానికి ప్రయత్నిస్తాను.

గౌరవసభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చినందుకు సంతోషంగా ఉన్నది. ప్రతి సభ్యులు తమతమ నియోజకవర్గాలకు సంబంధించిన విషయాలను గురించి వారి నియోజకవర్గాలలో జరుగవలసిన పనులను గురించి చెప్పినదానికి నేను జవాబు చెప్పటానికి ప్రయత్నిస్తాను. శ్రీ జి. యలమందారెడ్డిగారు మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కావలసిన ఇనుము, ఉక్కు తెప్పించుటకు తగు ప్రయత్నం చేయాలని సూచన చేసినారు. తగు ప్రయత్నం ప్రభుత్వం చేయలేదనికూడ విమర్శ చేసినారు. విమర్శలు చేయుటలో తప్పులేదు. విమర్శలు లేకుండా ప్రజాస్వామ్యము మనటానికి అవకాశము లేదు. విమర్శనలే ప్రజాస్వామికానికి జీవగఱ్ఱ అని చెబితే ఏమాత్రము సందేహము లేదు. మనం వాడుకొనే కత్తికి (దేనికొరకు వాడుకొన్నప్పటికీ) తుప్పుపట్టకుండా, ఏవిధంగా అయితే సానపడతామో అదేవిధంగా ప్రజాస్వామ్యంలో న్యాయమైన, నిజమైన ప్రజాస్వామ్యం మనగలగాలంటే, విమర్శన తప్పకుండా ఉండాలి. విమర్శన ద్వారా మాత్రమే-కత్తికి పదును వచ్చినట్లుగా—ప్రజాస్వామ్యానికి రాణింపు వస్తుంది. ఆ రాణింపు తప్పకుండా ఉండాలని నేను కోరుతున్నాను. ఆ విమర్శ విమర్శకొరకు మాత్రమే కాకుండా జరుగుతున్నటువంటి తప్పులు చూపిస్తూ, ఆ తప్పులు జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలుకూడ సూచిస్తూ ఉన్నప్పుడు, అది నిర్మాణాత్మకమైన విమర్శ అవుతుంది. ఆ విమర్శలను నేను ఆహ్వానిస్తూ గౌరవసభ్యులు చేసిన విమర్శలకు, సూచించిన సూచనలకు, చెప్పిన విషయాలకు వివరంగా సమాధానం చెప్పటానికి ప్రయత్నం చేస్తాను

నాకు పూర్వం మంత్రిగా ఉన్నటువంటి జె. వి. నరసింగరావుగారు స్వయముగా కేంద్ర మంత్రివర్గాన్ని కలిశారు. మనకు కావలసిన ఉక్కు

ఇనుము త్వరగా ఇవ్వాలని పట్టుపట్టటం జరిగింది. దాని తర్వాత, స్పెషల్ ఇరిగేషన్ ఇంజనీర్‌గారు కలకత్తా వెళ్ళారు. వారు ఇనుము, ఉక్కుకు సంబంధించిన కంట్రోలర్‌తో సంప్రతింపులు జరిపారు. మనకు రావలసిన కోటా చాలాభాగము వచ్చేటట్లుగా చేశారు. మనకు రావలసినది ఇంకా ఉన్నది. ఇదివరకటి కంటె ఇప్పుడు పరిస్థితి బాగుపడుతోంది. ఇది లేటెస్ట్ రిపోర్టు అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలోని నదుల నీటిని సద్వినియోగపర్చుటకు ఒక మాస్టర్ ప్లాన్ లేదని యలమందారెడ్డిగారు చెప్పారు. మూడవ పంచవర్ష ప్రణాళికలో మన రాష్ట్ర నీటి వనరుల పథకము చేర్చే సందర్భములో తాత్కాలికంగా ఒక సమగ్రమైన ప్లాను తయారుచేయబడి పంపించటమైనదని మనవి చేస్తున్నాను. దీనిలో పెద్ద తరహా, మధ్య తరగతి, చిన్నతరగతి నీటిపారుదల పథకాలు, చెఱువుల అభివృద్ధి పథకాలు, మురుగునీటి పారుదల పథకాలు, వరదనివారణ పథకాలు, డెల్టాలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులు రీమోడలింగ్ చేసే పథకాలు చేర్చబడి ఉన్నవి. అదంతా ఒక సమగ్రమైన పథకంగా మనం భావించవచ్చునని తమకు మనవిచేస్తున్నాను. వీటన్నింటికి సుమారు 650 క్రోట్ల రూపాయల ధనం ఖర్చు అవుతుందని అంచనా. నా మొదటి ఉపన్యాసములో తమకు తెలియజేసినట్లు, దీనివల్ల దాదాపు ఒకకోటి 40 లక్షల ఎకరాల భూమి సాగుచేయవచ్చును. 78 లక్షల టన్నుల ఆహారధాన్యము ఉత్పత్తిచేయటానికి వీలుంటుందని కూడ తమకు నా ప్రథమ ఉపన్యాసములో తెలియపరచుకొన్నాను.

నాగార్జున సాగర్ పథకమును సెంట్రల్ సెక్టార్‌కు ట్రాన్స్‌ఫర్ చేయవలయునని శ్రీ ఎల్లమందా రెడ్డిగారు చెప్పారు. దానిలో నాకు ఎట్టి భేదాభిప్రాయం లేదు. అందుకు ప్రయత్నం చేస్తున్నాం. అది ఎంతవరకు సాధ్యమో కూడ మనం ఆలోచించవలసియున్నది. తరువాత, 1959 లో లక్షాయాభై వేల రూపాయల ఖర్చుతో తీసుకువచ్చిన, ఒక యంత్రమును యింతవరకు ఉపయోగము లోనికి తీసుకురాలేదని చెప్పారు. అది సరియైన సమాచారము కాదని వారికి మనవిజేస్తున్నాను.

నాగార్జునసాగర్ కాల్వ త్రవ్వకములో పొదుపుచేసిన అధికారులకు మాజీ మంత్రిగారు బహుమతుల నిస్తామని చెప్పారని, అ విషయం యింతవరకు తేలలేదేమిటని అడిగారు. ఆ విషయం యింకను ప్రభుత్వ పరిశీలనలో నున్నది. ఆవిధముగా వారికి బహుమతులను యివ్వవలయుననెడి మాజీ మంత్రిగారి అభిప్రాయముతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆ విషయమై ప్రధాన ఇంజనీరుగారితోను, నరసింగరావుగారితోను, యితర యింజనీర్లుతోను నేను చర్చించాను. సాధ్యమైనంత త్వరగా ఆ విషయమును తేల్చవలయునని

యున్నది. అది చక్కటి ప్రోత్సాహ కారణమవుంది. మంచి పనులను చేసిన వారికి, సాహసవంతమైన పనులు చేసినవారికి, తెలివితేటల నుపయోగించిన వారికి యిటువంటి ప్రోత్సాహము నొసగుట చాలా అవసరము.

నీటివసతులు కల్పించగానే అయకట్టు అభివృద్ధిచేయుటకు గూడ తగు ఏర్పాట్లు కలుగజేయవలయునని చెప్పారు. అందుకుగాను రాష్ట్రస్థాయిలో రాష్ట్ర యిరిగేషన్ డెవలప్ మెంట్ బోర్డులు జిల్లాస్థాయిలో జిల్లా డెవలప్ మెంట్ బోర్డులు యిదివరకే స్థాపించబడ్డాయి. జిల్లాస్థాయిలోవున్న బోర్డులలో రెవిన్యూ అధికారులు, పి. డబ్ల్యు. డి. అధికారులు, వ్యవసాయశాఖాధికారులు అక్కడికక్కడ కలిసి ఆయకట్టు డెవలప్ మెంటు విషయమై సంప్రదింపులు చేసి, తగు చర్యలు తీసుకుంటూనే వున్నారు. స్పెషల్ యిరిగేషన్ యింజనీరుగారు, రెవిన్యూబోర్డు సభ్యులు అక్కడక్కడ కొన్ని ప్రాజెక్టులు తనిఖీ చేసి, తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు యింకను త్వరితగతిని చేయవలయుననెడి భావముతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకు చర్యలు తీసుకుంటాము. తరువాత ముఖ్యంగా, శ్రీ ఎల్లమందారెడ్డిగారే మనకు అందుబాటులో నున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవలసిన ఆవశ్యకతను గూర్చి చెప్పారు. సాధ్యమైనంత త్వరితగతిని, అవసరాన్నిబట్టి యిరిగేషన్ ప్రాజెక్టుల నుండి నీటిని వుపయోగించుకొనడానికై ప్రభుత్వం 1959 లో కొన్ని నిర్ణయాలు చేసినది. ఆ నిర్ణయాలు తమ దృష్టికి తీసుకువస్తాను.

(1) కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద మాగాణి ప్రదేశాలలో ప్రతి 25 ఎకరాల బ్లాకుకు ఒక్కొక్క బోది, కాల్వలు త్రవ్వకాలు ప్రభుత్వ ఖర్చుతోనే చేయడానికి పూనుకొవలయునని ఒక సర్క్యులర్ యిష్యూ చేశారు.

(2) మెట్టపైర్లు సాగుచేసే భూములలో ప్రతి సర్వేనంబరు బోదె, కాల్వలు త్రవ్వడానికి అయ్యేఖర్చు ప్రభుత్వమే భరించుతుంది,

(3) పై నుదహరించిన రెండు తరహాల పనులకు అగుఖర్చు, పనులకు సంబంధించిన అంచనాలు ప్రాజెక్టు అంచనాలలోనే చూపించబడుతుంది. ఈ విషయమును గూర్చి శ్రీ సుందరయ్యగారు కూడ మాట్లాడారు. అందువలన వారికి ప్రత్యేకంగా మరొకసారి యీ సమాధానము నీయవలసిన అవసరము లేదని మనవిచేస్తున్నాను.

వంశధార ప్రాజెక్టును గూర్చి చెప్పారు. వంశధార రిజర్వాయరు ప్రాజెక్టును గూర్చి సి. డబ్ల్యు. అండ్ పి. సి. వారు పరిశోధనచేసి పంపించిన రిపోర్టు మీద ఒరిస్సా ప్రభుత్వముయొక్క అభిప్రాయము రావలసివుంది. అది రాగానే,

త్వరగానే, మనప్రభుత్వం తరువాత చేయవలసిన కార్యక్రమమునకు పూనుకుంటుందని నేను మనవిజేస్తున్నాను. ఈమధ్య మన ముఖ్యమంత్రిగారితో యీ విషయమై నేనుసంప్రదించాను. స్పెషల్ ఛీఫ్ యింజనీరు, శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారితో కూడ చర్చించినాను. ఒరిస్సా ప్రభుత్వముతో మాట్లాడవలయునను కుంటున్నాను. సాధ్యమైతే ఏప్రిల్ ఆఖరువారంలోనే ఒరిస్సా ముఖ్యమంత్రిగారిని, పి. డబ్ల్యు. డి. మంత్రిగారిని, ఛీఫ్ యింజనీయరుగారిని ఆహ్వానించి, వారు మేము అంతాకలసి కూర్చుని దాని విషయమై తుది నిర్ణయానికి రావడానికి ప్రయత్నం చేస్తాం. ఈ సందర్భంలో ఒకమాటమాత్రం చెప్పకతప్పదు. నూరు ఏళ్ళుగా ఆ ప్రాంతప్రజలు వంశధార వస్తుందనే ఆశను కలిగివున్నారు. ఇక్కడవున్న సభ్యులలో ఎంతమంది ఆ జిల్లాలకు వెళ్ళి చూశారో నాకుతెలియదు. నేను చూడడం సంభవించింది. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు ఎంతో వెనుకబడివున్నవని భావిస్తున్నానో, వాస్తవమయి వున్నదో, అవిధముగా ఆ ప్రాంతముకూడ వెనుకబడి వున్నది. నూరేళ్ళుగా వారు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఏ ప్రభుత్వమొచ్చినా 'వంశధార, వంశధార' అనడం జరిగింది. అంతేగాని, యింతవరకు మాత్రం పని జరగలేదు. అలా జరగకపోవడానికిగల కారణాలలోనికి నేనిప్పుడు పోదలచుకోనడంలేదు. అందువలన ప్రయోజనంకూడ లేదు. ఈ ప్రభుత్వము మాత్రం వంశధారను సాధించి తీరుతుందని మనవిజేస్తున్నాను. ఒరిస్సా ప్రభుత్వముతో చేయదలచుకున్న సంప్రదింపులు త్వరగానే పూర్తిచేస్తాము. ఎన్నినాళ్ళనుండియో వేచియున్న ప్రజలను మరింత వేచివుంచి, విసుగుజెందేట్లుగాను, నిరాశాపరులనుగాను చేయడం ఏమాత్రం యిష్టంలేదు. త్వరగా ఆ కార్యక్రమం తలపెడతామని మనవిజేస్తున్నాను.

కావలి, కనుపూరు కాల్వపథకాలను రెంటిని ఒకేసారి తీసుకోలేదేమనే విమర్శ వచ్చింది. దానిని ఎల్లమందారెడ్డిగారు చేశారు. కాంగ్రెసుపక్షమునకు చెందిన శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు, యితర మిత్రులు కొందరుకూడ ఆ విషయాన్ని ప్రస్తావించారు. కనుపూరు కాల్వ పథకంకు కావలి కాల్వకంటె తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం వచ్చునదియను విషయం ఇదివరకు అనేక రిపోర్టులలో తమరు చదివే వుంటారు. రెంటిని ఒకేసారి తీసుకోకపోవడానికి ధనలోపమే కారణము గాని, భావలోపము మాత్రం కాదని మనవిజేస్తున్నాను. అందువలన కనుపూర్ కాల్వ పథకమును రెండవ ప్రణాళికలోనే కొద్దిగా ప్రారంభించవలయునని ప్రభుత్వం తలపెట్టింది. దానినిబట్టి కావలి కాల్వ పథకమును ప్రభుత్వము చేపట్టదని ఎవరూ భావించనక్కరలేదు. కావలి కాల్వ పథకమును మూడవ ప్రణాళికలో మధ్యరకపు పథకంగా చేర్చుటకు ప్రతిపా

దింపబడి, పై పెచ్చు ప్రయారిటీ నెం. 1 గా తీసుకునే తరగతిలో చేర్చుటకు ప్రతిపాదింపబడినదను విషయం తెలుపుటకు నేను సంతోషిస్తున్నాను. ఈ రెండు కాల్వల పథకములు మూడవ ప్రణాళికలో తీసుకొనుటకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రణాళికాకాలములో పూర్తిచేయవలయుననే ఆకాంక్ష కూడ నున్నది. అందువలన ఏవో రాజకీయమైన కారణములను దృష్టియం దుంచుకుని యీ విధముగా చేశారని భావించవలదని మనవి చేస్తున్నాను. రెంటిని ఒకేసారి తలపెడితే ఏ ఒకటికూడ రాదేమోనని ఆ విధంగా అప్పుడుచేసి వుండవచ్చు. అయితే కనుపూరు కాల్వ పథకమునకు సంబంధించికూడ యింత వరకు కేంద్రప్రభుత్వమునుండి అనుమతి రాలేదు. అందువలన రెంటిని గూర్చి ఒకేసారి ప్రయత్నము చేయడమువలన ప్రయోజనము లేదేమోనని గతములో అనుకొని వుంటారు. నిన్ననే మన ముఖ్యమంత్రిగారు, ప్లానింగ్ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఢిల్లీవెళ్ళినారు. వారితో అన్ని విషయాలు నేను చెప్పినాను. వారుకూడ నాతో ఏకీభవించినారు. వారు అక్కడ తమ అభిప్రాయాలను, ప్రభుత్వముయొక్క అభిప్రాయమును వారికి తెలుపుతారు. అనుమతివస్తే మాకంటే సంతోషించేవారు యింకెవరు వుండరనుకుంటాను. ఇక ముందుకూడ ఆ రెంటికొరకు తప్పక కృషిజరుగుతుందని మనవి జేస్తున్నాను. ఈ సందర్భంలోనే శ్రీ రామకృష్ణారెడ్డిగారి పేరును మిత్రులు కృష్ణావతారంగారు పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డిగారి యెడల నాకు కూడ గౌరవ మున్నది. వారి కోరిక సరియైనది. అందుకు మాయొక్క ప్రయత్నలోప మేమాత్రం ఉండదని మరొక సారి సభకు మనవిజేస్తున్నాను.

ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎల్లమందారెడ్డిగారు, నా పక్షమునకు చెందిన ఇతర కొందరు మిత్రులు పోచంపాడు ప్రాజెక్టు విషయమును ప్రస్తావించారు. 21-3-59 వ తేదీన 15 కోట్ల 25 లక్షల రూపాయిల అంచనాతో పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం విషయమై కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ (సి. డబ్ల్యు. పి. సి.) వారి టెక్నికల్ పరిశీలనకు, రెండవ ప్రణాళికలో చేర్చుటకొరకు పంపడం జరిగింది. ఇది ఇట్లా వుండగా బొంబాయి ప్రభుత్వంవారు దానికి కొన్ని ఆక్షేపణలు సూచించారు. బొంబాయి ప్రభుత్వ యింజనీర్లు, మన యింజనీర్లు, నాకు పూర్వంవున్న మంత్రిగారు, బొంబాయి పి. డబ్ల్యు. డి. మంత్రిగారు యీ విషయంపై చర్చలు జరిపారు. ఆ విధంగా జరిపి, అరవై వేల మిలియన్ల ఘనపుటడుగుల నీరు లభ్యమవుతుందనే నిర్ణయానికి కూడ వచ్చారు. కేంద్ర ప్రభుత్వంవారిని మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 5 లక్షల రూపాయిలు యిందుకు చూపించబడింది. 1960-61 లో 60 లక్షలు ఖర్చు చేయుటకు అంచనాకూడ తయారుచేయబడింది.

ఒక సర్కిల్ యిప్పటికి పనిచేస్తున్నది ప్రప్రథమంగా చేయవలసిన రోడ్లు, భవనాలు మొదలగు వాటి పనులు ప్రారంభమయినాయి. ఆ పని చురుకుగా జరుగుతున్నది

ఎల్లమందారెడ్డిగారు మాట్లాడుతూ హాజీపురం చెరువుకు సప్లయ్ ఛానల్ ద్వారా ఆయకట్టువరకు గత మూడు సంవత్సరాలనుండి నీరు సప్లయి లేదనే విషయం చెప్పారు. ఆనకట్టఎత్తు పెంచాలనికూడ ఆయన చెప్పారు. ఆ విషయమై డిపార్టుమెంటువారు ప్లాన్సు, అంచనాలు జిల్లా అధికార్లనుండి తెప్పిస్తున్నారు. ఆ వివరాలు రాగానే అవసరమైతే, ఏదో ఒక సందర్భంలో తమ యొక్క దృష్టికి తీసుకువస్తాను

మిత్రులు యం. ఆర్. అప్పారావుగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమకాల్వ ఎర్రకాల్వవరకు పొడిగించే విషయంలో యిన్వెస్టిగేషన్ డివిజన్ నిర్మించాలని చెప్పారు. ప్రభుత్వం యిటీవలనే నూజివీడులోను, జగ్గయ్యపేటలోను పనిచేయుటకు రెండు యిన్వెస్టిగేషన్ డివిజన్సును మంజూరు చేసినదనే విషయము తెలుపుటకు నేను సంతోషిస్తున్నాను. అందులో ఏ విధమైన నిర్లక్ష్యభావం లేదని మనవిజేస్తున్నాను. గోదావరి డెల్టాలో మురుగునీటి పథకాలు చేపట్టవలయునని, అవసరమైతే ఎకరానికి ఒక రూపాయిగాని, రెండు రూపాయిలుగాని డ్రైనేజ్ శిస్తు రైతులనుండి వసూలు చేయవచ్చునని కూడా వారు సూచించారు. గోదావరి డెల్టాకు సంబంధించి ఒక సక్రమమైన మురుగునీటి పథకం ప్రభుత్వంయొక్క దృష్టిలో నున్నది. దానికి ఒక సబ్-డివిజన్‌ను కూడ మంజూరు చేయవలయుననే ప్రతిపాదనకూడ ప్రభుత్వ పరిశీలనలో నున్నది. త్వరలోనే ఆ పథకంయొక్క అమలుకు కృషి చేస్తాం. వారు కృష్ణా బుడమేరు రిజర్వాయరు పథకాన్ని గురించికూడ చెప్పారు. అదే విషయం మిత్రులు పేట బాపయ్యగారు కూడా చెప్పారు. ప్రస్తుతము పని జరుగుతున్న డైవర్షన్ పథకాల ఫలితాలను పరిశీలించిన తరువాత రిజర్వాయరు పథకాన్ని తీసుకోవాలనే ఉద్దేశంతో దీనిని మొదటిలో వాయిదా వేయడము జరిగింది. దీనిని పునః పరిశీలన చేయాలనే అభిప్రాయాన్ని నేను డిపార్టుమెంటుకు తెలియచేయడం కూడా సంభవించింది. దీనియొక్క సాధ్యాసాధ్యాలను ఆలోచిస్తున్నారు. ఈ సంవత్సరము వరదలు ఎట్లా వుంటాయో, డైవర్షన్ పథకాలు ఎంతవరకు పనిచేసినదీ చూచి, ఇంకా వేచియుండవలసిన అవసరమున్నదా లేదా అనునది చూచుకొని, వీలున్నంతవరకు చేయవలసినదంతా చేస్తామని మనవిచేస్తున్నాను.

మిత్రులు అప్పారావుగారు పోచంపాడు ప్రాజెక్టు విషయమై మాట్లాడి నారు దీనినిగురించి ఇంతకుముందు నేను శ్రీ ఎల్లమందా రెడ్డిగారికి ఇచ్చిన సమాధానమే వీరికికూడ అన్వయిస్తుంది కనుక ఇప్పుడు నేను ప్రత్యేకంగా చెప్పడం లేదు. ఇక నందిగామ తాలూకాలో చెరువులు మరమ్మతు చేయాలని, ప్రతి చెరువుకు లస్కరులను వేయాలని సూచించారు శ్రీ అప్పారావుగారు. గొట్టుముక్కల వద్దనున్న అబ్బరాజు చెరువుకున్నూ, నందిగామ తాలూకా లోని ఇతర చెరువులకున్నూ మరమ్మతులు చెయడానికి ప్లానులు, అంచనాలు తయారులో ఉన్నాయి. కాని ప్రతి చెరువుయొక్క కట్టలు కాపాడడానికి ఒక్కొక్క చెరువుకు ఒక్కొక్క లస్కరును వేయడానికి ప్రభుత్వానికి చాల ధనం అవుతుందనే విషయం నేను చెప్పక తప్పడంలేదు. ఇప్పుడు ప్రతి పెద్ద చెరువుకు లస్కరులు ఉన్నారు. ప్రతి చెరువుకు లస్కరును వెయాలంటే జీతా లివ్వాలి. డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ సందర్భంలో నేను మిత్రులైన శాసనసభా సభ్యులకు ఒక మనవి చేస్తున్నాను. ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజానీకంలో చైతన్యం కలుగచేయాలి. ఈ చెరువు నాది, ఈ చెరువులోని నీరు నాది, ఈ చెరువు దెబ్బతింటే నా పొలమునకు, నా పంటకు, నా ధాన్యా నికి నష్టం వస్తుంది అనే భావం ప్రజలలో కలుగజేయవలసిన అవసరం ఉన్నది. గ్రామ ప్రజలలో చైతన్యం కలగాలి. గ్రామ ప్రజలే చెరువును కాపాడాలనే బాధ్యత ఎక్కువగా తీసుకొన్నట్లయితే హెచ్చుగా మేలు జరుగుతుంది. పది మంది లస్కరులు చెయలేనిపని గ్రామస్థుల కట్టడి, ఐక్యత, చేయగలుగుతుందని మనవి చేస్తున్నాను. గ్రామ ప్రజలలో రాజకీయాలుండవచ్చు, పార్టీలుండవచ్చు, గ్రూపులుండవచ్చు, కాని, గ్రామ సాముదాయకమైన సంపత్తికి ఏవిధమైన నష్టము కలుగజేయ కూడదనే భావం ప్రజానీకంలో అన్ని పార్టీలవారు కలుగజేస్తే ఎక్కువ రక్షణ ఉంటుందనే సూచన చేస్తున్నాను.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు పశ్చిమ గోదావరిజిల్లా నివాసులు. ఇప్పుడు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గమునకు నేను మదరాసు శాసన సభలో ప్రాతినిధ్యం వహించాను. చాలకాలం శాసన సభ్యుడుగా ఉండినాను. గోదావరి ఆనకట్ట **shutters** 6 అడుగులకు పెంచడం విషయం వారు చెప్పారు. రైతులు అప్పులివ్వడానికి తయారుగా ఉన్నారు. కాబట్టి త్వరలోనే పని ప్రారంభించాలని చెప్పారు. ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్ట తలుపులు 6 అడుగులకు పెంచుటకు సుమారు రు. 2,78,00,000 అంచనా వేయబడింది. 2-3-60 వ తేదీన ఒక డివిజన్ కూడ మంజూరు చేశారు. **Cabinet** కూడ ఆలోచన చేసిందని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఒక్క విషయం చెప్పవలసియున్నది. దీనిని గురించి నూతన మంత్రివర్గం ఏర్పడిన

తరువాత చర్చలు జరిగాయి. చర్చలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చాము, **shutters** విషయంలో సరైన, చురుకైన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయానికి వచ్చాము. రైతులు అప్పు ఇచ్చేపత్రంలో ఈ పథకమును త్వరలోనే చేపట్టడం మంచిదేమో అనే అభిప్రాయానికికూడ వచ్చాము. అయితే, దీనిపైన వాదవివాదాలు, అభిప్రాయభేదాలు ఉన్నమాట వాస్తవం. కాని, నిపుణులైన ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యరుగారు, ఈ రంగంలోనే తమ జీవితమంతా గడిపిన ప్రఖ్యాత నిపుణులు ఇదివరకే ఒక అభిప్రాయం చెప్పారు. **Research** కూడ చేయించారు. రిసెర్చి అయిన తరువాత ఇప్పుడుకూడ, 3 అడుగుల **shutters** ను 6 అడుగులు చేస్తే **dam** ఆగుతుందా, లేదా అనే సందేహంకూడ ప్రజానీకంలో ఉన్నది. ప్రజానీకంలోనే గాక, కొద్దిమంది అధికారులలోకూడ అట్టి సందేహం ఉన్నది. అనుభవజ్ఞులు, నిపుణులు చెప్పే అభిప్రాయానికి ఎక్కువ విలువ ఉంటుంది. నేను నిపుణుడను కాను; ఇంజనీరును గాదు. కాబట్టి దీంట్లో నాకు ప్రావీణ్యత లేదు. ప్రజలు, మామూలు అధికారులుచెప్పే అభిప్రాయాల కంటేకూడ శాస్త్రజ్ఞానం కలిగిన నిపుణులు చెప్పే అభిప్రాయాన్ని తీసుకోవలసి ఉంటుంది. ఇంతవరకు జరిగిన విషయము; శ్రీ వెంకట కృష్ణయ్యరుగారు ఇదివరకే చెప్పిన అభిప్రాయాలు అలా ఉండగా, నేను యీ మధ్యన అనుభవజ్ఞులు శ్రీ జి. నరసింహారావుగారితో కూడ చర్చించాను. "**Further** గా పరీక్ష చేయవలసిన అవసరంవుంటే తప్పకుండా చేయించండి, తొందరపడి కార్యక్రమానికి బూనుకొని, ఆ తరువాత వచ్చే దుష్ఫలితాలకు మనం గురి కాకూడదు; **investigation** చేయించండి" అని చెప్పాను. ఈ కార్యక్రమానికి కూడ ఇంజనీర్లు పూనుకున్నారు. శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు కూడ "ఇది మంచిదే; తొందరపడి ఏ కార్యక్రమం కూడ చేయడం మంచిదికాదు" అన్నారు. ఒక్క విషయము తమద్వారా చెప్పగలను. ఉభయ గోదావరిజిల్లాల ప్రతినిధులు ఈ విషయం అనేక సందర్భాలలో ఈ శాసనసభలోనే గాక, కర్నూలు, మద్రాసు శాసన సభలలో ఉన్నప్పుడుకూడ చర్చ చేయడం జరిగింది. 100 సంవత్సరాల క్రితం చోళ్ళో, ఏ సజ్జజొన్నలో పండించుకుని కాలక్షేపముచేసే ప్రజానీకానికి అన్నము పెట్టినది కాటన్ దొరగారు. నేను అనేకసందర్భాలలో యీవిషయం చెప్పాను. కాని, ఇప్పుడు మంత్రిగా చెప్పవలసిన బాధ్యత నా మీద ఉన్నది. ఆ రెండు జిల్లాల ప్రజలుమాత్రమే కాక ఆంధ్ర ప్రజానీకము యావత్తు కూడ జోహార్లు అర్పించవలసి యున్నది. వారు ఆ కార్యక్రమము చేశారు. కనుకనే ప్రజలు ఇంత అన్నము తింటున్నారు. వారు తినడమే కాక, ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నారు. ఆ ప్రజలకోసము ఒక కార్యక్రమము చేస్తే మంచిది. అది వారొక్కరికోసమే కాదు; వారికి ఇతర చోట్లకు కూడా ధాన్యాన్ని పంపించగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయి.

వారికి ముందుగా ఇటువంటి అవకాశం వచ్చింది కనుక, వారు అడిగిన నీరు ఇవ్వడం న్యాయం అవుతుంది. గోదావరినీరు సముద్రంలోకి పోతూవుంటే చూస్తూ ఊరుకుంటున్నాము. 12% నీరు మాత్రమే మనం వాడుకుంటున్నామని నిన్న ఒక గౌ. సభ్యులు అన్నారు. కాని, అదికూడ **correct** కాదు. నాకు తెలిసినదాని ప్రకారం 7% నీటిని మాత్రమే వాడుకొంటున్నాము. అది చాలదు. అందువల్ల **shutters** కట్టి ఎంత నీరు నిల్పడానికి అవకాశంఉంటే అంతనీరు నిలపవలసి యున్నది. ఈ కార్యక్రమం గురించి ఎందుకు ఆలోచించరు; శబరిపై రిజర్వాయరు ఎందుకు కట్టరు, కిన్నెరసానినది విషయం ఎందుకు ఆలోచించరు, ఇప్పూరుడాము ఎందుకు కట్టరు; ఇచ్చంపల్లి విషయం ఎందుకు ఆలోచించరు? అనే ప్రశ్నలు విమర్శలు వస్తున్నాయి.

ఇంతవరకు, గోదావరి నదిమీద కనీసం 7 ప్రాజెక్టులు కట్టడానికి అవకాశం, కట్టవలసిన అవసరంఉన్నదని నాకు తెలిసినది. కాని, డబ్బు కావలసి యున్నది. కాలం విషయంకూడ ఉన్నది. ఎప్పటికి సాధ్యమవుతుందో చూడాలి. సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఏటన్నింటినీ నిర్మించడానికి పూనుకొనేందుకు చేసే యావత్తు కార్యక్రమం తీసుకొని వెంటనే నిర్మించడానికి అవకాశం ఉన్నది. విడిచిపెట్టినా కష్టమే అవుతుంది. గోదావరి ఆనకట్ట **shutters** ను 3 అడుగులనుంచి 6 అడుగులకు పెంచినందువల్ల పోలవరందగ్గర కాని ఇప్పూరు దగ్గరకాని, ఇచ్చంపల్లి దగ్గరకాని ఎక్కడ ప్రాజెక్టుకట్టినా ఉన్న ప్రయోజనం పోతుందనికాని, నష్టం కలుగుతుందనికాని, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేదు. ప్రాజెక్టు ఎప్పుడు కట్టినప్పటికి **shutters** ఎత్తుచేసినందువల్ల ప్రయోజనం ఉంటుంది. కాబట్టి **shutters** ను ఎత్తుచేయడం చాల మంచిదనేవిషయం నేను సుస్పష్టం చేస్తున్నాను. అయితే యీ విషయమై సంపూర్ణంగా అనుభవజ్ఞుల అభిప్రాయం తీసుకున్న తరువాతగాని, ఏమాత్రంకూడ ప్రమాదం లేదని **re-assure** చేసుకున్న తరువాతగాని యీ కార్యక్రమానికి పూనుకోదలచుకోలేదు.

శాసనసభ్యులను ముఖ్యంగా శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారిని ఏ పక్షానికి చెందారనే విషయం అక్కర లేకుండ ఆ రెండు జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులను ప్రజలను ప్రోత్సహించేటట్లు చేయాలని కోరుతున్నాను. అట్లా అయితే, యీ స్కీము తీసుకోడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. దీనికి 2,75,00,000 రూపాయలు కావలసియున్నది. ఈ సొమ్మును ప్రజలను దానంగా ఇవ్వమని అడగడంలేదు; విరాళంగా పట్టుకువచ్చి ఇవ్వమనడంలేదు. అప్పుగా ఇవ్వమని కోరుతున్నాము. ప్రజలు డబ్బు బ్యాంకులలో దాచుకోవడంగాని, లేక వ్యక్తులకు ప్రామిసరీనోటు వ్రాయించి అప్పులు ఇచ్చి, తిరిగి రాక

పోతే కోర్టులకు వెళ్ళడం, బాధపడటం అక్కరలేకుండ credit ఉన్న ప్రభుత్వ మునకు అప్పుగా ఇస్తే బాగుంటుంది ఇందును గురించి ప్రజలను ప్రోత్సహించ మన్నికోరుతున్నాను. నాకెట్టిసందేహము లేదు; ప్రజానీకంపైన నాకు విశ్వాసం ఉన్నది. కొంచె మెంచుమించుగా 3 కోట్ల రూపాయలు అప్పులుగా వచ్చేటట్లు చూడవలసి యున్నది. ముఖ్యమంత్రిగారి అనుమతితో, Cabinet యొక్క ఆమో దంతో తగు నిర్ణయం తీసుకుంటానని నేను తెలియ జేస్తున్నాను.

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) · On a point of Order, Sir. రైతులు అప్పులుగా ఇవ్వాలని మంత్రిగారు అంటున్నారు. ఈ scheme ను take-up చేసి betterment levy అంటే అది scheme పూర్తి అయిన తరు వాత గాని రైతులనుంచి collect చేయడానికి వీలులేదు. కాన్‌స్టిట్యూషన్ లోని Article 293 ప్రకారము ఒక specific purpose కోసం మాత్రమే ప్రభుత్వము loan float చేస్తుంది. ముందుగా రైతులు తమంతట తామే అప్పులుగా ఇవ్వాలంటే అది రైతులకు సాధ్యమయ్యే పనికాదు. కనుపూరు కాలవ విషయంలోను, గుంటూరు, పెదనందిపాడు హైలెవెల్ కెనాల్ విష యములోనూ యీ విధంగా జరుగుతున్నది. Planning and Development Committee కూడా ఈ విషయమై తీర్మానాలుచేసి ప్రభుత్వానికి పంపిం చింది. కాబట్టి మంత్రిగారు యీ విషయము వివరిస్తారా ?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : నేను చెప్పిన విషయాలను కోటయ్య గారు బహుశా ఇతర కార్యక్రమాలలో ఉండి వినలేదేమో అనుకుంటాను. మరేమీ కాదు; వారిని కంట్రిబ్యూషన్ ఇవ్వాలని అడగడంలేదు. వారి భూము లకు ప్రయోజనం వచ్చినతరువాతనే బెటర్మెంట్ లెవీ ఉంటుందనే మాట వాస్తవమే. అందులో ఏమీ సందేహంలేదు. శాసనసభ్యులు కొన్ని సంవత్స రాలుగా చేస్తున్న assurances ఏవైతే వున్నాయో వాటిప్రకారం ప్రజా నీకం మేము అప్పుగా ఇవ్వదలచుకున్నాము; అప్పుగా ఇస్తాము అనేమాట అంటున్నారు. దానిని నేను పునశ్చరణ చేస్తున్నానేతప్ప ప్రత్యేకంగా కంట్రి బ్యూషన్ క్వశ్చన్ ఏమీకాదు. అప్పుగా ఇస్తే ఆ అప్పును రూపాయి అణా పైసలతో సహా వడ్డీలతో సహా తీర్చుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బెట ర్మెంట్ లెవీకిని దానికి confuse చేయవద్దని కోరుతున్నాను. ఆవిధమైన కార్యక్రమంలోనే ఉన్నాము తప్ప మరొకదానిలో లేము, సత్యనారాయణ మూర్తిగారు మాట్లాడుతూ నరసాపురం తాలూకాలో రెండవపంటకు నీరు ఇచ్చే సందర్భంలో...

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : దక్షిణ దేశంలో మణిముత్తార్ ప్రాజెక్టుకు ఒక కోటిరూపాయలు ప్రజలు ముందుగానే ఇచ్చారు. ఆ ప్రకారం ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : మణిముత్తార్ ప్రాజెక్టు సంగతి గౌరవ సభ్యులు రామకృష్ణరాజుగారు తెచ్చారు. కొంచెం ఇంచుమించు అదే విషయాన్ని కేబినెట్‌లో చర్చ చేశాము. ఆ అనుభవం తీసుకుంటాము. అది ఏ పద్ధతిలో చేశారో అదే పద్ధతిని అనుసరించాలని అనుకుంటున్నాము. దానిపై **legal difficulties** ఏమి ఉన్నాయో బ్యాంకుద్వారా అప్పు తీసుకోవాలా...

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : ఆ కాబినెట్ సీక్రెట్ రామకృష్ణరాజుగారికి ఎట్లా తెలిసింది ?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : వారి కాబినెట్‌లలో వుండే సీక్రెట్లు మా కాబినెట్‌లలో వుండవు. ప్రజాస్వామికానికి చెందిన కాబినెట్‌లు కావడంవల్ల.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : మేము ఏదైనా అంటే వారికి ఎట్లా తెలిసింది, చాలా రహస్యమే అని మంత్రులు అంటూ వుంటారు.

(అటవీ, పశు సంవర్ధకశాఖామంత్రి) శ్రీ ఎం. పల్లంరాజు : కాబినెట్ డెసిషన్ కాదు. చెన్నపట్టణం ప్రభుత్వంలో జరిగిన విషయం రామకృష్ణరాజుగారు తెలియజేసారు. మా డెసిషన్ వారికి తెలియలేదు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : కాబినెట్ సీక్రెటు అంటే టెక్నికల్ సంబంధమైనవి, సెంటరుతో జరిగిన కరస్పాన్‌డెన్సు అటువంటి సందర్భాలలో సీక్రెసీ ఉండవచ్చును. కాని ప్రజాస్వామ్యంలో కాబినెట్ నిర్ణయం చేసింది అంటే అదేమీ ఇంట్లోవుండే రహస్యము మాదిరిగా ఉండదు. సుస్పష్టంగా కాబినెట్ ఈ డెసిషన్ తీసుకున్నదనే విషయం మేము ప్రెస్సుకే **release** చేస్తాము, దానిలో ఏమాత్రం సందేహంలేదు. నేను మరల **qoute** చేస్తున్నాను. కాబినెట్‌లో దీనిని చర్చించాము. చర్చించామని స్వపక్షసభ్యులకే కాకుండా ప్రతిపక్ష సభ్యులకు కూడా చెబుతున్నాను. ఇందులో ఏమాత్రం రహస్యం లేదు, ఉండనవసరం లేదని పునరుద్ఘాటన చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మణిముత్తార్ ప్రాజెక్టు కాన్‌స్టిట్యూషన్ రాకపూర్వం జరిగింది. తరువాత ఈ సమస్య వచ్చింది. అప్పు ఇవ్వడానికి వీలులేదు. కంట్రిబ్యూషన్ ఇవ్వాలని అన్నారు. అప్పు వసూలు చేయడానికి రాజ్యాంగం అడ్డం వస్తోంది.

**శ్రీ ఎ. సత్యనారాయణరాజు :** అందుకే నేను మాట్లాడిన ప్రతి మాటను శ్రద్ధగా వినాలని గౌరవసభ్యులను కోరుతున్నాను. నేను చెప్పాను ఆ విషయం. లీగల్ డిపార్టుమెంటును పరిశీలన చేయమన్నాను. చేయమనడమే కాదు—ఇంకా చెబుతున్నాను; వాక్యం పూర్తికాలేదు. అంతలోనికే సభ్యులు లేచారు. ప్రత్యేకంగా ఒక బాంకు దగ్గర అప్పుపెట్టి ఆ బాంకు ఎప్పటికప్పుడు మాకు డబ్బుఇస్తే ఆ విధంగా ఖర్చుపెడుతూ ఖాతా పెట్టడమా, లేకపోతే నేరుగా మనం వసూలు చేయడానికి హక్కు ఉన్నదా, ఏదైనా ఒక ఏజెన్సీ పెడదామా, అధికారులచేత ఒక కమిటీ వేసి చేయిద్దామా, లేకపోతే అనధికారులచేత చేయిద్దామా, ఏమి చేయడం సాధ్యం అవుతుంది, **legal impiications** ఏమిటి అనే విషయాన్ని పరిశీలన చేయమన్నాము, అది పరిశీలనలో ఉంది అని చెబుతున్నాను.

వాక్యము పూర్తికాకముందే దానిపై ప్రశ్నలు వచ్చాయి. కనుక దానికోసమై ఏమీ ఇబ్బందిలేదు. ఏమి నిర్ణయాన్ని చేసుకున్నప్పటికి చట్టాన్ని అనుసరించి ప్రజాస్వామికానికి భంగం లేకుండానే కానిస్టిట్యూషన్‌కు విరుద్ధం కాకుండా ఉండే పద్ధతులలోనే చేస్తాము. ప్రజలయొక్క శ్రేయస్సు కోసం అవసరమైన మార్పులుచేసి తగు చర్యలు తీసుకుంటాముకాని చట్టాన్ని పట్టుకుని ఆచట్టం అడ్డంగా ఉందికనుక ప్రజాహిత కార్యక్రమం సాగకూడదనే మితవాద ధోరణిలో పోవాలని మంత్రివర్గం అనుకోవడంలేదు. నరసాపురం తాలూకా సంగతి చెప్పారు అద్దేపల్లి సత్యంగారు, రెండవ పంటను నిర్ణయించే సందర్భంలో లోకలైజేషను వారు సరిగా చేయలేదని ప్రస్తుతం ఉన్న సిబ్బందిని రద్దుచేయక పూర్వమే లోపాలను సర్దుబాటు చేయాలని వారు చెప్పారు. ఈ విషయమై కొన్ని సూత్రాలు అవలంబింపబడవలెనని ఇదివరకే నిర్ణయించడం జరిగింది. తదనుగుణ్యంగానే లోకలైజేషన్ సిబ్బంది పనిచేస్తున్నారని మేము భావిస్తున్నాము. కాదంటే కావలసిన వివరాలు నాకు ఇవ్వవచ్చును. ఈ సందర్భంలో గౌరవ సభ్యులు ఒక డిప్యుటేషన్‌ను నావద్దకు తీసుకువచ్చారు. వారికి తగు సమాధానం ఇచ్చి దాని విషయమై పునరాలోచన అవసరమైతే చేస్తానని, చెప్పాను. ఏయే సూత్రాలు అక్కడ నిర్ణయం చేసుకున్నారో ఆ సూత్రాలకు భిన్నంగా జరిగితే ఆ భిన్నంగా జరిగిన దానిని సరిచేయడానికి మాకు ఎట్టి అభ్యంతరమూలేదు. కాని ఆ సూత్రాల ప్రకారమే జరిగి నరసాపురం తాలూకాకు ప్రత్యేకంగా అన్యాయం జరిగిందంటే ఈఅన్యాయం ఏమిటో పరిశీలించాలని స్పెషల్ ఛీఫ్ ఇంజనీరుగారి వద్దకు డిప్యుటేషన్ వారిని పంపినాను. వారు చెప్పిన విషయాలను స్పెషల్ ఛీఫ్ ఇంజనీరు గారికి తెలియజేసాను. లోపాలుంటే సర్దడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని న్యాయం జరగ

దానికి కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. జిల్లాలలో మంచినీటి సౌకర్యాలు కలుగచేయవలసిన అవసరం గురించి మరొకసారి చెప్పారు. దాని విషయమై ఎమ్. ఆర్. అప్పారావుగారు మాట్లాడిన విషయానికి సమాధానం చెప్పాను కనుక సత్యనారాయణమూర్తి గారికి మరల సమాధానం చెప్పి మీ సమయాన్ని పాడుచేయడం నాకు ఇష్టంలేదు. ఆనెం సంజీవరెడ్డిగారు సోమశిల ప్రాజెక్టును త్వరలో మంత్రిగారే చేపట్టాలనే కోరికను వారు చెప్పారు. ఈ పథకం గురించి ప్రభుత్వం అత్యధిక శ్రద్ధ తీసుకుంటోందని తెలుపడానికి సంతోషిస్తున్నాను. దీనికి 10 కోట్ల 36 లక్షల రూపాయిల అంచనా ఉంది. దీనిని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం వారికి పంపగా వారు కొన్ని వివరాలు అడిగారు. వారితో ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నవి. ఇది మునాయిదా మూడవ ప్రణాళికలో వరదనివారణ మరియు నీటిపారుదల పథకం క్రింద చేర్చబడింది. నెల్లూరి కాలువను remodelling చేయాలనే విషయం వారు చెప్పారు. జిల్లా కలెక్టరునుంచి ఆర్థికపరిపాలన విషయాన్ని గురించి రిపోర్టు నిరీక్షించబడుతోంది. అదిరాగానే information ఇవ్వగలను. అనంతసాగరం రిమోడల్ చేయాలని చెప్పారు. ఇటీవల అనగా 7-3-60 తేదీన దానివిషయమై సగ్రహంగా దర్యాప్తు చేయడానికి ఆదేశించినాను. బుగ్గేరునుండి ఆత్మకూరుకు సప్లయి చానెలు చెరువు క్రింద ఆయకట్టు అంతా సాగులో ఉన్నందున సప్లయి కాలువ వెడల్పుచేయ నవసరం లేదని ఎస్. ఇ. గారు రిపోర్టు చేశారు. ఇటీవలనే ఛీఫ్ ఇంజనీర్ గారిని స్వయంగా వెళ్ళి దానివిషయమై సమగ్రంగా రిపోర్టు పంపవలసిందిగా కోరినాము. దీని సందర్భంగానే గౌరవసభ్యులు, నేను, నా సహచరుడు ఎ. సి. సుబ్బారెడ్డిగారు అందరమూ కలసి ఆలోచించాము. వెంటనే స్వయంగా వెళ్ళి దీనిపై రిపోర్టు ఇవ్వవలసిందని చీఫ్ ఇంజనీర్ గారిని కోరడం కూడా జరిగింది. స్వతంత్రపక్షానికి చెందిన నాయకులు కొండయ్య చౌదరిగారు మాట్లాడారు. నాగార్జున సాగరం మొదటిదశ, రెండవదశ గురించి సెంట్రల్ గవర్నమెంటు, రాష్ట్రప్రభుత్వం విరుద్ధమైన ప్రకటనలు చేసి ప్రజలను నిస్పృహపరుస్తున్నారని కుడికాలువ టనల్‌ను ఇప్పుడే రెండవదశకు సరిపోయేటంత నీరు పోవుటకు వీలుగా త్రవ్వలేదని నేరారోపణ చేశారు. ఈ విషయమై గౌరవసభ్యులు యల్లమందారెడ్డిగారికి నేను ఇచ్చిన సమాధానము గుర్తుచేస్తున్నాను. సమయాభావం చేత వివరాలలోనికి పోవడంలేదు. అయితే ఒక్కమాట మాత్రము చెప్పగలను. విరుద్ధమైన ప్రకటనలుగా పైకి ఒకవేళ కనిపించి వుంటే కనిపించి వుండవచ్చునేమో, కాని అవి విరుద్ధమైన ప్రకటనలు కావు. రెండవదశ, మొదటిదశ అనేమాట మొదటినుంచి ఉన్నదే. మొదటిదశకు మాత్రమే శాన్‌క్షన్ వచ్చింది. రెండవదశకు ఇప్పటికి శాన్‌క్షన్ రాలేదు. రాలేదు కనుకనే వచ్చితీరాలని చెప్పడానికి మాకు కారణమైనది. వచ్చివుంటే ఆ ప్రకటన చేయ

వలసిన అవసరములేదు, వచ్చితీరాలి. ఒకేదశగా దీనిని భావించాలి. కొంత దూరం మాత్రమే అన్నం పెట్టి తరువాత అవకాశం వున్నవారినందరిని విడిచి పెట్టడం న్యాయంకాదు. నెల్లూరు వరకు ఇదిపోవాలని నేను ప్రకటనచేశాను. గౌరవసభ్యులు బహుశా నాగార్జునసాగర్ టనల్ blast చేసినపుడు అక్కడి నేను చేసిన ప్రారంభోపన్యాసం మాత్రమే వారి దృష్టిలో పెట్టుకుంటున్నారని అనుకుంటాను. విరుద్ధ ప్రకటన ఏమీకాదు. అక్కడ ఏదయితే లాభం జరుగు తుందని అనుకుంటున్నామో, దానిని ఎప్పుడో రెండవదశ క్రిందకు పెట్టి పది సంవత్సరాలవరకో ఇరవై సంవత్సరాలవరకో తీసుకుపోవడం న్యాయం కాదని మన అభిప్రాయం, అన్నిపజాల అభిప్రాయం, ఆంధ్రదేశం అభిప్రాయం కనుక ఆ అభిప్రాయాన్నే నేను ప్రకటించాను. ఆ ప్రకటనకు వారి ప్రకటనకు విరుద్ధం లేదు. ఇపుడు లేకుండా ఉన్నదానిని కావాలని కోరడం సంభవించింది, పరస్పర విరుద్ధమైన ప్రకటనలు కావని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. కుడికాలవ టనల్ విషయం ఇప్పుడే రెండవదశకు సరిపోయేటంత నీరు పోవడానికి వీలుగా త్రవ్వడంలేదని చెప్పారు. అదికూడా వాస్తవమే. వారు చెప్పిన విషయంతో ఏకీభవిస్తూ, నేను మరొక విషయం ఏమి చెబుతున్నానంటే—ఆ టనల్‌ను ఇపుడే త్రవ్వడంకోసం పూనుకుంటే ఎంతో డబ్బు ఖర్చు తగ్గిఉండేది. ఈ టనల్ అయి పోయిన తరువాత నీరు ప్రవహించడం ప్రారంభించిన తరువాత అపుడు రెండవ టనల్ త్రవ్వడం మొదలుపెడితే దానికై ఈరోజు అయ్యే డబ్బుకంటె రెండు రెట్లు డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుందనేభావం ఉంది ఇంజనీర్లకు. నేను దానితో ఏకీభవిస్తున్నాను. నేను నిపుణుణ్ణి కాకపోయినా వెంటనే దానికికూడా శాంక్షన్ ఇవ్వాలని ఇదివరకే ఇంజనీర్లు పోరాడారు. మన ప్రభుత్వంకూడా దానికై కృషిచేసారు. అందులో మనం ఇంకా జయప్రదం కాలేము. మరల దానికై ప్రయత్నం చేద్దామనే ఉద్దేశంతో ఉన్నాం. ఆ ప్రయత్నానికి మీ అందరి బలం ఉండడం నాకు సంతోషకరమైన విషయం. రాళ్ళపాడు ప్రాజెక్టులో ఎడమకాలువకు తూమం ఏర్పాటుచేసారు. కాని నీరు వదలలేదనే విషయం చెప్పారు కొండయ్యగారే. రాళ్ళపాడు ప్రాజెక్టులో ఎడమకాలువకు నీళ్ళు వదులుట విషయంలో కనీసం నాలుగుసీజన్లు చూస్తేనేకాని రిజర్వాయరు ఎట్లా పనిచేసేది తెలియడం కష్టం ; తరువాత నీరు ఉందని నిర్ధారణ అయి నపుడు తప్పకుండా ఎడమకాలువ నీరు వదలడానికి అభ్యంతరం ఉండదని మనవి చేస్తున్నాను. తుమ్మలేరు ఆనకట్ట స్కీమునకు సప్లయి కాలువ త్రవ్వబడి నప్పటికి ఇంకా పూర్తిచేయలేదని అన్నారు. కందుకూరు తాలూకాలోని పోకూరు చెరువుకు నీరు మళ్ళించు సందర్భంలో తుమ్మలేరు ఆనకట్ట నిర్మాణం విషయం ఆలోచించబడింది.

దిగువనున్న మాచవరం చెరువుకు ఆనకట్ట నిర్మాణంవలన టుమ్మలేరునుండి నీటిసరఫరా తక్కువ అవుతుంది. కాబట్టి ఈ పథకం చేయడానికి వీలులేదని నిర్ణయించబడినది. మోపాడు రిజర్వాయరులోనికి నీరువచ్చుట లేదు కాబట్టి నీరెళ్ళ వాగులోని నీరు మళ్ళించిన రైతుల విరాళం ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నారని చెప్పినారు. దానికి సంతోషం. నీరెళ్ళ వాగుమీద మంజూరైన పథకములు చాల ఉన్నాయి. ఏటి అన్నిటికి నీరు చాలుతుందో లేదో తెలుసుకున్న తరువాత మోపాడురిజర్వాయరుకు మళ్ళించడానికి వీలుంటుందో లేదో చూడవలసిఉంది. అది చూసినతరువాత వెంటనే దాని ఫలితాలనుబట్టి ప్రజలు ఇస్తారని శ్రీ కొండయ్యచౌదరిగారు చెప్పిన సహాయాన్ని కూడా తీసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఎట్టి అభ్యంతరము లేదు. శ్రీ సన్యాసినాయుడుగారు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో తెగిపోయిన చెరువుల మరమ్మత్తు గురించి చెప్పారు. ఈ రెండు జిల్లాలలో మాజీ జమీందారీ చెరువులు 5231 చాల చెడుస్థితిలో ఉన్నమాట వాస్తవం. వంతులవారీ వీటికి మొదటిమరమ్మత్తులు మాత్రం ధనం లభ్యాన్నిబట్టి చేయబడుతుంది. అన్ని చెరువుల మొదటి మరమ్మత్తులు 1960 జూన్ లోగా పూర్తి చేయడానికి ప్రయత్నాలు చురుకుగా జరుగుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. చంపావతినదిమీద పథకం సంగతి చెప్పారు. స్పెషల్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుగారు చంపావతి నదికి పరిపల్లి దగ్గర ఆనకట్ట విషయమై సుమారు 15,64,375 రూపాయలు అంచనా తయారుచేసి పంపడము జరిగింది. రివిన్యూబోర్డు అభిప్రాయమునకు పంపబడినది. దానికోసము నిరీక్షిస్తున్నాము. గండికోండ ప్రాజెక్టు ఎందుకు చేపట్టలేదని విమర్శ చేసినారు. ప్రప్రథమములో గోస్తని నదిమీద రిజర్వాయరు ధర్మవరం-తాటిపూడి దగ్గర నిర్మించుటకై రెండు స్థలాలలో పరిశోధన జరిగింది. క్రొత్త ఆయకట్టు దీని క్రింద సాగుకు రాలేదని తేలినది. అందువలన దీనివిషయమై తరువాత ఏమీ ఆలోచన లేకుండా పోయినమాట వాస్తవం. అవసరమైన విషయము వేరే సూచనలు వస్తే దానిపైన వారు ఇంకొకసారి పరిశీలన చేయవలసినదని చెబుతాను. పరసనందివాడ దగ్గర నాగావళిమీద రెగ్యులేటరు నిర్మించే విషయమై పరిశోధన జరిగి ప్లాను, అంచనాలు తయారు చేయబడి. వాల్తేరు సూపరింటెండింగు ఇంజనీరుగారి పరిశీలనలో ఉన్నది. దీని విషయమై త్వరలో తగుచర్యలు తీసుకుంటా మనుకుంటున్నాను. శ్రీ రంగారెడ్డిగారు (నిజామాబాదు జిల్లా) అధికారులు ప్రాజెక్టు క్రింద ఆయకట్టు నిర్ణయించడములోను పంటలు నిర్ణయించడములోను సరిగా నిర్ణయించడంలేదని చెప్పారు. ఈ విషయాలు మంత్రుల సమక్షములో 18-1-50న జరిగిన పి. డబ్ల్యు. డి., రివిన్యూ శాఖల సంయుక్త సమావేశములో మొట్టమొదట నిర్ణయించిన ఆయకట్టు పరి

మాణం పునః పరిశీలించడం జరిగింది. ఉదాహరణకు 1,25,000 ఎకరములకు ఆబీ. తాబీ 30 వేల ఎకరములుగను, చెరకు పంటకు 20 వేల ఎకరములు పునర్నిర్ణయించడము జరిగింది. ఈ విధముగా నిర్ణయించబడిన ఆయకట్టు 1956 సంవత్సరానికి సాగులోనికి తీసుకురాబడినది. సాగుచేయవలసిన భూమి అంతయు సాగుచేయబడిన తరువాత అదనపు సాగులోనికి తెచ్చుట ఆపివేయ బడినది. ఇంకా 30 వేల ఎకరములు అదనముగా సాగుచేయుటకై కాలువ పునర్నిర్మాణమునకై 1,21,80,000 రూపాయలకు ఒక అంచనా తయారు చేయబడినది. ఇవి ప్రభుత్వముయొక్క పరిశీలనలో వున్నాయి. పోచంపాడు ప్రాజెక్టు తీసుకొనే లోవున ముంపు భూములను అభివృద్ధి చేసే పథకము ఏమీ తీసుకొనక పోవుటచేత రైతులు నిరాశగా ఉన్నారని చెప్పారు. మధ్యతరగతి పోచంపాడు ప్రాజెక్టు క్రింద, సమగ్ర పోచంపాడు ప్రాజెక్టు క్రింద ఏఏ గ్రామములు మునిగిపోతాయో వివరములు సేకరించి ప్లానింగు డిపార్టుమెంటు వారికి తెలియజేయడం జరిగింది. ప్రస్తుతము **approach roads, camp buildings** నిర్మాణము మొదలగు ప్రాథమిక చర్యలు మాత్రము తీసుకొన బడ్డాయి. శ్రీ రంగారెడ్డిగారి డిపార్టుమెంటుయొక్క రిప్లయిలేదు. శ్రీ రంగారెడ్డిగారు స్వయంగా చెప్పారు. ఎప్పుడో రెండవదశలో సమగ్రమైన పోచంపాడు ప్రాజెక్టు వచ్చినప్పుడు ఏమి జరుగుతుందో అనుకుని ఇవ్వాళనుండి 50 గ్రామాలకు అక్కడ ఏవిధమైన అభివృద్ధి చేయకుండా ప్లానింగుకు సంబంధించి డెవలెప్ మెంటుకు సంబంధించి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలేదు అన్నారు. దానిపైన ఒక నిషేధంకూడా ఉందన్నారు. ఆ నిషేధం తొలగించవలసినదని శాసనసభ్యులు చాలమంది నాదగ్గర చెప్పడం సంభవించినది. దానిపైన పరిశీలనచేయమంటాను. ఎప్పుడో రాబోయేదానికోసం అభివృద్ధి లేకుండా ఎందుకు ఉంచాలో—రెండు స్కీములు పూర్తిఅయి వచ్చేటప్పటికి 15 సం. లు అవుతుందో 20 సం. లు అవుతుందో చెప్పలేము—ఆ వచ్చేదానికోసం యీనాడే అభివృద్ధిని ఆపకుండా ఉంచడానికి ఏమి ఆటంకాలు ఉన్నవో కనుక్కుంటాను. కనుక్కోడము మాత్రమే కాకుండా నిబంధనలను సడలించడానికి ఏమాత్రం ఏలున్నప్పటికి సడలించుటకు అభ్యంతరము ఉండదని మనవిచేస్తున్నాను. తరువాత ప్రతిపక్షానికి చెందిన శ్రీ విశ్వేశ్వరరావుగారు బుడమేరురిజర్వాయరు గురించి చెప్పారు. డైవర్షను కాలవ విషయమై సమాధానంచెప్పాను. మనుక వారికి చెప్పనక్కరలేదు. తమ్మిలేరురిజర్వాయరు గురించి చెప్పారు. తమ్మిలేరు రిజర్వాయరు విషయమై ప్రభుత్వము ఆలోచిస్తుంది. కొందరు ఈ పథకానికి నీటిపారుదల వేరుగా తీసుకోమన్నారు. ఈ ఉదయం ప్రశ్నలసమయంలో ఒక ప్రశ్నకు సమాధానంచెప్పాను. శ్రీమతి అమ్మన్న రాజాగారు వేసిన ఉపప్రశ్నకు సమాధానంగా వివరాలు చెప్పాను. బుడమేరు కట్టలు నందిగామనుండి కవులూరు దగ్గరడైవర్షన్ వరకు నిర్మించవలసిందని

చెప్పారు. బుడమేరు ప్రక్కన మెట్టభూములలో వరదలు వేసే ఒండ్రునలన అటువంటి భూములకు లాభమెకాని నష్టంమాత్రం కొద్దిలా చెప్పారు మునుపుకూడా ఏలూరునుంచి కట్టలు వేయదలచి ఉన్నప్పుడు రైతులు ఏమాత్రము ఇష్టపడలేదు. బుడమేరు డైవర్షన్ కాలువవల్ల కలిగే ఫలితాలు కొంతకాలం చూసిన తరువాత యీ కార్యక్రమం తలపెట్టబడుతుంది, దానికి సందేహంలేదు. శ్రీ కె రామచంద్రా రెడ్డిగారు మాటలాడినారు. నల్లగొండ జిల్లాలో అనేక గండ్లుపడి చెఱువులు మఱమ్మత్తులేక ఉన్నాయనీ తరువాత మూసీనది నీటిని సద్వినియోగపరచుటకై ప్రస్తుతం ఉన్న ఆనకట్ట ఎత్తుగా పెంచి కట్టవలసినదని సూచించారు. చిన్నప్రాజెక్టు తీసుకోవడంలో జాప్యానికి కారణాలు తెలియకుండా ఉన్నాయని చెప్పారు. భువనగిరి తాలూకాలో గుండ్లకమ్మ చెఱువు గురించి చెప్పారు. ఈ పథకం పని ఇదివరకే ప్రారంభించకం, సగంలోనే ఆపివేయడం సంభవించినది. తదుపరి మిగతా పనిలో మార్పులు అవసరమగుటచేత, అడిగిన మొత్తం చాలకపోవడంచేత తిరిగి అంచనా వేయబడి ప్రభుత్వమునకు పంపబడి పరిశీలనలో ఉంది. త్వరగా యీ విషయంలో ఒకనిర్ణయం జరుగుతుంది. రామన్నపేట తాలూకా మదనపల్లి ఊర చెఱువువిషయం చెప్పినారు. ఈ చెఱువును యథాస్థితికి తెచ్చే విషయం M. I. P Superintending Engineer వారిచేత తయారుచేయబడిన అంచనాలు సాంకేతికంగా పరిశీలించబడి క్రొత్త అంచనాలుతయారు చేయడంకూడ జరిగింది. రైతులు మూసీనదిపై భీమలింగం ఆనకట్టను దాని తాలూకు కాలువలను మరమ్మత్తు చేయాలని కోరారు. ఈ విషయమై సర్వే పూర్తికాలేదు. ఇంతవరకు జరిగిన దర్యాప్తు ప్రకారం ఆనకట్టకుమాత్రం మరతలుపులు బిగించిన సరిపోవునని తేలినది ఇక ఆనకట్టవద్ద లభ్యము కాగల జలపరిమాణవ. నిర్ణయించి ఆయకట్టు పెంచు విషయము పరిశీలించవలసి ఉన్నది. నల్లగొండ జిల్లాలో గండిపడ్డ చెఱువుల విషయం ప్రసంగించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో 13,990 ఎకరములు ఆయకట్టు గల 263 గండిపడ్డ చెఱువులను మరమ్మత్తుచేయ సంకల్పించబడింది. ఇప్పటివరకు 18·42 లక్షల రూపాయల ఖర్చుతో 237 చెఱువులకు మరమ్మత్తుల పనులు మంజూరు చేయబడి పనులు ప్రారంభించబడ్డాయి. శ్రీమతి శాంతాభాయిగారు రైతులు చందా ఇచ్చుటకు యిష్టపడినందున దుర్వాసుల చెఱువు మఱమ్మత్తు చేయవలసిందిగా ఒక కోరిక చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో చిక్కరాయని చెఱువు మఱమ్మత్తుల విషయంలో ఇంతవరకు విజ్ఞాపనే మా దగ్గరకు రాలేదు.

**శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి-జనరల్)**: దాని పేరు చుక్కరాయని చెఱువు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ఫరవాలేదు, దీనిపైన విజ్ఞాపన వచ్చిందని చెప్పినారు. వ్రాతపూర్వకమైన విజ్ఞాపన రాలేదు ఆవేదనతో గౌరవనీయులైన శాసనసభ్యులు చెప్పి ఉండవచ్చు. వారు చెప్పిన దానిని గురించి పరిశీలించారనుకుంటాను. పరిశీలనకు ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. దిండి ప్రాజెక్టులో ఇరిగేషను వసతుల కొరకు తూములు పెట్టించవలసినదిగా పలుమార్లు విజ్ఞప్తి చేసినను ఇంతవరకు పెట్టలేదని చెప్పినారు. దిండిప్రాజెక్టు నిర్మాణం సందర్భమున రిజర్వాయరుకు ఒకవైపు నుంచి, ఆనకట్ట నుంచి ప్రవహించే feeder కుడివైపున 183 ఎకరముల భూమి సాగులో ఉన్నది. మామూలుగా ఇరిగేషను కాలువలు రెండువైపుల నిర్మించబడును. కాని ప్రస్తుత కార్యక్రమంలో యీ క్రింది కారణాలవల్ల రెండోవైపున జరుగలేదు. కుడివైపు కాలువ సాగుబడి ఎడమువైపు కాలువ సాగుబడికంటె తక్కువగా ఉండుటచేత సాగుబడి ఎడమవైపుననే సూచన చేయబడెను. కుడివైపు కాలువ త్రవ్వించినట్లయితే రెండు కలుగుల నుండి పారుపోర్లు కాలువలను దాటవలసి ఉంటుంది. పోర్లు కాలువలను దాటుట అధికఖర్చు శ్రమతోకూడిన పనిగా తోస్తున్నది పై కారణంవల్ల ఎడమవైపున మాత్రం త్రవ్వడం జరిగింది. రెండవ విషయం కూడ ఆలోచిస్తాం.

కలవకుర్తి చెరువుకు ప్రతి సంవత్సరము గండిపడుతోందని, దాని శాశ్వత నివారణకు తగుచర్య తీసుకోలేదని చెప్పారు. ప్రతి సంవత్సరము కలవకుర్తి చెరువుకు గడింపడినట్లు రిపోర్టులేదు గత 5 సంవత్సరాల్లోను, ఒక పర్యాయముకంటె ఎక్కువ లేదనుకొంటాను. గౌరవసభ్యులు information ఇచ్చిన తీసుకొంటాను. అప్పర్ పెన్నారు పూర్తిఅయినా కూడ భూములకు ఒక ఏడాదిమాత్రమే నీరు ఇచ్చి తరువాత నిలిపివేయడము జరిగిందని, అట్లా కాకుండా సక్రమముగా supply చేయవలసిన అవసరముందని పప్పూరి రామాచార్యులుగారు మనవిచేశారు. 1958-59 లో నీరు సప్లయి చేయడము జరిగింది. 1959-60 లో చేస్తున్నాము. 1959 లో 657 ఎకరాలు సాగుకాగా ఈ సంవత్సరములో అనగా 1959-60 లో అప్పర్ పెన్నారు క్రింద 1167 ఎకరాలు సాగుచేయబడింది. కుడిప్రక్కన పిల్లకాల్వలు, ఫీల్డు ఛానల్సు ఇత్యాదిపనులు అయినవి. ఎడమ ప్రక్కనకూడ కొంతవరకు అయింది. మిగతా కార్యక్రమముకూడ మంచి అభివృద్ధిలోనే జరుగుతోంది అనే information మాకు వచ్చింది. అనంతపూరు జిల్లాలోని కళ్యాణదుర్గము, రాయదుర్గము తాలూకాల్లో పురాతనమైన, పెద్దచెరువు లున్నాయని వాటి నీటివనరులు ప్రస్తుతము చాలినంతగాలేవని, మన ప్రభుత్వము మైసూరు ప్రభుత్వముతో సంప్రతించి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగాను చెప్పారు.

మైసూరు స్టేటుయొక్క సరిహద్దులకు దగ్గరగావున్న చెరువుల పరిస్థితి విపులముగా పరిశీలించ బడుతున్నది. ఆ చెరువులకు మూలాధారములైన వనరులలో ముఖ్యమైనవాటికి **Water guages** పెట్టదలిచాము. సాంకేతిక పరిశీలన పూర్తిఅయిన తరువాత తగు నిర్ణయాలు చేస్తామని సభ్యులకు మనవి చేసుకొంటున్నాను. గోదావరిజిల్లాలలో మురుగునీటి పారుదల సౌకర్యాలు చేయాలని, రెండవ పంటకాలములో చానల్సును మూసివేసి మరమ్మత్తు చేయాలనే విషయాలను గురించి ప్రసంగించారు. మురుగునీటి పారుదల సౌకర్యాలు కలుగచేయు నిమిత్తమై పథకాలను తయారుచేయుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ప్రభుత్వముయొక్క ఆలోచనలో వుంది. రెండవపంట కాలములో ఛానల్సును మూసివేసి మరమ్మతు చేయాలని చాలాగట్టి ఆవేదనతో చెప్పారు. రెండవ పంటకు నీరు ఇవ్వకుండా ఆ కాల్వలను మూసివేసి చేయడం ఎంత అసాధ్యమవుతుందో చాలామంచె సభ్యులకు అనుభవం వుండివుండాలి. సంవత్సరములో కొద్దిరోజులయినా కాల్వలను త్రవ్వడానికి అవకాశము ఇవ్వమంటే రైతాంగము ఎప్పుడూ ఒప్పుకోరు. ఏ విధముగకూడ రెండు కాల్వలను కట్టడానికి వారు అంగీకరించలేదు. తిరస్కరించారు. దానిపైన కొట్లాటలు జరగడం సంభవించింది. రైతాంగానికి నీరు అక్కరలేనప్పుడు త్రవ్వడానికి ప్రయత్నము చేస్తున్నామేతప్ప కాల్వలను మూసివేసి మరమ్మత్తు చేయాలని ఎంత ప్రయత్నము చేసినా సాగడములేదు. నరసింహామూర్తిగారి లాంటి ప్రతిభావంతులైన శాసనసభ్యులు "మాకు నీరుఅక్కరలేదు. మేము ఒకపంట మానుకొంటాము. మీ కార్యక్రమానికి పూనుకోండి" అని చెప్పించగలిగితే దానికి **first priority** ఇచ్చి కాల్వల మరమ్మత్తుకు పూనుకొంటామని మనవి చేస్తున్నాను.

**శ్రీ జి. నరసింహామూర్తి :** అధ్యక్షా, రైతులు ఆవిధముగా ముందుకు వచ్చి ఆమోదించరు కనుకనే రైతుల శ్రేయస్సునుకోరి ఇంజనీరు కాల్వలు త్రవ్వడం కోసము పూనుకోవాలి. ఆ అవకాశాన్ని, వచ్చే **localisation G. O.** లో అయినా పెట్టినప్పుడే కాల్వలు బాగుపడతాయి.

**శ్రీ ఎ. సత్యనారాయణరాజా :** బలవంతాన చేయడము సాధ్యముకాదు. ఎక్కువపంట పండించాలనుకొనే సమయములో బలవంతమైన, నిర్బంధమైన విధానము అవలంబించ వలసిన అవసరము ఇప్పుడప్పుడే కలగదు. ఆ కలగవలసిన పరిస్థితులువస్తే ప్రభుత్వ మాలోచిస్తుంది. సోమశిల ప్రాజెక్టుక్రింద ఆయకట్టు సాగు విషయము శ్రీశైలం పథకము అమలు జరుపు విషయము చెప్పారు. శ్రీశైలం పథకము విద్యుచ్ఛక్తిశాఖ పరిశీలనలోవుంది. సిద్ధేశ్వరము పథకము ఆవకట్ట సాగుతోంది. గౌరవ సభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్య

గారు వేసిన ప్రశ్నకు సమాధానముగా దానికి సంబంధించిన వివరాలు సభా వేదికపైన పెట్టమని చెప్పాను. ఇంకా పెట్టారో లేదో నాకు తెలియదు. స్వర్ణముఖి ఎడమ కాలవ పని ప్రారంభించడాన్ని గురించి చెప్పారు. ఈ పథకానికి సంబంధించిన అంచనాలు చీఫ్ ఇంజనీరు పరిశీలనలో వున్నవి. చిత్తూరు జిల్లాలోని మాజీ జమీందారీ చెరువుల మరమ్మత్తు గురించి చెప్పారు. ఈ మధ్యనే ప్రభుత్వము ప్రత్యేక **investigation circle** ను ఏర్పాటు చేసినది. ఆచెరువుల పరిశీలన కోసము ఆ ప్రత్యేక సిబ్బంది వెళ్ళడం జరిగింది. ఆ రిపోర్టుకోసము వేచి వున్నాము. వెంకటగిరి తాలూకాలోని కోటవాకిళ్ళు కైవల్యనది, చిన్న కోనేరు, పెద్దకోనేరు మామిళ్ళకోడు మొదలగు జలాధారాల గురించి మాట్లాడారు. కోటవాకిళ్ళ పథకము 1958 లో పూర్తిచేయబడి దానిమీద ఆధారపడిన చెరువులకు నీరు అందచేయబడింది. ఈ పథకమునందు విభజన ఆనకట్ట కట్టబడినందున చెరువుల ఆయకట్టు ననుసరించి నీరు లభ్యమగుటచేత వివాదాలు వచ్చుటకు అవకాశం లేదని మనవి చేస్తున్నాను. వెంకటగిరి చెరువుల నిర్మాణము 15% చందాలు వసూలు చేయుటగూర్చి చెప్పారు. ఈ పథకమునకగు ఖర్చును 3 వాయిదాలక్రింద వసూలు చేయవలెనని, మొదటి వాయిదా మొత్తమును ముందుగా చెల్లించవలెనని నిర్ణయించడం జరిగినది. వంపా రిజర్వాయరు గురించి అల్లూరి వెంకట్రామరాజుగారు మనవిచేస్తూ ఈ పథకమువల్ల 5 వేల ఎకరాలు సాగులోకి వస్తే 3 వేల ఎకరాలు మునిగిపోతుందని దానిని అమలు జరుపబోతున్నారా అని ప్రశ్న వేశారు. ఈ పథకము చీఫ్ ఇంజనీరు పరిశీలనలో ఉంది. దీని తాలూకు ప్రాథమిక పరిశీలనలు 1960-61 లో జరుపబడుతాయి. భూస్వాముల సాధకబాధకాలను నివారించుటకు ప్రభుత్వోద్యోగస్థులకు తగు ఉత్తర్వులు ఇచ్చివున్నాము. దానికొరకు కూడ వేచి వున్నాము. గోదావరి వరదకట్టలకు సంబంధించిన పనులు పంచాయితీల ద్వారాగాని ఆసక్తిగల ప్రజల ద్వారాగాని అమలు జరిపించాలనే సూచన చేశారు. గోదావరి వరదకట్టకు సంబంధించిన పనులలో సాంకేతిక నిపుణుల అవసరము లేని మట్టిపనివంటి పనులను పంచాయితీలకు ఇవ్వడానికి ఏమీ అభ్యంతరము లేదు. పంచాయితీలు సక్రమముగా చేస్తాయనే నమ్మకము అక్కడున్న ఇంజనీర్లకు కలిగితే తప్పకుండా వారికి ఇస్తాము. సాంకేతిక నైపుణ్యం కావలసిన పనులను సామాన్య ప్రజానీకానికి ఇస్తే ప్రమాదానికి కారణమవుతుంది. గోదావరి డెల్టాయందు లోకల్లైజేషన్ సూత్రాలను అనుసరించేట్లు చూడాలని చెప్పారు. అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారికి ఇచ్చిన సమాధానమే దీనికికూడ సరిపోతుంది. ఆ సూత్రాల ననుసరించి చేసిన నిర్ణయాలలో కలుగచేసుకోదలచుకోలేదు. ఏలేరు రిజర్వాయరు పథకాన్ని వెంటనే అమలు చేయాలని వెంకట్రామ రాజుగారు చెప్పారు. ఈ విషయము ప్రభు

త్వము వారి పరిశీలనలో వుంది. శ్రీ యన్. రాములుగారు సంకోధార జలాశయం గొట్టవద్ద నిర్మించాలని సూచన చేశారు. గుహారివద్ద జలాశయం, గొట్టిసింగిడివద్ద బరాజి నిర్మాణములను నిర్మించవలెనని కేంద్రజల విద్యుచ్ఛక్తి శాఖవారు తీర్మానించారు. ఈ విషయం పరిశీలనలో వుందని నా ఉపన్యాస ప్రారంభములోనే మనవిచేశాను, దీనిపైన ఒరిస్సాప్రభుత్వముతో సంప్రతించి ఒక ఒప్పందం కొరకు చూడవలసియున్నది. ఏప్రిల్ నెలాఖరులో నేను, మన ముఖ్యమంత్రిగారు, మన చీఫ్ ఇంజనీరుగారు కలిసి ఒరిస్సా ప్రభుత్వపు ముఖ్య మంత్రిని. P. W. D. మంత్రిని, వారి చీఫ్ ఇంజనీర్‌ను ఇక్కడకు పిలిచిగాని, లేక అక్కడకు మమ్ములను పిలిపించుకొనేటట్లు చేసిగాని, చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి ప్రయత్నము చేస్తున్నాము. పోలంకివద్ద మైనర్ ఇరిగేషను పనులు చేసినట్లయితే త్వరలో ఫలితాలు ఇచ్చునని రామస్వామినాయుడుగారు చెప్పారు. 10 సంవత్సరముల నీటిపారుదల కాల్వలకు రైతులు అడ్డకట్టలువేసి నీటిని మళ్ళించుచున్నారని చెప్పారు. వేదావతిపై పోలంకివద్ద ఆనకట్ట నిర్మించాలని చెప్పారు. ఈ విషయము గురించి పరిశీలించవలసినదిగా స్థానిక పి. డబ్ల్యు. డి. ఇంజనీరును కోరడం జరిగింది శ్రీ ఆదినారాయణగారు నడింపల్లి పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని చెప్పారు ఈ పథకముకూడ పరిశీలనలో వుంది. గొట్టిపాలెం పథకానికి సంబంధించిన అంచనాలు కూడ చీఫ్ ఇంజనీర్ పరిశీలనలో వున్నవి. జమీందారీ చెరువులన్నియు మరమ్మత్తు చేయాలని చెప్పారు. జమీందారీ చెరువుల దర్యాప్తుకుగాను ఒక ప్రత్యేక సర్కిల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. విశాఖపట్నము జిల్లాలోని పాత్రులనాయుడు పథకము మంజూరు అయినప్పటికి పని మొదలుపెట్టలేదని రైతులు contribution ఇచ్చుటకు అంగీకరించి వున్నారని, ఆ పథకముయొక్క పరిస్థితి తెలపాలని ఆదినారాయణగారు కోరారు. ఆ చెరువుకు సంబంధించిన అంచనాలు స్థానిక పి. డబ్ల్యు. డి. అధికారుల పరిశీలనలో వున్నవి. త్వరలో తెప్పించమని ఈమధ్యనే ఒక ఉత్తర్వు పంపించాను.

పూషలవాగు పథకాన్ని దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ పథకాన్ని గురించి పరిశీలిస్తామని మాత్రమే ఈ పరిస్థితిలో చెప్పగల్గుతున్నాను. బి. రామిరెడ్డిగారు రాచపాలెంచెరువు ఆనకట్టఎత్తు పెంచటంగురించి చెప్పారు. ఈపథకం బద్వేల్ తాలూకా కలసపాడు గ్రామంలోని చెఱువుయొక్క నీటిమట్టం పెంచుటకు సంబంధించినదని భావించబడుతున్నది. ఈ పథకాన్నిగురించి క్రింది అధికారులనుండి పరిశీలనరిపోర్టు రావలసి యున్నది. మాడేరు పథకం ప్రారంభించాలని వారు చెప్పారు. ఈ పథకం సూపరింటెండింగ్ ఇంజనీరు గారి పరిశీలనలో వుంది. తడుగుపాడు ప్రాజెక్టు ప్రారంభించక పోవటం

గురించి—లోయర్ సగిలేరు ప్రాజెక్టు ఫలితములను కొన్ని సంవత్సరములు పరిశీలించేవరకు ఈపథకం కొంతకాలం వాయిదా వేయాలని నిశ్చయించటం జరిగింది. లోతువాగు ప్రాజెక్టుకూడ లోయర్ సగిలేరు పథకంక్రింద అంచనా వేయబడిన సాగుబడిని మూడు సంవత్సరములు పరిశీలించినపిదప ఆలోచించ బడుతుంది.

శ్రీ చెన్నప్పగారు మాట్లాడుతూ బట్టిపోలు మురుగు కాలువ పథకాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. లోగడ ఈపథకం ప్రభుత్వంవారిచే పరిశీలించబడి మంజూరుకాక నిలిపి వేయబడింది. తదుపరి చీఫ్ ఇంజనీరుగారు 3-6-59న ప్రభుత్వానికి ఈ విషయమై వ్రాస్తూ సాంకేతిక సలహాసంఘం వారి సలహాను తీసికొని ఈ పథకాన్ని మంజూరు చేయమని కోరారు. ఆ విషయమై పరిశీలన జరుగుతోంది. సాధ్యమైనంత త్వరలో ముగుస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ డి. గోపాలరావుగారు ఏలేరు రిజర్వాయిర్ పథకాన్ని వెంటనే అమలు జరపాలని కోరారు. ఈ విషయమై ఇంతకుముందే చెప్పాను. ఈపథకం ప్రభుత్వంవారి పరిశీలనలో వుందని మాత్రమే చెబుతున్నాను. దాని గతచరిత్ర నంతా వారు చెప్పారు. అది చాలా ఉపయోగకరమైన స్కీము అని వీరివల్లనే కాక ఇతరత్రా నేను వినటం జరిగింది. అప్పుడు కీర్తిశేషులైన ప్రకాశం పంతులుగారుకూడ దీనిని గట్టిగా చేయాలని చెప్పినమాట నాకు గుర్తువుంది. అది ఇప్పుడు పరిశీలనలోవుంది. నాకు రిపోర్టురాగానే ఏమి జరిగిందో తెలుసు కొని ఏం చేయటానిక వీలుంటుందో తెలుసుకొని ఆప్రకారం చేస్తాను ఆ ప్రాంతంయొక్క ప్రజానీకం దీనికి సంపూర్ణంగా తోడ్పడతారని అప్పుగా కాని, కంట్రిబ్యూషన్‌గా కాని తోడ్పడటానికి ప్రజలు ఉత్సాహంగా వున్నారని గోపాలరావుగారివల్ల విన్నాను. ఇది సంతోషించవలసిన విషయం.

శ్రీ కృష్ణావతారంగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వారి ఖర్చుతో నిర్మించాలని చెప్పారు. శ్రీ సుందరయ్యగారి ఉపన్యాసానికి చెప్పిన సమాధానంలో ఈ విషయంగురించిచెప్పాను. దానినే తిరిగిచెప్పి ఎక్కువ సమయాన్ని తీసుకోదలచుకోలేదు. ఎడమకాలవ పశ్చిమగోదావరిజిల్లాలో ఎర్ర కాలవవరకు వెడుతుందని ఒక నిర్దిష్టమైన ప్రకటన మంత్రిగారు చేయాలని వారు చెప్పారు. ప్రకటనచేయటం తేలికేకాని మొట్ట మొదటనుండి దీనికి ఒక ఆందోళన వుంది. ఈ ఆందోళన సక్రమమైనదని చాలా సందర్భా లలో చెప్పటం జరిగింది. ఇప్పుడు కూడా మంత్రిగారు చెబుతున్నారు. ఇదివరకు చేసిన ఆందోళన ఫలితంగా కానివ్వండి. ప్రభుత్వం అప్పటికే తలపెట్టిన దానిప్రకారం కానివ్వండి, దానిని మధ్యలోనే ఆపకుండా ఎర్ర

కాలవ వరకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది ఇంజనీర్లు ఆకార్యక్రమాన్ని చూస్తున్నారు. ఎర్రకాలవ వరకు ఎడమ కాలువను పొడిగించుటకు తగిన సిబ్బందిని పరిశోధన నిమిత్తం మంజూరు చేయటం జరిగింది. డాక్టర్ రంగయ్యగారు కూడ ఇదే విషయాన్ని చెప్పారు కనుక వారికికూడ ఇదే సమాధానం వర్తిస్తుంది. తమ్మిలేరు, ఎర్రకాలవల పథకాల గురించి ప్రశ్నలకాలంలో వివరాలతోసహా దీర్ఘమైన సమాధానాన్ని ఇచ్చాను. అందువల్ల వాటిగురించి ఇప్పుడు మరల చెప్పవలసిన అవసరంలేదు

శ్రీ పి. ఎన్. అప్పారావుగారు పసనందివాడ రెగ్యులేటర్ నిర్మాణం వెంటనే అమలుజరపాలని చెప్పారు. ఈ పథకాన్ని మూడవ పంచవర్ష ప్రణాళికలో మధ్యతరగతి ఇర్రిగేషన్ పథకంగా తీసికోవాలని ఉద్దేశించాము. అది న్యాయమైన పథకమేకాక సాధ్యమైన పథకంగా కన్పిస్తున్నది దానిని తప్పకుండా అమలు జరపటానికి ప్రయత్నిస్తామని మాత్రమే మనవిచేస్తున్నాను

డాక్టరు రంగయ్యగారు కృష్ణాబ్యారేజ్‌కు బిగించవలసిన గేట్లను త్వరగా బిగించాలని చెప్పారు. కృష్ణాబ్యారేజ్‌కి మొత్తం బిగించవలసిన 70 గేట్లను తయారుచేయటం అయినది. దానిలో 60 గేట్లను బిగించటం పూర్తయింది. యింకా మిగిలిన 10 గేట్లను మే నెలలోగా బిగించటం జరుగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. హాయిస్టులు 20 తయారై బిగించటం అయినది. మిగిలినవాటిని త్వరలోనే తయారుచేయుటానికి కావలసిన సన్నాహాలు, ప్రయత్నాలు చేస్తున్నారు. నవంబరులోగా పూర్తిచేయగలమనే నమ్మకం వుంది. గోదావరి ఆనకట్టకు ఆరు అడుగుల షట్టర్ల విషయమై వారు చెప్పారు. దానికి ఇదివరకే సమాధానం చెప్పాను. కనుక మరల చెప్పనవసరంలేదు

శ్రీ పేటబాపయ్యగారు రాకెట్టు, కట్టలేరు, రామన్నపాలెం, కమ్మంపాడు వగైరా స్కీములను తీసికోవాలని చెప్పారు. కట్టలేరు స్కీముకు 6.7 లక్షలతో ఎస్టిమేషన్ తయారైనది. దానిని విజయవాడలోని సూపరెంటెండింగ్ ఇంజనీరుపరిశీలిస్తున్నారు. ఫైనాన్షియల్ రిటరన్ గురించి కలెక్టరు చూస్తున్నారు. వారి రిపోర్టుకోసం మేము చూస్తున్నాము. రాకెట్టు స్కీము పడమట వాగుపైన వుంది. Investigation పూర్తయింది. ప్లాన్స్, ఎస్టిమేషన్స్ తయారవుతున్నాయి. రామన్నపాలెం స్కీముకు కూడ ప్లాన్, ఎస్టిమేషన్ తయారై చీఫ్ఇంజనీరుగారి ఆఫీసులో పరిశీలింపబడుతున్నాయి. ఫైనాన్షియల్ రిటరన్ గురించి కలెక్టర్‌గారి అభిప్రాయం రావలసివుంది. దాని అంచనా 2,27,000 రూపాయలు. కమ్మంపాడు స్కీముకు ఎస్టిమేషన్ చేసింది 6,45,000 రూపాయలు. దానిని చీఫ్ఇంజనీర్‌గారి office లో పరిశీలించటం జరుగుతున్నది. దాని కోసం నిరీక్షిస్తున్నాము.

యమ్. సత్యనారాయణరాజుగారు మైనర్ ఇర్రిగేషన్‌కు సంబంధించి estates లో వుండే పథకాల మరమ్మతుల విషయాలను గురించి చెప్పారు. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోని జలాధారాల దర్యాప్తు మరమ్మతు పనులు ఇం ప్రత్యేక డివిజన్‌కు అప్పగించబడ్డాయి.

శ్రీ బి. అప్పారావుగారు రామపాదసాగర్ ప్రాజెక్టును తీసికోవాలని చెప్పారు. దీనికి ఇదివరకే సమాధానము చెప్పాను. శారదానదిపై వరద నివారణ పథకాన్ని తీసుకోవాలని గట్టిగా చెప్పారు. మూడవ ప్రణాళికా కాలములో శారదానదిపై ఒక మధ్యతరగతి రిజర్వాయిర్ కట్టాలని ఉద్దేశించబడిందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. రాజకీయి కారణాలనుబట్టి నిర్లక్ష్యం చేస్తున్నారనే వారి ఆరోపణను నేను అంగీకరించటంలేదు. పైగా ఇదివరకు అట్లాజరిగిందని వారు చెప్పారు. దీనినికూడ నేను అంగీకరించటంలేదు. మేము కాని, మాకు పూర్వం వున్న మంత్రివర్గం కాని రాజకీయ కారణాలను బట్టి దానిని త్రోసివేశారనే ఆరోపణను నేను అంగీకరించటంలేదు. ఒకవేళ ఇతర కారణాలు—ఆర్థిక సంబంధమైన కారణాలు, సాధ్యాసాధ్య సంబంధమైన కారణాలు వుంటే వుండవచ్చు. ఇప్పటికి గౌరవసభ్యుల మనస్సులో అదే అభిప్రాయం వుంటే దానిని తొలగించటానికి ఇది మనవి చేస్తున్నాను. దేశాభివృద్ధికి, కాలవల అభివృద్ధికి, నదుల అభివృద్ధికి మొత్తం రాష్ట్రీముయొక్క అభివృద్ధికి రాజకీయ కారణాలను ఎట్టిపరిస్థితులలో కూడ మా దృష్టిలోనికి రానివ్వమని, అటువంటి రాజకీయ కారణాలు అడ్డంలేకుండా చూడగలమని నేను చెబుతున్నాను.

శ్రీ మంతెన సుబ్బరాజుగారు - కీర్తిశేషులయిన కళా వెంకటరావుగారి నియోజకవర్గం నుండి వచ్చినవారు—సెంట్రల్ డెల్టాలోని హెడ్‌స్లూయిస్‌ను వెడల్పుచేయాలని కోరారు. అది స్థానిక P.W.D. అధికారి పరిశీలనలో వుంది. దానికి రేపు వచ్చే నీరు ఎంత? ర అడుగుల ఎత్తుగల షట్టర్స్‌ను పెంచిన తరువాత వున్న పరిస్థితి ఏమిటి? యింకా వైడెన్ చేయటంవల్ల ఈస్టరన్ డెల్టాకుకాని, వెస్టరన్ డెల్టాకు కాని ఎంతవరకు ఎఫెక్ట్ అవుతుంది? ఒక్క సెంటర్ డెల్టాకు మాత్రమే నీరుపారి ఇతర వాటికి దెబ్బతగులకుండా న్యాయంగా అన్నిటికి సరిపోతుందా? ఆ విషయాలన్నీ పరిశీలన చేయవలసివుంది. దానికేమీ అభ్యంతరము లేకపోతే, ఇతరులకు అన్యాయం జరుగకపోతే తప్పకుండా దానిని పరిశీలిస్తాము. దానికి సందేహం లేదని చెబుతున్నాను.

ఇంతకుముందు భూముల ధరలనుబట్టి కాకుండా ప్రస్తుత పరిస్థితుల ననుసరించి భూములనుంచి మట్టి త్రవ్వటానికి నష్టపరిహారము కోరారు. గోదావరి కరకట్టలు ఎత్తు హెచ్చించటానికి గాని బలపరచటానికి గాని

భూములనుంచి పెట్టి తీసినప్పుడు **compensation** ప్రభుత్వం ఇస్తున్నారు కాని అది న్యాయముకాదని సుబ్బరాజుగారు చెప్పారు అది గూడ నిజమే. అటీవలనే దీనికి సంబంధించిన ఉత్తరువులు అధికార్లకు పంపియున్నాము. పూర్వపు ధరలు కాకుండా యీనాటి ధరల ప్రకారమే **compensation fix** చేయవచ్చునని అన్నాను. పూర్వపు ధరలపైన ఆధారపడి fix చేయనక్కరలేదని కూడ చెప్పాను, సభ్యులు కోరిన మొదటి కోరికను గురించి నేను ఏమీ చెప్పలేనుగాని, రెండవ కోరికను ఆమోదిస్తూ ఇదివరకే ఉత్తరువులు పంపించాను

ఒక గౌ సభ్యులు చంపావతి నదిపైన ఆంధ్ర రిజర్వాయరు పథకాన్ని అమలుపరచవలసిందిగా కోరారు. అది ప్రభుత్వముయొక్క పరిశీలనలో ఉన్నది. ఈ పదకముయొక్క నిర్మాణానికి 25 22 లక్షల రూపాయలు ఖర్చు చేయటానికి అంచనా వేయబడింది. దానివల్ల 1410 ఎకరాలకు అదనపు నీటి సాకర్యాలు 2,340 ఎకరాలకు కొత్తగా నీటి సాకర్యాలు ఇవ్వటానికి ఉద్దేశించబడిందని మనవి చేస్తున్నాను. శృంగవరపుకోట తాలూకాలో గండికొండ పథకమును గురించి చెప్పారు. దానిని అమలుపరచవలసిందిగా కోరారు. ఆ పథకమును తయారుచేయటానికి ప్రభుత్వము వారు చర్యలు తీసుకుంటున్నారు. అరండేలు ఆనకట్టయొక్క నిర్మాణమును గురించి చెప్పారు. దానినుండి రాబడి చాల తక్కువ అని అనుకోవడమువల్ల దానిని నిలిపి వేశాము. రైవాడ వద్ద శారదానదికి అడ్డముగా ఒక జలాశయము నిర్మించటానికి తగిన పథకములను తయారు చేస్తున్నాము. పనసనంది రెగ్యులేటరు నిర్మాణానికి తగు పథకములు తయారగుచున్నవి ఈ పథకము ద్వారా పన్నెండు వేల ఎకరముల మెట్టభూమి క్రొత్తగా సాగులోనికి వస్తుంది. అంతేకాకుండా పనసనందివాడకు నారాయణపురమునకు మధ్య 20 కాలవలకు నీటి సదుపాయము లభ్యము అవుతుందని తెలుస్తున్నది. శ్రీ రామకృష్ణరాజుగారు గారంకి అమ్మపల్లి రిజర్వాయరును గురించి చెప్పారు దానిని **take up** చేయాలని అన్నారు. దానియొక్క ప్రస్తుత పరిస్థితి ఎమిటి అని అడిగారు. ఆ రిజర్వాయరుకు, ఈ పథకమునకు మధ్య **Irrigation** పథకముగా తృతీయ పంచవర్ష ప్రణాళికలోనికి తీసుకుని రావటానికి ఉద్దేశించాము. ఈ పథకము ప్రస్తుతము సాంకేతిక నిపుణుల పరిశీలనలో ఉన్నవి. వారియొక్క రిపోర్టు రాగానే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. రాయల చెరువు, కాళహస్తి తాలూకాలలో ఉన్న పథకములకు తయారుచేయబడిన అంచనాలు **P. W. D.** అధికార్ల పరిశీలనలో ఉన్నది. రాజబావికోన అనే స్కీమును గురించి చెప్పారు. దానివల్ల రాబడి చాల తక్కువ అని తెలియడము

వల్ల ఆ స్కీమును అంగీకరించలేదు. తక్కువ రాబడి వస్తుందని చెబితే ఆపు వేయడమేనా ? ప్రజలయొక్క సౌకర్యము చూడవద్దా అని అన్నారు. అలాగైతే దానికి ఎంత రాబడి వస్తుంది అనేది గీటురాయిగా పెట్టుకుంటే ఏ పథకమైనా అమలు జరపటానికి వీలు అవుతుందా అని సభ్యులు అడిగారు. అన్ని ప్రాంతాలకు రాబడి అనే గీటురాయిని ఉపయోగించడములేదు. వెనుకబడిన ప్రాంతాలలో పథకములను అమలు జరపవలసి వచ్చినప్పుడు ప్రభుత్వమురాబడి అనేది దృష్టిలో పెట్టుకోదు. రాబడి వచ్చినా, రాకపోయినా పథకములను అమలుపరచి వెనుకబడిన ప్రాంతాలను బాగుపరచి ముందుకు తీసుకొని రావడమే ప్రభుత్వము ప్రధానకర్తవ్యముగ పెట్టుకున్నది. వెనుకబడిన ప్రాంతాల విషయములో ఎంత తక్కువ ఖర్చుచేయటానికి వీలు అవుతుందో అంత తక్కువగ ఖర్చు చేయటానికి ప్రయత్నిస్తున్నాము. దానిక్రిందికికూడ ఈ స్కీము రాకపోవడము వల్ల ఆ విధముగ చేయవలసి వచ్చింది. ఏమైనప్పటికినీ, నాకు జ్ఞాపకము ఉన్నంత వరకుచెబుతున్నాను. నేను మంత్రిగా వచ్చినతరువాత నే order pass చేయడము జరిగిందని అనుకుంటాను. దానిమీద క్రింది అధికార్లపెద్దనుంచి పై అధికార్లవరకు పరిశీలించి, వ్రాసిపంపిన రిపోర్టును నేను సమగ్రముగ పరిశీలించాను. గౌరవ సభ్యులు రామకృష్ణరాజుగారు వ్రాసిన ఉత్తరముకూడ file లో ఉన్నది. అది గూడ చూచాను అందులో చూస్తే ఏ ఒక్క అధికారికూడ అది సాధ్యము కాదనే వ్రాశారు. అరవై ఎకరములు మాత్రమే సాగుఅవుతుందని చెప్పారు. అందువల్ల అది లాభము కాదనుకున్నాము. అయితే దానికి చుట్టుప్రక్కల ఉన్న రైతాంగము చాలమంది అందులో ఈ 60 ఎకరములకు సంబంధించిన వారుకూడ కాదు. ఇతర రైతులుకూడ అభ్యంతరములు చెప్పారు. అందువల్ల అది ప్రయోజనము లేదని ఊరుకున్నాము ఈ పథకమును గురించి యదార్థ పరిస్థితి ఏమిటో సభవారికి తెలియజేస్తున్నాను. తరువాత గౌరవసభ్యులు ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారు గోదావరి ఆనకట్టపైన మూడు అడుగులు ఎత్తు ఉన్న తలుపులు ఆరు అడుగుల ఎత్తుగల తలుపులుగ హెచ్చించవలసిందని అన్నారు. ఆ విధముగ ఎత్తు ఎక్కువచేస్తే అది పశ్చిమడెల్టాకు ఉపయోగించదు అని ఎవరో నిపుణులు అయిన ఇంజనీర్స్ చెప్పారని అన్నారు. ప్రాథమిక పరిశీలనద్వారా గోదావరి పశ్చిమ డెల్టాలో 70 వేల ఎకరములకు అదనముగ నీరు లభ్యమవుతుందని చెప్పారని అన్నారు. అయితే వారికి ఆ information ఏ విధముగ వచ్చిందో నాకు తెలియదు. ఈ విషయాన్ని గురించి స్వయముగ పరిశీలించటానికి Executive Engineer అక్కడికి వెళ్ళి విచారించారు. ఈ విషయమును గురించి యింకా పరిశీలన జరుగుతున్నది. కాని Central Deltaకు మాత్రమే ఇది ఎక్కువగ ఉపయోగిస్తుందని అనుకోవడము అపోహ మాత్రమే నని అంటున్నాను. తరువాత మురుగునీటి కాలవల మరమ్మతులను గురించి

ప్రత్యేకంగా ఒక ఉన్నతాధికారి చెప్పారు. గోదావరి, కృష్ణ, పెన్నా డెల్టాల క్రింద మురుగునీటి కాలవలను అభివృద్ధి చేయటానికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో అయిదుకోట్ల రూపాయలు ఖర్చుచేయదలచుకున్నాము. మొట్టమొదట ఈ విషయాన్ని గురించి ఒక Sub-Division మంజూరు చేయడమైనది. త్వరలోనే ఆ పని పూర్తి అవుతుంది ముందుగా వరినాట్లు నాగటానికి ఈ పథకము చాల సహాయకారిగా ఉంటుందని అన్నారు. పోలవరం ప్యారేజికూడ ఆ డెల్టాలో వరినాట్లకు సహాయకారిగా ఉన్నప్పటికిని, అదికూడ చేయాలని అన్నారు. ఇప్పారు పథకముకూడ తృతీయ పంచవర్ష ప్రణాళికలో వరదనిరోధక నీటి పారుదల స్కీముగా చేర్చబడుతున్నది ఆ ప్రణాళిక మొదటి దశలోనే ఈ పథకము క్రింద 14 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతుంది. ఇందాక సుందరయ్యగారు దీనిని గురించి అడుగుతారని అనుకున్నాను. ఈ సందర్భములోనే అది వస్తున్నది. డెల్టా ప్రాంతములో రెండవ పంటకు నాలుగు లక్షల ఎకరములు సాగు చేయుటానికి వీలు అవుతుంది. రెండవ దశలో 102 కోట్లు ఖర్చుచేయబడుతుంది. 27 లక్షల 46 వేల ఎకరాలు అదనముగ సాగుచాయటానికి వీలు అవుతుంది. ఇది చాల పెద్దస్కీము. దీనినిగురించి ఎవ్వరికీకూడ ఏమాత్రము అనుమానము ఉండనక్కరలేదు. అది ఎట్లా సాధ్యపడుతుందా అనే విషయములోనే ఉన్నది ఇదివరకే ఈ స్కీమును కేంద్ర ప్రభుత్వానికి పంపియున్నాము. దానిపైన కావలసినటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి. నేను కేంద్రానికి వెళ్ళడము తటస్థించినప్పుడు దీనిని గురించి గట్టిగా ప్రయత్నిస్తాను. ఇంకా ఇతరమంత్రులు వెళ్లేటట్లయితే వారి ద్వారా ప్రయత్నిస్తాను. వారుచేసిన కృషికి తోడుగా నేనుకూడ ప్రయత్నిస్తాను. సంవత్సరము ఒకటింటికి అయిదేసి కోట్ల చొప్పున సేకరించవచ్చునని అంకెలు చెప్పారు బస్తాల లెక్కలతోపాటు లెక్కవేసి చెప్పారు. ఆ వివరములన్నీ నేను ఇప్పుడు పునశ్చరణ చేయనక్కరలేదు. ఆ విధముగ స్కీము పెట్టుకుని దీనిని పూర్తిచేస్తే, తప్పకుండా సాధ్యమవుతుందని నేనుకూడ అనుకుంటున్నాను. కేంద్రప్రభుత్వమునుంచి వచ్చే సహాయము ఎంత అయినప్పటికినీ మనము చేయవలసిన ప్రయత్నము మనము చేస్తే, ఈ కార్యక్రమమును తప్పకుండా సాధించవచ్చును. దానివల్ల ఒక బ్రహ్మాండమైన ప్రాజెక్టును సాధించగలము అని అనుకుంటాను. ఆహార కొరతకూడ తీరిపోతుంది, ఇందులో మాత్రము నాకు ఎలాంటి అనుమానముకూడ లేదు.

తరువాత, జయలక్ష్మీదేవమ్మగారు అలంపురం, గద్వాల తాలూకాలలో ఉన్న చెరువులను వెంటనే మరమ్మతు చేయాలని గట్టిగా చెప్పారు. ఈ తాలూకాలలో సుమారు ఒక వెయ్యి ఎకరములకు తక్కువ లేకుండా

ఉన్న ఆయకట్టు గల చెరువులు 14 ఉన్నవి. వీటినన్నింటిని మరమ్మతు చేయాలంటే కనీసము ఒక లక్షరూపాయలు అయినా కావలసి ఉంటుంది. ఆ మేరకు ఎస్టిమేట్లు తయారు చేయబడినవి. అందులో తొమ్మిదింటికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే మరమ్మతు జరిగేటట్లుగా మంజూరు చేయబడినవి. రెండువందల ఎకరముల ఆయకట్టుగల చెరువులు నాలుగింటికి పని పూర్తి అయినది. గద్వాల్ తాలూకాలో రెండు వేల ఎకరముల ఆయకట్టుగల చెరువులు 33 కి ఒకలక్ష 75 వేలకు అంచనాలు వేయబడినవి. అందులో 24 చెరువులకు మరమ్మతు ద్వితీయ ప్రణాళికలోనే చేయటానికి మంజూరు చేయబడినది. 1930 ఎకరముల ఆయకట్టుగలవి 10 చెరువులు ఉన్నవి. వీటియొక్క పని పూర్తి అయినది. తుంగభద్ర ఎడమకాలవయొక్క ఉపయోగమును గురించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతములలో నీటిసరఫరా జరగటానికి మైసూరు, కేంద్రప్రభుత్వాలను సంప్రదించాలని జయలక్ష్మీదేవమ్మగారు అన్నారు. తుంగభద్రప్రాజెక్టు ఎడమకాలవ పథకమును ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి నీటిపారుదలను విస్తరింపజేయటానికి చర్యలు తీసుకోబడినవి. ఈ విషయములో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలయొక్క పరిశీలనకూడ కొంత ఉన్నది. ఇంకా దానికి కావలసిన చర్యలు ఏవో కొన్ని తీసుకోవలసినవి ఉన్నవి. ఇది త్వరలో పూర్తిచేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నాము.

తరువాత నాగిరెడ్డిగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును గురించి చెప్పారు. ఈ ప్రాజెక్టులో దుర్వినియోగము జరుగుతున్నదని ఆరోపించారు. దీనిని వెంటనే **check** చేయవలసి ఉంటుందని అన్నారు. డాము సరిగా కట్టడములేదని చెప్పారు. చిన్నచిన్న రాళ్ళను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమును గురించి ప్రభుత్వముదృష్టికి రాగానే కేంద్రప్రజల విద్యుచ్ఛక్తి సంఘానికి చెందిన ఇంజనీర్లు కోస్లా తిరుమల అయ్యంగారు, వెంకటకృష్ణయ్యరుగారిలాంటి నిపుణులను పంపి పరిశీలింపజేశాము. వారు రిపోర్టు పంపించారు. డాము నిర్మాణములో ఏలాంటి లోపములు జరగడములేదని వారు నివేదిక ప్రభుత్వానికి సమర్పించారు. ఏమైనప్పటికినీ ఈడాము నిర్మాణము విషయములో గౌ. సభ్యులు ఏలాంటి అనుమానములు పెట్టుకోనక్కరలేదని అంటున్నాను. రాళ్ళయొక్క **quality** ని గురించి ఏలాంటిలోట్లు లేవని చెప్పాను. సంతృప్తి చెందడము ప్రభుత్వము మాత్రమేకాదు. ప్రజలు అందరుకూడ సంతృప్తి చెందాలని ప్రభుత్వముయొక్క ఆశయము. కేంద్ర నిపుణులు స్వయముగపోయి చూచి, ఆరోపణలను గురించిన వాస్తవిక పరిస్థితులు అన్నీ విచారించి వచ్చారు. వారుకూడ సంతృప్తి పడిన తరువాతనే అందు లోపములు ఏవీ జరగడములేదని నివేదిక అందజేశారు. నిపుణులైన ఆ ఇంజనీర్లే సంతృప్తి చెందితే మనకు మాత్రము ఎందుకు అను

మానము, అసంతృప్తి ఉండాలి. ఇంజనీర్లు అక్కడకు పనుల్లో నాటి స్థితిలోనే పోయి చూచివచ్చారు. వారు లోపములు ఏవీ లేవని అన్నారు. ఇదిగాక ఈ Contractor system యే మంచిదికాదు, దీనిని తొలగించాలని అన్నారు. Contractors వారిక్రింద Sub-Contractors కూడ పనిచేస్తున్నారని అన్నారు, వారు కార్మికులకు వేతనాలు సరిగా ఇవ్వడములేదని అన్నారు. ఈ కంట్రాక్టరు పద్ధతినే మానివేయాలని అంటే అది ఇప్పట్లో సాధ్యమయ్యే విషయము కాదని నా అభిప్రాయము. ఈ సిస్టము రద్దు అయితే సంతోషించే వారిలో నేను ఒకడిని అని మాత్రము నమ్మండి. ఈ ప్రాజెక్టు వద్ద పనిచేస్తున్న కార్మికులకు ఇతర ప్రాజెక్టుల వద్ద పనిచేసేవారికి యిచ్చే వేతనాలకంటే ఎక్కువగానే గిట్టుతున్నాయని నేను చెబుతున్నాను. వివిధ ప్రాజెక్టులవద్ద పనిచేసే కార్మికులకు యిచ్చే వేతనాలలో తేడాలు వున్నవి అంటే, అది నిజము కావచ్చు. ఒక ప్రాంతములోని పరిస్థితి మరొక ప్రాంతములో ఉండకపోవచ్చు. అది ఒక వత్తిడిని బట్టి, ప్రదేశమును బట్టి గిరాకి ఉంటుందిగాని, అందరికీ అన్నిచోట్లలోను ఒకేవిధమైన వేతనాలు ఉండాలని అంటే, అది సాధ్యము కాని పని అని చెప్పవలసి ఉంటుంది. ఒక్కొక్కచోట ఎక్కువరేట్లు వేతనాలు దొరకవచ్చు. ఇంకొకచోట జనవత్తిడివల్ల competition మీద తక్కువ లభించవచ్చు. కాబట్టి దీనికి ఎవరుకూడ ఏమిచేయటానికి వీలులేదు. ఏమైనప్పటికిని మన ప్రభుత్వము వారికి యిచ్చే వేతనాలు వారికి సంతృప్తిని కలుగజేయడములేదు. ఇతర ప్రాజెక్టులలోని కార్మికులకంటే మనము ఇచ్చే వేతనాలు తక్కువేమీ కాదు. కార్మికులకు ఎక్కడైనా ఏవైనా లోపములు, అన్యాయములు జరిగితే, అవి ఈ కంట్రాక్టర్లు, సబ్-కంట్రాక్టర్ల లోపమని అనుకుంటే, దానిని గురించి వెంటనే ప్రభుత్వము దృష్టికితెస్తే, వాటిని check చేయటానికి ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకుంటుందని మాత్రము చెబుతున్నాను.

నాగార్జునసాగర్ పనులకు వుద్దేశించిన సిమెంటును ఇతరచోట్ల అమ్ముతున్నారని ఒక ఆరోపణ చేశారు శ్రీ నాగిరెడ్డిగారు. అటువంటి ఆరోపణ ప్రభుత్వదృష్టికి వచ్చింది. దర్యాప్తు చేశారు. ఋజువుకాలేదు. ప్రస్తుతం సిమెంటుపై కంట్రోలు లేనందువల్ల సిమెంటు విరివిగా దొరకుతున్నదని నేను చెప్పడానికి సంతోషిస్తున్నాను. శ్రీ నాగిరెడ్డిగారు మరొక ఆరోపణకూడ చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిముట్లలో కొన్ని జాక్ డ్రిల్లింగ్ రాడ్ సుత్తులు మొదలైనవి కొంతధనము దొంగలింపబడినదని అన్నారు. విజిలెన్సు ఇన్‌స్పెక్టరు సరిగా పనిచేయలేదని చెప్పారు. పోలీసువారు దర్యాప్తు చేశారు. సామానులను దొంగిలించినవారిని అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుచున్నది. యంత్రములనుంచి పాత స్పేర్ పార్ట్సును తీసివేసి కొత్త స్పేర్ పార్టును వేసినపుడు పాత

వాటిని వేలం వేస్తున్నారా? లేక ఏమి చేస్తున్నారు అని వారు ప్రశ్నించారు. రూలుప్రకారం పాతస్పేర్ పార్ట్‌ను డిస్ట్రాయిచేయవలసి వున్నది. వాటిని వేలం వెయ్యరు. వేలం వేసినట్లయితే పాతవి కొత్తరూపంలో కొత్త రంగులతో బజార్లలోకివచ్చే ప్రమాదం వుంది. అటువంటి అవకాశం లేకుండా చేయుటకు వాటిని డిస్ట్రాయ్‌చేస్తారు. నిపుణులు పరిశీలించినమీదటే ఈవిధంగా జరుగుతుంది.

1958 వ సంవత్సరంలో దక్కన్ ఇంజనీరింగు కంపెనీవారికి ఒక లక్ష రూపాయలు అదనముగా ఇచ్చారని. కాలువ పనులలో కంట్రాక్టర్లకు 80 వేల రూపాయలు అదనంగా ఇచ్చారని ఆరోపణ చేశారు. దక్కన్ ఇంజనీరింగ్ కంపెనీవారికి చేసిన అదనపు పేమెంట్ తక్షణం పుచ్చుకోవడం జరిగింది. ఎక్కువ ఇచ్చారనే అభిప్రాయం లేకుండానే చేసినారు దానిని. ఎప్పుడైతే అదనం మొత్తం ఇచ్చినట్లు కనుక్కోవడం జరిగిందో తక్షణం వారికి యీయవలసి నటువంటి బిల్లులనుంచి బిగపట్టుకున్నారు. కాలువల కంట్రాక్టర్లకు చెక్కులు వ్రాసినారేకాని ఎవరికీ ఇవ్వలేదు. పని పూర్తిఅయిన తరువాత మాత్రమే చెక్కులుఇవ్వడం జరిగింది. అందుచేత కంట్రాక్టర్లకు ఎక్కువడబ్బు యిచ్చేరనేది వాస్తవంకాదు. కాబట్టి పై రెండు సందర్భములలోకూడ ఎవరికీ హెచ్చుధనం ముట్టినదనడం నిరాధారం. దానిక సంబంధించి తప్పుచేసిన అధికారులవద్ద సంజాయిషి తీసుకుంటున్నారు. ఏమాత్రం తప్పుజరిగినదని తెలిసినా చర్య తీసుకోవడానికి సందేహించ దలచుకోలేదు. దీనిపైన సంజాయిషీలు కోరబడినాయి.

ఏరియోడ్రోమ్ పనులలో కూలీలకు దొంగమస్తర్లు వేస్తున్నారనే ఆరోపణ వచ్చింది. ఇందుకుకూడ ఆధారంలేదు. ఈ సంగతిని ఇంజనీర్ల దృష్టికి తీసుకొనిరావడం వారు సంపూర్ణమైన విచారణ చేయడం దొంగమస్తర్లు వేయడము లేదనే విషయములో వారికి సంపూర్ణమైన విశ్వాసం కలగడము కూడ జరిగింది. అందుచేత దొంగమస్తర్లు వేస్తున్నారనే ఆరోపణ ఆధారం లేనిది. ఏయిరోడ్రోమ్ ఎస్టిమేటు మొదట రూ. 3,20,000 ఉండగా దానిని నాలుగు పర్యాయములు రివైజ్డ్‌చేసి ఆరు లక్షల రూపాయలకు పెంచారని ఆరోపణ చేశారు. ఒక పెద్ద పనిని తలపెట్టినప్పుడు దాని నిడివి వెడల్పు పెంచవలసి రావచ్చు. మొదట నమూనాలను పెద్దవి చేయవలసి రావచ్చు. అట్టి సందర్భములలో రివైజ్ ఎస్టిమేట్స్ కావలసి వుంది. హెచ్చుపని చేయదలచినప్పుడు ఎస్టిమేట్సు రివైజ్ చేయకతప్పదు. మొదట డకోటా విమానాలు దిగడానికి సరిపోయే ఎయిరోడ్రోమ్ కట్టవలెననుకున్నారు. ఆ ఉద్దేశ్యంతోనే ఎస్టిమేట్లు తయారు చేయించారు. తరువాత వైకౌంటు విమానాలు కూడ దిగడానికి వీలుండే పెద్ద విమానాశ్రయాన్ని కట్టాలనుకున్నారు. అందువల్ల అంచనాలు

రివైజ్ చేయవలసి వచ్చింది. పెద్దపని పెట్టినప్పుడు ఖర్చుకూడ పెరుగు తుంది. అది సహజం. నాగార్జునసాగర్ వంటి పెద్ద జలాశయాన్ని చూడడానికి మన దేశంనుంచే కాక ఇతర దేశాలనుంచి కూడ ప్రముఖులు విమానాలలో రావచ్చు. ప్రపంచ విఖ్యాతి నార్జించగల నాగార్జునసాగర్‌ను మనం నిర్మించు కుంటున్నాం. దానిని చూడడానికి మన ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు రావచ్చు. ఇతర దేశప్రముఖులు కూడా రావచ్చు. నాగార్జున సాగర్ గొప్ప యాత్రాస్థలము కాబోతున్నది. అట్టి విఖ్యాత ప్రాంతాన్ని దర్శించడానికి వచ్చే ప్రముఖుల నిమిత్తం ఒక ఎయిరోడ్రోమ్ ఆరు లక్షల రూపాయలతో నిర్మించబోవడం తప్పు కాదని నేను భావిస్తున్నాను.

మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీలో తయారైన సిమెంట్ అంతా డామ్ నిర్మాణానికి వెళ్ళడం లేదని ఆరోపణ చేశారు. అదికూడ నిజంకాదు. వర్షా కాలంలో డామ్ నిర్మాణం మందకొడిగా సాగుతుంది. ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే మొత్తము సిమెంటు ఆ కాలంలో వినియోగించడం సాధ్యంకాదు. అందువల్ల ఫ్యాక్టరీవారు ఓపెన్ మార్కెటులో ఆ సీజనులో మాత్రం అమ్ముకో వచ్చు. ఆమాటకువస్తే అట్లా అమ్మిన సిమెంటు కూడ చాల తక్కువగా ఉంటుందని భావించవచ్చును. దీనిలో సందేహ మక్కరలేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల కొరకై నిర్మించిన భవనాలయొక్క కాంపౌండు గోడలు కాంపౌండులో మన్నుపోయడం ఎస్టిమేట్లలో లేనప్పటికి ఎన్.ఎమ్. ఆర్. కూలీలతో చేయించారనే ఆరోపణకూడ శ్రీ నాగిరెడ్డిగారు చేశారు. కాంపౌండ్సులో వేసిన మన్ను విద్యార్థుల ట్రయినింగ్ నిమిత్తం డంపన్లు చేసి నప్పుడు వచ్చిన మన్ను. కాంపౌండ్ గోడల నిర్మాణం అంచనాల ప్రకారమే జరిగింది. నాగార్జునసాగర్ టన్నెల్ ప్రారంభోత్సవానికి చాల డబ్బు దుర్విని యోగింపబడినదని, అటువంటి ఫంక్షన్స్ అనవసరమని చెప్పారు. ఒకవేళ ఆ ఫంక్షన్ అనవసరం అనుకుంటే నాకేట్టి అభ్యంతరము లేదు. అయితే ఒక మాట చెబుతాను. ఆ ఫంక్షన్ అంతటికి సంబంధించి ప్రభుత్వానికి అయిన ఖర్చు 800 రూపాయలు మాత్రమే. శ్రీ నాగిరెడ్డిగారు దాదాపు 20 వేల రూపా యల వరకు ఖర్చయినదని చెప్పినట్లు నాకు జ్ఞాపకము.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి (మాచర్ల) : కంపెనీవారు ఖర్చుపెట్టారని మాత్రమే నే నన్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : శ్రీ నాగిరెడ్డిగారు కూడ ఆ ఫంక్షన్‌లో పాల్గొనినట్లు నాకు జ్ఞాపకం మాతోబాటు వారూ టీ పార్టీకి వచ్చారు. డ్రామాకు వచ్చారు. నృత్య ప్రదర్శనం చూచారు. సుమారు పదివేల మంది ఆ ఉత్సవాలలో

పాల్గొన్నారు. కంట్రాక్టర్లు ఎంత ఖర్చుపెట్టినారో ఎంక్వైర్ చేయవలసిన అవసరము నాకు లేదు. కంట్రాక్టర్లు అంతకు పదింతలు ఖర్చుపెట్టినా నేను సంతోషిస్తాను. కంట్రాక్టర్లు ఖర్చుపెట్టినందుకు బాధపడేవాళ్ళలో నేను ఒకణ్ణికాను. అయితే వారే ఉద్దేశంతో చేశారు అని అడిగితే ఏమి చెప్పాలి: ప్రతి పనికి ఒక దురుద్దేశాన్ని ఆపాదించి నేను చెప్పలేను. కంట్రాక్టర్లు కొచ్చిన్ నుంచి ప్రదర్శన కారులను తీసుకొని రావచ్చు లేదా సోవియట్ రష్యానుంచి కూడ తీసుకొని రావచ్చు. ఒక మంత్రి వస్తున్నారని తీసుకొనివచ్చి యుండరు. వారు వస్తున్నారనికూడా నాకు తెలియదు. మహాయజ్ఞం వంటి బ్రహ్మాండమైన కార్యక్రమం జరుగుతూవుంటే ఆ నిర్మాణకార్యక్రమంలో పాల్గొనడానికి పట్టణాలనుంచి గ్రామాలనుంచి ఎంతోమంది వెళ్ళారు. అడవులలో వాళ్ళు పనిచేస్తున్నారు. ఎన్నో నెలలబట్టి లేదా సంవత్సరములబట్టి చివరకు తోలుబొమ్మలాట చూద్దామన్నా దిక్కులేకుండా అరణ్య ప్రాంతంలో కాపరం చేస్తున్నారు. వారు ఎంతోమంది కార్మికులు రాళ్ళు రప్పలు ఇసుక మోసి చెమట ధారపోసి రెక్కలు ముక్కలు చేసుకొని అక్కడ శ్రమిస్తున్నారు. అట్టివారు చూచి ఆనందించడానికి ఏ మంత్రి వచ్చారన్న పేరుతోటో ముఖ్యమంత్రి వచ్చారన్న పేరుతోటో ఒక ఇంజనీరుగారు వచ్చేరన్న సాకుతోటో పండిట్ జవహర్ లాల్ గారు వచ్చారన్న పేరుతోటో ఒక నృత్యం ఒక నాటకం ఏర్పాటుచేసినట్లయితే మనం సంతోషించవలసినదేగాని మరొక రీతిగా భావించనక్కరలేదు. మంత్రులు అక్కడకు వెళ్ళినారని నృత్యములు సినిమాలు ఏర్పాటు చేసివుండరు.

హైదరాబాదులో ఢిల్లీలో ఎన్నో నృత్యప్రదర్శనాలు సినిమాలు నాటకాలు మేము చూడవచ్చు. కాని నాగార్జునసాగర్ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు ఇంజనీర్లు చూచి ఆనందించుటకు ఏర్పాటు చేయబడిన ఉత్సవము పట్ల వ్యతిరేకత చూపడం బాగుండలేదు. పెద్దపెద్ద చదువులు చదువుకొని తమయొక్క శక్తి సామర్థ్యాలు ఉపయోగించి పనిచేసేవారికి కొంత రిక్రియేషన్ అవసరం. ఆక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల నిమిత్తం సరియైన క్లబ్ కూడ లేదు. టెన్నిస్ కోర్టు లేదు. బాట్ మింటెన్ కోర్టు లేదు. వాళ్ళకు కావలసిన సౌకర్యములు లేవు. వారు అరణ్య ప్రాంతాలలో నివసిస్తున్నారని మనవిచేస్తున్నాను. కార్మికులకు ఉత్సాహాన్ని ఆనందాన్ని కలుగజేయవలెనని చెప్పేవారు అక్కడ ఇటువంటి ప్రదర్శనలు నృత్యములు నాటకములు ఏర్పాటు చేయవలెనని చెప్పాలి. అందుకు కావలసిన డబ్బును హెచ్చుచేయాలని చెప్పాలి నేను యీ మధ్య యితరదేశాలకు వెళ్ళివచ్చాను. పోలండ్, బల్గేరియా, రుమేనియా, సోవియట్ రష్యా మొదలైన దేశాలు కూడ చూచాను. కమ్యూనిష్టు దేశాలలో కూడ కార్మికుల ఎంటర్ టైన్మెంటు కోసం ఎన్నెన్ని ప్రదర్శనలు

ఏర్పాటు చేస్తున్నారో చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది. వారి ఉత్సాహాన్ని పెంచడానికి వారి ఆరోగ్యాన్ని పెంచడానికి వారి మానసిక స్థాయిని పెంచడానికి వారికి ప్రోత్సాహాన్ని యివ్వడానికి ఆయా దేశ ప్రభుత్వాలు ఖర్చుపెడుతున్న మొత్తములను గమనిస్తే నాకు ఆశ్చర్యమవుతున్నది.

శ్రీ పి. సుందరయ్య : కనీసం వాళ్ళకు గుడిసెలనైనా యిస్తే ఇతర విషయాలు తరువాత ఆలోచించవచ్చు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అది వాస్తవమే. ఆ దేశాలలో కూడ మంత్రులు నివసిస్తున్న భవనాలను కార్మికులు వుండే ప్రాంతాలకు ఎంతో వ్యత్యాసం వుంటుంది. మంత్రుల జీవనస్థాయికి కార్మికుల జీవనస్థాయికి ఎంతో అంతరం వుంటుంది. అది సుందరయ్యగారికి కూడ తెలియనిదిగాదు. వారు యీమధ్యనే విదేశాలకు వెళ్ళివచ్చారు. ఆ అగాధం అక్కడకూడ వుంది. దానిని పూడ్చడానికే మనం ప్రయత్నం చేస్తున్నాము. అయితే నాకు ఒక విషయం అర్థంకావడంలేదు. వేలాది కార్మికులకోసం ఎంతోమంది ఇంజనీర్ల నిమిత్తం; ఒక ఉత్సవం జరిగినప్పుడు కంట్రాక్టర్లు వచ్చి తమడబ్బుపెట్టుకొని ప్రదర్శనలు ఏర్పాటుచేస్తే వారిని అభినందించవలెననే నేను అనుకుంటున్నాను. వారు అటువంటి ఉత్సవాలు ఎక్కువగా చేయాలి. వారి లాభాలను పెంచాలి. వారి లాభంకొరకు కష్టించి పనిచేసే శ్రమికజీవులలో ఉత్సాహాన్ని పెంపొందించ దానికి ఎక్కువగా ధనం వినియోగించాలని చెబుతున్నాను. కార్మికులు శ్రద్ధగా పనిచేసి దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ప్రముఖపాత్ర వహించగలరని నా విశ్వాసం. అందుకుగాను కార్మికులను ఉత్సాహపరచు ఉత్సవాలపట్ల సుముఖభావం వహించవలెనని మిత్రులకు విజ్ఞాపన చేస్తున్నాను.

ఈ ప్రాజెక్టు ఆఫీసులలో ఎంతోమంది ఎన్. జి. ఒ. లు చాలకాలం నుంచి తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్నారని వాళ్ళను శాశ్వతం చెయ్యవలసి వున్నదని సూచన చేశారు. ప్రాజెక్టు పూర్తిఅయినతరువాత మైయింటెనెన్సుకు ఎంతమంది కావాలో అంతమందిని పెరమనెంటు చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయి. ఈ ప్రాజెక్టులో పనిచేసేవారికి 10 పర్సంట్ భత్యం యిస్తున్నారని తక్కినచోట్ల 25 పెర్సెంటు యిస్తున్నారని చెప్పారు. ఇతర ప్రాజెక్టుల వద్ద ఎంతభత్యం యిస్తున్నారో తెలుసుకొని యిక్కడకూడా పునఃపరిశీలన చేయవలసినదని కంట్రోలు బోర్డువారిని కోరడం జరిగింది. వారు దీనిపైన ఒక నిర్ణయంకూడ చేసినారు. Central Work Shops Factory Act ప్రకారం నడవడంలేదని, అందులో పనిచేసేవారికి promotions increments సరిగా ఇచ్చుటలేదనే విషయము నాగిరెడ్డిగారు చెప్పారు. Work Shop

కూడా Factory Act క్రింద తీసుకొనిరావడం జరిగింది. ఈ విషయంలో ఏవైనా లోపాలు ఉన్నయెడల, చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడుతాయి. రెండుపందల ప్రమాదముల కేసులలో compensation ఇంకా ఇవ్వలేదని కూడ నాగిరెడ్డిగారు చెప్పారు. కొన్ని కేసులు, దీనికి సంబంధించినంత వరకు, Commissioner గారి ఉత్తరువుల కొరకు, కొన్ని కేసులు Medical Officers యొక్క report కొరకు pending లో ఉన్నాయి. త్వరలో పూర్తి చేయుటకు చర్య తీసుకోబడుతుంది. Engineer's Office లో పనిచెసే గుమాస్తాలకంటె A. G. Office లో పనిచేసేవారు కేంద్ర ప్రభుత్వము క్రిందికి వస్తారు కాబట్టి వారికి ఎక్కువ జీతాలు ఉన్నాయి అనేటటువంటి విమర్శకు తావు ఇక్కడ అట్టే కన్పడుటలేదు. Employment Exchange ఉన్నప్పటికినీ దానిద్వారా గాక బయటివారికి ఉద్యోగాలు ఇస్తున్నారనేటటువంటి ఆక్షేపణ తెలిపారు. కొత్త ఉద్యోగాలు అన్నిటికికూడ మాకు సంబంధించినంతవరకు ఇప్పటికీ Employment Exchange వారు ఇచ్చినటువంటి list లో నుంచే తీసుకోవడం జరిగింది. Engineering Department లో కొత్త ఉద్యోగులను వేయలేదని తమకు మనవిచేస్తున్నాను, ఏదో Employment Exchange వారిని నిర్లక్ష్యం చేసినట్లు ఉద్యోగులను ఇక్కడ ప్రభుత్వంవారు లేకపోతే ఇంజనీర్లు పక్షపాతంతో వేస్తున్నట్లు ఒక lecture ఇచ్చారు. అటువంటిదేమీ చేయలేదని Engineering Department కు సంబంధించిన administrators చెప్పుతున్నారు. మరి దేనిలో ఎక్కడ ఎంత తేడా ఉన్నదో చెప్పడానికి వీలు లేకుండా ఉన్నది. దానిపైన ఇప్పుడు వచ్చిన information మాత్రం మీకు చెపుతున్నాను. ఆ విషయంలో rules కు వ్యతిరేకించి చేసినటువంటిది ఏదైనా ఉంటె దానికి సంజాయిషీ కోరడమే కాదు దానికి కావలసిన పరికరాలన్నీ తెప్పించి అవసరమైన చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను. విజయపురిలో పనిచేస్తున్నవారిలో 70 వంతు వారికి మాత్రం గృహవసతి కలుగజేసినారు గాని మిగిలినవారిగతి ఏమిటి అని నాగిరెడ్డిగారు ప్రశ్నించారు. ఇటీవలనే Control Board వారు అందరికి గృహవసతి కలుగజేయవలెననే నిర్ణయానికి వచ్చారు. 75 percent అంటె, అప్పటికి అంతవరకే సాధ్యమైంది కాబట్టి అంతవరకు చేయగలిగారు. ఎంతమందికి కట్టించడానికి సాధ్యమవుతుందో అంతమందికి కట్టించి తక్కినవారికి కూడ క్రమేణ కట్టడానికి పూనుకొంటారు గాని 75 percent అన్నారుగనుక, అంతమందికే ఉంటాయి. తక్కినవారికి ఏమి ఉండవు. గుడిసెలుకూడా లేకుండ ఉంటుందని కాదు. అందరికి కూడ గృహవసతి గలుగజేయాలనే నిర్ణయానికి వచ్చారు. అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. లంకమూరు labour colony లో ఒక్కొక్క మజదూరికి 10 అడుగులు పొడవు, 10 అడుగులు వెడల్పు మాత్రమే స్థలం చూపిస్తున్నారని

ఈ కొంచెము ఏమి చాలుతుందని అన్నారు. ఆ స్థలంమాత్రమే కాక పంచ పాళీలు రెండుప్రక్కల వేసుకోడానికి వీలు ఉన్నది. ఇంటిలోపల ఇప్పటివంటి గర్భానికే ఆ కొలతలు గాని, వరండాలు కలుపుకొనికాదని మనవిచేస్తున్నాను. అట్లా చాలమంది వేసుకొన్నారు కూడను. ఇంకా వదల్చుచేయవలసిన అవసరమున్నదని కూలీలు అనుకొంటె అక్కడ స్థలాన్నిబట్టి అందరికి సరిపోయేస్థలము దొరికేటట్లయితే ఇంకా హెచ్చుచేయడానికి ఏమీ అభ్యంతరం లేదు. **Current Charges** 10 నయాపైసాలనుంచి పెంచే ప్రతిపాదన ఉన్నదని అన్నారు. కాని అటువంటి ప్రతిపాదన ఏమీలేదని తమకు మనవిచేస్తున్నాను. చౌకడిపోలు **Co-operative stores** ప్రాజెక్టులలో ఏర్పాటు చేయుటగురించి చెప్పారు. అవి అవసరమైనయెడల తగుచర్య తీసుకొంటాము. చౌకడిపోల అవసరమున్నదని అక్కడికి నేను వెళ్ళినప్పుడు కార్మికులందరినుండి విన్నాను. ఆ విషయం గురించి ఇంజనీర్లతో చర్చలుకూడ చేశాను. త్వరలో చౌకడిపోలు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదనే అనుకొంటాను. అయితే చౌకడిపోల సిద్ధాంతము అన్నిచోట్ల కావలెనని వస్తే, దానివల్ల ఏమేమి **implications** ఉన్నాయో దాన్నికూడా చూస్తాము. కాని వాటి అవసరాన్నిమాత్రం గుర్తించానని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

తరువాత షేక్ మౌలా సాహెబ్‌గారు ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలవలో ఒక **drop** ఏర్పాటుచేసి విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేయుటకు ప్రయత్నములు జరుగుతున్నవి. కాబట్టి ఎత్తుప్రదేశములకు నీరు పారేటట్లు కాలవలను ఎత్తుగా తీసుకొనిపోయి, ఇంకా అవసరమైనయెడల ఇంక మెరక భూములకు **pumping** పద్ధతిపెట్టి ఆవిధముగా చేయాలని చెప్పారు. కుడికాలవలో **drop** తీసివేసి కాలవను సాధ్యమైనంత ఎత్తుగా తీసుకొచ్చి వెళ్ళుటకు **alignment** మార్పు చేయబడుతున్నది. **High level** ఆనకట్ట నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా సాగుకావడానికి ఉద్దేశించి చేస్తున్నారు. నాగార్జునసాగర్ **Dam** మరియు కుడికాలవ నెల్లూరుజిల్లాకు నీరు అదనంగా వచ్చేటట్లు నిర్మించాలని చెప్పారు. **Tunnel** తప్ప మిగతావి అన్నీ లదనుగుణ్యంగానే జరుగుతున్నవి **Tunnel** విషయంలో కూడ ప్రయత్నాలు చేస్తున్నాము అనేవిషయం ఇంతకుముందు నేను చర్చకు ఇచ్చిన సమాధానంలో చెప్పాను. నెల్లూరుజిల్లాలో కుడికాలవ ఏగ్రామాలకు లాభదాయకంగా ఉన్నదో తెలియలేదు అనే విషయిం చెప్పారు. దర్యాప్తు పూర్తికాగానే ఆ వివరాలన్నీ ప్రకటిస్తారు. పలువిధములైన **alignments** అన్నికూడ పరిశోధన జరుగుతున్నాయి. అవి పూర్తి కాగానే ప్రకటిస్తారు. వాటిని రహస్యంగా పెట్టుకోరు. శ్రీ నరసింగరావుగారు చిన్నతరహా పథకాలకు 20 కోట్లకుగాను 5 కోట్లే సూచించారని చిన్న పథకా

లకు కనీసం సగంధనమైనా ఇవ్వవలెనని పెద్ద ప్రాజెక్టుక్రింద ఒక ఎకరాకు ఎక్కువ ఖర్చుఅవుతుందని, పెద్ద ప్రాజెక్టులనుంచి చిన్నవాటికి నిధులు direct చేయాలని చెప్పారు. తక్కువవర్షము కురియు ప్రాంతాలలో చెరువు నిండుటకు ఆస్కారంలేదు. అటువంటిచోట మధ్యతరగతి, పెద్ద ప్రాజెక్టులు, ఇతరచోట్ల కురిసే నీరును ఉపయోగించుటకై నిర్మించడానికి వీలు అవుతుంది. వర్షాలు ఎక్కువకురిసి చెరువులు నిండడానికి అవకాశం ఉన్నచోట చిన్న పథకాలు తీసుకొనడానికి వీలు అగును, కాబట్టి పెద్దప్రాజెక్టుల నిర్మాణంకూడ అవసరమే ఈ విషయమై నేను ముందే ప్రతిపక్ష నాయకులైన సుందరయ్యగారియొక్క సూచనలకు సమాధానంగా చెప్పాను. వారితో నేను ఏకీభవిస్తూ చెప్పాను.

శ్రీ పి. సుందరయ్య : లెక్కల ప్రకారం చూస్తే చిన్న ప్రాజెక్టులకు ఎకరాకు 600 రూపాయలు ఖర్చు అవుతూంది. medium and major projectsకు ఎకరాకు 4, 5 వందల ఖర్చు అవుతూంది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అందుచేతనే ఆ విషయంలో మీతో ఏకీభవించే చెప్పుతున్నాను. వ్యతిరేకించి చెప్పలేదు.

శ్రీ పి. సుందరయ్య : వ్యతిరేకించారని కాదు. వారి లెక్కలలో చిన్న ప్రాజెక్టులకు తక్కువ అవుతుంది అంటే, అదికాదు, actual గా లెక్కల ప్రకారం ఇదివరకు చేసినదాన్ని బట్టి medium, major projects కు ఎకరాకు 4, 5 వందలు నీటి సరుపాయానికి ఖర్చు అవుతూంది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : చిన్న తరహా ప్రాజెక్టుక్రింద ఒక ఎకరాకు 600 అవుతున్నమాట నిజమే. పెద్దతరహా ప్రాజెక్టులకు ఎకరాకు ఖర్చు ఎక్కువ అవుతుందని అనుట సరికాదు, అదే నేనూ చెపుతూ ఉంటిని ఇప్పుడే. పెద్దతరహా Reservoirs లో నీరు నిలువచేసే పథకాలకంటే చాల తక్కువ అవుతున్నది. చిన్న తరహా పథకాలు రెండు రకాలు. (1) storage చేయుటకు వీలైనవి, (2) అనకట్టవల్ల నీటిపారుదల చేసేవి, దీనిలో రెండవతరహా పథకాలు మాత్రమే major schemes కంటె చౌక. . కాబట్టి అన్ని చిన్నతరహా పథకాలు major పథకాలకంటె చౌక అని చెప్పే సిద్ధాంతం సరియైనది కాదు. తరువాత సుందరయ్యగారు చెప్పినటువంటి విషయాలను మొదటిలోనే తీసుకొని నేను చెప్పగలిగినటువంటివి చెప్పాను. తరువాత గోదావరి, కృష్ణా జిల్లాలలో సుమారు 10 లక్షల వ్యయంతో పరిశోధనపు గొట్టాలవిషయం వారు మాట్లాడినారు. గొట్టాలద్వారా నీటి పారుదల ప్రణాళికలు, నదులు, వాగులవల్ల నీరు ఉపయోగించే పథకాలు మాత్రమే తయారుచేశారుకాని భూగర్భంనుంచి నీరు వినియోగించే పథకం తయారు కాలేదు అనేటటువంటి విషయం వారు చెప్పారు.

వాస్తవానికి గోదావరి, కృష్ణా జిల్లాలలో సుమారు 10 లక్షల వ్యయంతో పరిశోధనపు గొట్టపు బావులు. **Exploratory Tube Wells** కొన్ని త్రవ్వించడం జరిగింది. మూడవ ప్రణాళికలో వీటిని నిర్మించుటకు ప్రతిపాదన జరిగింది. కోస్తా జిల్లాలలో చిత్తూరు జిల్లాలో ముఖ్యంగా కొన్ని బావులు త్రవ్వడానికి మూడవ ప్రణాళిలో నమోదు చేయడానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో, అన్ని జిల్లాలలోకంటె హెచ్చుగా బావులు వుండడం జరిగింది. అందుచేత వాటికి సహాయకారిగా ఏవ చర్యలు తీసుకొంటే బాగుంటుందనే విషయం గురించి చాల తీవ్రంగా ఆలోచనలు చేయడమే కాదు చర్యలుకూడ తీసుకొన్నారు. అవి జరుగుతున్నాయి. **Irrigation** ప్రణాళికల గురించి మన రాష్ట్రములో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొనుటకు ఈ ప్రకారంగా 40 సంవత్సరాలు పట్టుతుందేమో 25 సంవత్సరాలలో పూర్తి చేసుకొంటే బాగుంటుందని చెప్పారు. 25 సంవత్సరాలలో పూర్తి అయితే సంతోషమే. 10 సంవత్సరాలలో అయితే అంతకంటె సంతోషం, కాని అవడానికి, ఏమేమి మార్గాలు ఉన్నాయి. అవసరమైతే శాసనాలద్వారానైనా, కొంచెము నిర్బంధమైన చేసి ప్రజానీకంనుంచి సహకారం రాబట్టుకొని ఈ పథకాలు త్వరగా చేపట్టవలెనని సూచనప్రాయంగా వారు తెలియజేశారు. నాకేమీ అభ్యంతరం లేదు, అదే గనుక శాసనసభ యొక్క అభిప్రాయమైతే ఏదైనా ఒక పరిస్థితిలో అట్లాంటి శాసనం చేయవలసివస్తే, దానిని సమర్థించే వారిలో నేను ఒకడుగా ఉంటానని మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో సాముదాయకమైనటువంటి లాభానికి, దేశ పురోభివృద్ధికి ఒక శాసనం చేయవలసివస్తే దానికి సందేహించ నవసరం లేదని తమకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : నేను ప్రజలందరిమీద ఆ భారము వేయాలని చెప్పలేదు. బాగా భూములు ఉండి, పనిచేయకుండా ఉండేవాళ్ళమీద వేయాలన్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అయితే బాగా భూములు ఉన్నవారి సంఖ్య ఎంత ? తక్కువ భూమి ఉన్నవారియొక్క సంఖ్య ఎంత ? బాగా ఉన్నవారి మీదనే వేసేటట్లయితే, దేశ పురోభివృద్ధికి 10 ఏళ్లు కాదు 25 ఏళ్ళు కాదు, బహుశా నూరు ఏళ్లలోనైనా మన కార్యక్రమాలు పూర్తిచేయగలము అనే నమ్మకం నాకు వ్యక్తిగతంగా లేదు

దానిని పరిశీలన చేయవలసి ఉంటుంది. ఇంతవరకు నేను చెప్పగలిగిన సంగతులు, అందరికీ వివరంగా యివ్వగలిగిన సమాధానాలు యిచ్చాను. ఎక్కువ కాలం తీసుకొన్నందుకు క్షమించాలి. ఈ డిమాండుమీద ఎక్కువమంది పాల్గొ

నడమే గాక, హెచ్చుసంఖ్యలో సూచనలు చేశారు. కొంత విమర్శనాభాగం ఉన్నప్పటికీ, చాల నిర్మాణాత్మకమైన సూచనలు ఉన్నవి. సందేహాలు ఉండటం సహజం, సందేహాలు ఉన్నప్పుడు, వాటిని నివృత్తి చేయడంకూడ సహజం. అందుచేత కొంత ఎక్కువకాలం తీసుకొన్నాను. అందుకు మన్నిస్తారని ఆశిస్తున్నాను. తమరు నాకు యీ అవకాశం యిచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రాజెక్టు కార్యక్రమాలలో పనిచేస్తున్న మొత్తము పెద్ద, చిన్న, అందరు ఇంజనీర్లకు, కార్మికులకు, తమద్వారా, ఈ హౌసు ద్వారా అభినందనలు తెలుపుతున్నాను. పెద్దపెద్ద నిపుణులను, ఇంజనీర్సును, చిన్న ఇంజనీర్సును, కార్మికులు ఎవరైతే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు కారకులో, ఎవరైతే తమ జీవితాలు ధారబోస్తున్నారో, పాపము! అమాయికత్వం వల్లనో, అజ్ఞానంవల్లనో, లేక బానిసత్వంలో యిన్ని సంవత్సరాలుగా కృంగిపోయిన జాతికి సంబంధించినవారు కావడంవల్లనో, మన దేశాభివృద్ధికి కార్యక్రమాలు చేస్తున్నామనేభావం వారికి పూర్తిగా ఉన్నా, లేకపోయినా, చేస్తున్నారు. ఈ దేశంలో పదిబస్తాలు ఎక్కువగా పండితే, లేక ఒక వంతెన నిర్మాణము పూర్తిఅయితే, ఒక ప్రాజెక్టు పూర్తిఅయితే, ఒక రోడ్డు పూర్తి అయితే, ఒక ఆసుపత్రి పూర్తిఅయితే, లేక విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఒక కార్యక్రమం పూర్తిఅయితే వాటిలో పాల్గొన్న కార్మికులను ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను. ఎంత నైపుణ్యం ఉన్నా, ఎన్ని క్వాలిఫికేషన్సు ఉన్నా, ఎంత పరిజ్ఞానం ఉన్నా, మానవశక్తిని realise చేసి, దేశభక్తిద్వారా, పరిపూర్ణ ప్రోత్సాహముతో వారిని ముందుకు తీసుకువెళ్లుటద్వారా, దేశాన్ని పునర్నిర్మాణము చేయగలుగుతామనే నమ్మకం కలిగినవాడిని. అయితే లోపాలు ఉన్నవి. వారి జీవన ప్రమాణములో గాని, సౌకర్యములో గాని, సహాయం చేయవలసిన అవసరం ఉన్నది. నాకు చాల దుఃఖముకలుగుతుంది నాగార్జునసాగర్ ప్రాజెక్టులో గాని, ఇతర ప్రాజెక్టులోగాని, (సుందరయ్యగారు చెప్పినమాట వాస్తవమే) అక్కడఉన్న కార్మికుల గుడిసెలు, వసతులు చూస్తే దుఃఖము వస్తుంది. అవి బాగుచేయుటకే ఈ ప్రాజెక్టు కట్టుకొంటున్నాము. దేశసంపద పెరిగితే ఎక్కువ పంటలుపండి. సంపద, శక్తి, ఎక్కువ అయితే, వారి నిరుద్యోగం బాపడానికి జీవనప్రమాణం హెచ్చు చేయడానికి, ఇది ఒకటే మార్గం, రెండోది లేదు. ఆ దృష్టితో ఈ కార్యక్రమాలు చేసుకొంటున్నాము. దారిద్ర్యంలో, పేదరికంలో కష్టాలలోకూడ ఈ కార్యక్రమాలను సాగిస్తూ, ఆ మహాయజ్ఞంలో సమిధలుగా ఉపయోగపడుతున్న కార్మిక ప్రజానీకానికి అందరికీ మీ ద్వారా, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు సమగ్రంగా, చక్కగా, విపులంగా విషయాలన్నీ చెప్పారు. వారిని నేను అభినందిస్తున్నాను.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(ఇంతవరకు రాష్ట్రములో క్రియేట్ చేసిన ఇరిగేషన్ పొటెన్షియాలిటీని వినియోగించుకొని భూమిని పూర్తిగా సాగులోనికి తేనందున.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(రాష్ట్రములో పెద్ద ప్రాజెక్టులన్నిటికి వివిధ పార్టీల శాసన సభ్యులతోను సలహాకమిటీల నేర్పరచి, పనిని సక్రమముగా, సకాలంలో జరుగునట్లు, ప్రభుత్వము యింతవరకు చర్య తీసుకోనందుకు గాను.)

The motion was negatived.

Sri G. Yellamanda Reddy pressed for division.

The House divided.

Ayes : 28. Noes : 91.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పోజపురం ప్రాజెక్టు, సప్లయి ఛానల్ వెడల్పుచేసి, ఆనకట్టమీద తలుపులు ఎత్తుపెంచి ప్రాజెక్టుకు సకాలములో నీరు అందునట్లు చేయవలసి యున్నది. కాని యింతవరకు సక్రమమైన చర్యలు తీసుకోనందుకుగాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పామూరు 'పాతచెర్వును' కట్టను పెంచి, క్రిందనున్న ఆయకట్టునంతా సాగులోకి తెచ్చుటకు గాను, ఎన్ని రిప్రజెంటేషన్సు రైతులు చేసినను, ఇంతవరకు తగినచర్య తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పరువారిపల్లె దగ్గర పాలేటిపై రిజర్వాయరు నిర్మించుటకు, ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి కూడా, ఇంతవరకు శాంక్షను చేయనందుకుగాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పెదచెర్లపల్లి గ్రామచెరువునకు నేరెళ్ల వాగు నుంచి సప్లయి ఛానల్ వేయుటకు గాను యింతవరకు ఎట్టి చర్యలు తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు గాను కావలసిన అధిక మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వము పదేపదే అడిగినా, కేంద్రము నిరాకరించిన విషయము చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(రాష్ట్రములో అన్నివిధాలా పనిపూర్తి అయిన ప్రాజెక్టు కొద్దిపాటి, ఉక్కు, ఇనుము కేంద్రము సప్లయి చేయనందునను, వేలఎకరాల భూమి సాగులోకి రానందున కలిగిన నష్టమును గురించి చర్చించుటకు.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకా, చేజర్ల కొత్తకాల్వను 1948-49 సంవత్సరం ప్రారంభించి, అందుకు గాను సుమారు రూ. 70,000 ఖర్చుయిప్పటి వరకు అయినా సదరు పనిని పూర్తిచేసి ఏ మాత్రము భూమిని మాగాణి సాగు క్రిందకు తేనందుకు అసమ్మతి తెలియచేయుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు గ్రామములోని 4,000 ఎకరములు పాతభూములకు మురుగునీటి సౌకర్యములు ఒనగూర్చి సదరు భూములను పేదలకు పంచుటలో జాప్యము జరుగుచున్నందుకు అసమ్మతి తెల్పుటకు )

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, సిద్దిపురం, దువ్వూరు, వడమటిపాలెం వెంగారెడ్డిపాలెం గ్రామాల పేదలకు రాజకీయ బాధితులకు యిచ్చిన

భూములకు నీటి వసరులు, మురుగునీటి పథకములు ఒనగూర్చుటలో జాప్యము నకు అసమ్మతి తెల్పుటకు గాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, తరుణవాయి గ్రామ పెదిలు సాగు చేయు సుమారు 40 ఎకరములకు నీటి పారుదల కాలువ ఏర్పాటుచేయుటలో గత 16 సంవత్సరములుగా ఆలస్యము జరుగుచున్నందుకు గాను అసమ్మతి తెలుపుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, జవ్వల దిన్నెమజర వెన్నరాయుని పాలెం హరిజనులకు సుమారు 90 ఎకరములకు నీటిపారుదల వసర్లు మురుగు నీటి కాలువను ఏర్పాటు చేయుటలో గత 40 సంవత్సరాలుగా జాప్యము జరుగుచుండుటవలన సాలుకు సుమారు 100 పుట్ల ధాన్యము వృధాగా పోవు చున్నందున అసమ్మతి తెలియజేయుచూ ఇప్పటికైనను సత్వరచర్యలు తీసుకొని మురుగునీటి కాలువను ఏర్పాటు చేయమని కోరుటకు,)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, గూడూరుతాలూకా పురిటిపాలెం గ్రామము హరిజను లకు చెందిన సుమారు 40 ఎకరముల భూమి మాగాణికి లాయకైయుండి, సుమారు గజము దూరములో నీరు సమృద్ధిగా ఇవ్వగల పారుదల కాల్వ ఉండి కూడ సదరు 40 ఎకరములకు నీరు పారించుటలో ప్రభుత్వము విఫలమై సాలుకు సుమారు 60 పుట్లధాన్యం పండించుటకు సహాయపడక పోయినందుకు అసమ్మతి తెలువుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా డగదర్తి కాల్వను పరిశీలనచేయు రామి వరము, సవటపుత్తేడు, బట్రకాగొల్లు, క్రొత్తపల్లి, కొరగుంట, అనంతవరము గ్రామాదులకు నీటివనరులు కల్పించమని కోరుటకు.)

The motions were negatived

9

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(To express disagreement for the poor achievements under minor irrigation works pertaining to bringing of dry land under wet cultivation in the State.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(To express disagreement for poor achievements pertaining to draining of dry land under wet cultivation, formation of feel channal utilisation of water stored in tanks which delays of schemes investigations, revised estimates, on almost all original estimates.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, పెన్నార్ ఆనకట్ట సిస్టముక్రింద ఉన్న అనేకచెరువులు ముఖ్యముగా నెల్లూరు, కోవూరు తాలూకాలలో ఉపయోగములేని చెరువులను ఎత్తివేసి పదరు భూములను పేదలకు పంచిపెట్టుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా వప్వేరు కాలువక్రింద ఆయకట్టు పెరుగుదల దృష్ట్యా దాని తూములు కాలువలు తగురీతిగా అభివృద్ధి పరచనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, సంగము డెల్టాక్రిందఉన్న కనిగిరి, రిజర్వాయరు పూడికలో ఉన్నందున అందుకుగాను కాలువలు చెఋవుకట్ట తూములు రిమోడలు చేయు స్కీము జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, రాపూరుతాలూకా తోచాము గ్రామమువద్ద పిన్నేడు అను స్కీము 800 ఎకరముల కొరకు ఉద్దేశించబడినది. 1936 సంవత్సరము నుండి యింతవరకు పూర్తి కాకుండ ఆలస్యమగు చున్నందుకు.)

**The motions were negatived.**

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలంచేసే పోచంపాడు ప్రాజెక్టును యింతవరకు మొదలు పెట్టుటకు ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు.)

The motion was negatived.

Sri P. Chokka Rao pressed for a division

The House divided.

Ayes: 28 Noes: 92

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 2.35,93,300 for Irrigation by Rs. 100

(పోచంపాడు నీరు రానటువంటి కరీంనగరం తాలూకా ప్రాంతానికి చెందిన శింకరాయ ప్రాజెక్టును పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వం సర్వే చేసి వప్పటికీ ప్రభుత్వము అట్టి ప్రాజెక్టును కనీసం మూడవ పంచవర్ష ప్రణాళికలో నైన తీసికోనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by . Rs. 100

(కరీంనగరం తాలూకాకు చెందిన శనిగరం ప్రాజెక్టులోకివచ్చే నీటి కాలువ చెడిపోయినందులకు ప్రాజెక్టు సమయములో నిండటంలేదు. దానివలన చాల నష్టం జరుగుచున్నది. అట్టి చిన్న విషయాన్ని కూడా ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నందులకు గాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Itrigation by Rs. 100

(పోచంపాడు నీరురానటువంటి పరిసల్లి తాలూకా ప్రాంతానికి చెందిన అనంతరం ప్రాజెక్టును పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వం సర్వేచేసి అనుమతి పొందినటువంటి ప్రాజెక్టును యీ ప్రభుత్వం అట్టి ప్రాజెక్టును మూడవ పంచ వర్ష ప్రణాళికలోనైన తీసికోనందులకు.)

The motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(సూర్యాపేట తాలూకా మామిండ్లమట్ట, ముకుందాపురం గ్రామాల మధ్య పాలేరునదిపై ఆనకట్ట నిర్మాణానికై జిల్లా ఇంజనీర్లు సూచించిన పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసీ ప్రాజెక్టు నిర్మాణం ఆరంభమై 6 సంవత్సరములు గడిచినప్పటికి ఇంకను 5 వేల ఎకరాలకుమించి నీరు యివ్వలేకపోవటం గురించి, ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానందుకు)

The motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(For not constructing an anicut across the Tammaleru river to divert the water into the pokur tank supply channel, Kandukur taluka, Nellore district.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(For not excavating the left bank channel of the Rallapadu project to supply water to the seven taluks of V. R. Kota, Viswanadhapuram, Sakavaram etc. of Kandukur taluk, Nellore District.)

The motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరి డెల్టాలో తలపెట్టిన రీమోడలింగు స్కీమును పూర్తిచేయక పల్లపుభూములు వెనుక, మెరకభూములు మొదలు సాగయ్యే వికృతపరిస్థితులు కొనసాగుతూన్నందున బ్రీచ్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించుతూన్నందున.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరి డెల్టాలో తలపెట్టిన లోకల్ డ్రైనేజి స్కీము పునః పరిశీలన నిర్దిష్టమైన సూత్రాలపై ఆధారపడిగాక పాక్షిక వైఖరులు పొడచూపుతూ ఉన్నందున.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరిడెల్టాలో మురుగునీటి వనరుల మరమ్మత్తులకు అవసరమైన ధనాన్ని కేటాయించక నోటిముందుకు వచ్చిన పంటలను నీటిపాలు చేస్తూన్నందున.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(To criticise the delay in administrative procedure of the Departments in sanctioning the huge amount of the gigantic Nagarjunasagar Project.)

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,35,93,000 for Irrigation by Rs. 100

(To criticise the Government for not allowing the right canal of Nagarjunasagar Project at the capacity of 21,000 cusecs and for not declaring the whole work as one stage.)

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya pressed for a division

The House divided.

Ayes: 28. Noes: 92.

The motion was negatived

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(పంటలకు భీమా పథకమును ప్రభుత్వం అమలు పరచనందుకు.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(భువనగిరి తాలూకాలోని మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన గంధమల్ల చెర్వును ఇంతవరకు పూర్తిచేయకపోవుటను గురించి చర్చించుటకై.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(భువనగిరి తాలూకాలో కొన్ని కుంటలకు ప్రజలు 4 వ వంతు చెల్లించినను ఇంతవరకు పూర్తిచేయకపోవుటను గురించి )

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గండ్లుపడిన చెరువులు బాగుచేసే సందర్భంలో 3 అడుగుల ఎత్తును తగ్గించి నీళ్ళు తక్కువస్టాకు చేయుటను గురించి చర్చించుటకై ప్రత్యేకముగ భువనగిరి తాలూకాలోని కొలనాపాకలోని కొత్తచెరువు రెండవమత్తడి గురించి చర్చించుటకు )

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నల్లగొండజిల్లా, సూర్యాపేట తాలూకాలో సాలిపేటదగ్గర మూసి ప్రాజెక్టును పూర్తిచేయక జాగుచేస్తున్నందుకు.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసీప్రాజెక్టు ఎంప్లాయీస్, మెకానిక్సు ట్రాన్సుపోర్టు వర్కర్సు టి. ఎం. ఎస్. మరియు గ్యాంగు కూలీలకు 6 రూపాయలు తాత్కాలిక కరువు బత్తెం ఇవ్వకుండ ఆపినందులకు చర్చించుటకుగాను.)

(ప్రాజెక్టు ఎంప్లాయిస్ మరియు కంట్రాక్టు లేబరుకు ప్రభుత్వం ప్రకటించిన శెలవులు, పండుగలు మొదలగునవి వర్తింపకపోవడం, దినానికి ఇన్ని గంటలన్న పరిమితి లేకుండా పనితీసుకొను ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసీ ప్రాజెక్టు ఎంప్లాయీస్‌కు రూల్సు ప్రకారము పెరగాల్సిన యింక్రిమెంట్సు పెంచకపోవటం గురించి చర్చించుటకుగాను.)

(మూసీప్రాజెక్టు డాంపై కార్మికులు రాళ్ళు, ఇసుక మోయుటకై వేసిన కట్టుపందిర కూలి 40 మంది కార్మికులు డాంపైనుండి పడి తీవ్ర గాయాలకు గురియైన పరిస్థితులను చర్చించుటకుగాను.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతంలో మీడియమ్ ప్రాజెక్టుల నిర్మాణం ముఖ్యంగా పోచంపాడు నాగార్జునసాగర్ వగైరా పెద్ద ప్రాజెక్టులతో ఏమాత్రం లాభం కాని ప్రదేశాలలో త్వరగా జరగాలనే ధోరణి లోపించుచున్నందుకు విచారం తెల్పుతూ.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నదీజలాలు ఆధారంగా కాల్వలు త్రవ్వుకుంటూ మాగాణి సేద్యంచేసె రైతులకు ఆ యా కాల్వలకు గండ్లు పడితే వాటి మరమత్తులకై శ్రద్ధ తీసుకో నందుకు నిరసన తెలుపుతూ.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs 100

(ఇరిగేషన్ డిపార్టుమెంటులో జరుగుతున్న దుబారా ఒకవైపు వుండగా ఈ శాఖలో జరిగే పనులకు అనేక టెక్నికల్ ఇబ్బందులు కల్పిస్తూ యీ శాఖ ఉద్యోగులు తమవద్దకు మొరతో వచ్చేవారలను వేలసార్లు తిప్పటం పిసిగించటం చాల శోచనీయంగా వున్నందుకు నిరసన తెలియచేస్తూ.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతంలో గండ్లు పడిపోయిన చెరువుల కుంటల నిర్మాణంలో కాలయాపన జరుగుతున్నందుకు విచారం తెలియచేస్తూ.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

That the Government be granted a sum not exceeding Rs. 2,35,93,300 under Demand No. IX - Irrigation.

The motion was adopted and the grant made.

*DEMAND No. XXXIX—Capital outlay on Irrigation Rs. 7,94,50,100*

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరి ఆనకట్టపై తలుపులు పెంపుచేయుటకు వలయు మొత్తము ధనాన్ని కేటాయించనందుకు, జాతీయాదాయం దృష్ట్యా దీనికయ్యే మొత్తం ఖర్చును ఒక సంవత్సరంలో కనీసం 15 లక్షలు బస్తాలు ధాన్యం అదనంగా పండించుట ద్వారా ఆదా చేయగలదనే విషయాన్ని కేంద్రానికి తెలియ చెప్పనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(అతి పుష్కలమైన గోదావరీ నదీజలాల సత్వర సద్వినియోగమునకు సర్వే చేయబడియున్న ఏ ఒక ప్రాజెక్టును నిర్మించ తలపెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరి పటికట్టలు పెంపుచేయుటలో ఆ యా స్థానిక పంచాయతీలకు పని నిర్వహాణ బాధ్యతలు ఇచ్చి ప్రజా చొరవను స్థానిక సంస్థల బాధ్యతలను పనుల కట్టుదిట్టాలను పెంపుచేయు విధానమును లక్ష్యము చేయనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరినదీ గర్భమును ఆనుకొని పటికట్టవున్న స్థలాలలో రివిట్ మెంట్ ఆవశ్యకతను గుర్తించక మట్టితో దఫదఫాలుచేసి ధనమును దుర్వినియోగ పర్చుతూన్నందున.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(అతి ఉన్నత లాభాన్ని అనతికాలంలోనే ఇవ్వగల, అన్ని అంచనాలు పూర్తికాబడి సిద్ధంగాగల పతేరు ప్రాజక్టును కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి దాని నిర్మాణమునకు పూనుకొననందున.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(ఈ శాఖలో ఉద్యోగుల యింక్రిమెంటులలో జరుగుతూన్న ఘటనలవల్ల నిజాయితీపరులు, ఉత్సాహవంతులు, శేశక్తిగలవారు నిరుత్సాహపడి చాల మంది ఉద్యోగములకు రాజీనామా నిస్తూఉన్నందున.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(For discussing the policy of improving the Eleru Irrigation system in East Godavari district (Pithapuram and Peddapuram taluks).

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

That the government be granted a sum no exceeding to 1,33,69,000 under Demand No. XXXIX Capital Outlay on Irrigation.

The motion was adopted and the grant made.

### *DEMAND No-XLIII—Capital Outlay on Multi-purpose River Schemes Rs. 9,01,79,000*

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 9,01,79,000 for Capital Outlay on Multipurpose River Schemes by Rs. 100

(To impress upon the Government to allot fifteen crores this year for Nagarjunasagar Project.)

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

That government be granted a sum not exceeding Rs. 9,01,79,000 under Demand No. XLIII-Capital Outlay on Multipurpose River Schemes.

The motion was adopted and the grant made.

*DEMAND No. XXVII—Welfare of Scheduled Castes and Tribes Rs. 3,15,97,200*

*Minister for Social Welfare (Smt. Masooma Begum)* : On the recommendation of the Governor, I move Sir, that the Government be granted a sum not exceeding Rs. 3,15,97,200 under Demand No. XXVII-Welfare of Scheduled Castes and Tribes.

*Mr. Speaker :* Motion moved.

**Smt. Masoom Begum*: I would like to say a few words. Social Welfare is really a warfare to eradicate untouchability, remove castecism and raise the standards of living of Scheduled Castes and Scheduled Tribes, who hitherto have been living a life which we certainly cannot be proud of. Gandhiji had once said I would rather with Hinduism die than castecism live and I may assure Sir, that every effort is being made towards that end as we are dedicated to a casteless and classless society and work towards a socialistic pattern of society. Government of India too is interested and we are indeed thankful for the various schemes it has been sponsoring. Recently at the Social Welfare Ministers' Conference I was able to convince the Hon. Home Minister of the need of 10 lakhs for opening more Corporation godowns and expand the Scheduled Tribes Finance and Development Co-operatives of the districts and I am glad to report that it has been sanctioned. A policy note on the demand has been distributed to all the members and I do not wish to take more time of the House. I assure the hon. Members who have tabled cut motions on this Demand that I will do my utmost help in all ameleorative measures and request them to be generous and withdraw all the cut motions on the assurance I have given. Thank you Sir.

*Sri S. Vemayya :* I beg to move.

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా, ఎలమంచిలిలోని హరి జనులు స్థాపించిన మాధ్యమిక పాఠశాలకు జరిగిన అన్యాయమును గూర్చి విచారించుటకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(To urge on the Government to fix certain percentage in promotion to all cadres of the Scheduled Castes and Scheduled tribes in the State.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(To express regret for the failure of the Government to pay mid-day meals bills in time to the contractors as the delay causes hardship to the students.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఇండ్ల స్థలములు, మంజూరు చేయుటలోను బంజర్లు యిచ్చుటలోను అంటరానితనం పోగొట్టుటలోను, ఉద్యోగాల నియామకములోను, మంచి నీళ్ళ బావుల త్రవ్వించుటలోను స్మశానములు, దార్లు, మరుగుదొడ్లు పర్పాటు చేయుట ప్రభుత్వము తీసికొనవలసినంత శ్రద్ధ తీసుకొని, జాప్యములను తగ్గించ నందుకు అసమ్మతి తెల్పుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri U. Malsoor :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులు మంచినీటి బావులు లేక మురికినీరు త్రాగుతూ, దూర ప్రదేశానికి వెళ్ళి మంచినీరు తెచ్చుకుంటూ అనేక యిబ్బందులకు గురిఅవుతూ గత పది సంవత్సరములనుండి ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నా వాటిని లెక్కచేయకుండా వుండి యిప్పటివరకు ఆ సమస్య పరిష్కరించనందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Seheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేట తాలూకాలోని చందుపట్ల, రాచిపహాడ్, చిననెమిల, చీదెళ్ళ, వగైరా 30 గ్రామాలవారు మంచినీటి బావుల మరమ్మతుకొరకు 1955 లో దరఖాస్తులు పెట్టుకుంటే యింతవరకు మంజూరు చేయనందుకు,)

To reduce the allotment of Rs. 5,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(గ్రామాలలోని హరిజనులు అంటరానివారుగా పరిగణింపబడుచు అగచాట్లు పడుతుంటే ప్రభుత్వము వీనిపై తగు శ్రద్ధ తీసుకొని చట్టాన్ని అమలుపరచి అందులకు నేరస్తులైనవారిపై చట్టరీత్యా చర్య తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(అంటరాని తనాన్ని రూపుమాపుటకు కొంత డబ్బును కేటాయించి అట్టి డబ్బును కొంతమంది మధ్య దలారీలచేతి కందించి ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తుందికాని దీని అవసరాన్ని తీర్చగల ప్రచారం చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులు యిండ్లు కట్టుకొనుటకు స్థలముతోబాటు కొంతమొత్తం డబ్బు యింటికి పైకప్పు వేసుకొనుటకు దరఖాస్తులు పెట్టుకున్నా సంవత్సరాల తరబడిగూడా యివ్వకుండా వున్నందుకు వారు కష్టపడి పెట్టుకున్న గోడలు కూలిపోతూవున్నా ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని గురించి.)

To reduce the allotment of Rs 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేటలో స్థానికంగా ఉన్న హరిజన హాస్టల్ మేనేజిమెంటు సక్రమంగా జరుగుటలేదని, సంవత్సరంలో దాదాపు 30 సారులు బియ్యము లేక ఉపవాసాలు ఉన్నామని, మేనేజరును తక్షణమే తొలగించాలని హాస్టలు విద్యార్థులు కలెక్టరుగారికి దరఖాస్తులు పెట్టుకున్నా యింతవరకు ఏమి చర్య తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేట స్థానిక హరిజన హాస్టలును తక్షణమే ప్రయివేటు మేనేజిమెంటును తొలగించి హాస్టలును ప్రభుత్వ మేనేజిమెంటులోకి తీసుకొని హాస్టలు విద్యార్థుల నిర్బంధాలను తొలగించనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(సూర్యాపేటలోని హరిజన, వెనుకబడిన కులాల, హరిజన బాలికల, హాస్టల్స్‌లో విద్యార్థుల సంఖ్యను ప్రయివేటు యజమానుల మేనేజిమెంటువల్ల తప్పుడులెక్కలు చూపెట్టి ప్రభుత్వ ద్రవ్యాన్ని గడించునట్టి మేనేజర్లను తొలగించకుండా ఉంచుచు నిర్లక్ష్యము చేస్తున్నందులకు,)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs: 100

(హరిజన విద్యార్థులకు యిచ్చే స్కాలర్‌షిప్పులను ఒక నిర్ణీతపద్ధతి ప్రకారముగా నిర్ణయించి పల్లెల్లోని స్కూళ్లలో చదువుచున్న విద్యార్థులకు

సకాలంలో సంవత్సరములో నొకసారిరైయినా పిల్లలకు పచ్చినంతవరకు యివ్వకుండా తమ యిష్టము వచ్చినట్లు యిచ్చేదానిని నిరోధించకున్నందున.)

*Mr. Speaker :* Motions moved.

*Sri D. Narsiah* : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes, etc. by Rs. 100

(నల్లగొండ జిల్లాలో విజ్ఞప్తులు పెట్టుకున్నవాటిలో అత్యధికభాగం గ్రామాల్లో ఇంతవరకు హరిజనులకు ఇండ్లస్థలాలు ఇవ్వబడనందుకు, అనేక గ్రామాలలో మంజూరైన స్థలాలుగూడ హరిజనులకు స్వాధీనము చేయనందులకు.)

*Mr. Speaker :* Motion moved.

*Sri G. Nageswara Rao :* Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనుల యిండ్లస్థలాల కొరకు ప్రభుత్వానికి పిటీషను అందిన 6 మాసాల్లో స్థలాలు అక్వైరుచేసి యివ్వకుండా సంవత్సరాల తరబడి ఆలస్యము చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes etc. by Rs. 100

(హరిజనుల యిండ్లస్థలాల విషయంలో అక్విజిషన్ చట్టములోని ఎమర్జెన్సీ క్లాజును అమలుజరిపి ఏవిధమయిన అభ్యంతరాలు లేకుండాచేస్తామని ప్రభుత్వము ప్రకటన చేసినప్పటికి అనేక కేసుల్లో భూయజమానులు అవార్డు పాసైన తరువాత భూమిఖరీదు తీసుకున్నతరువాత కూడా ఖరీదు సరిపోదనేకారణంతో కోర్టులకు వెళ్ళి సంవత్సరాల తరబడి స్థలాలు అక్వైరు కాకుండా చేయడానికి ఈ చట్టములో అవకాశము యిచ్చినందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Wefare of Scheduled Tribes, Castes ect. by Rs. 100

(ప్రభుత్వ సహాయంతో నడుపబడుతూన్న ప్రయివేటు హరిజన వెనుకబడిన తరగతుల వసతి గృహాలను ప్రభుత్వము మొదట తీసుకోడానికి నిర్ణయించి తిరిగి సక్రమంగా నడపకుండా వున్నవారికే యివ్వడానికి ప్రయత్నం చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Castes, Tribes etc. by Rs. 100

(హరిజన విద్యార్థులకు—వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఎక్కువ మార్కులు వస్తేనే సెంట్రల్ గాని—రాష్ట్ర స్కాలర్ షిప్పులు గాని యిచ్చే పద్ధతిని మార్చి పాసైన విద్యార్థులందరకు స్కాలర్ షిప్పులు యిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులకు—వెనుకబడిన తరగతులకు కమ్యూనల్ జి. ఓ. ప్రకారం ఉద్యోగాలు కాలేజీలలో సీట్లు కేటాయింపు మొదలైనవి సక్రమంగా అమలు జరుగుతూన్నదీ—లేనిదీ చూడ్డానికై ఒక అనధికార కమిటీని ప్రభుత్వము యింతవరకు నియమించనందుకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri Md. Tahseel* : : Sir I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. చదువుకున్న గిరిజన విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు కల్పించక వారిని ఆర్థికంగా కష్టపెట్టుచూ, గిరిజనులకు కేటాయించిన ఉద్యోగములలో యితరులకు ఉద్యోగములు యిస్తున్నందున,)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం, కోవూరు తాలూకాలో విరివిగా, చవకగా తునికిఆకు లభిస్తున్నది గాన భద్రాచలంలో ప్రభుత్వ యాజమాన్యమున ఒక బీడీ పరిశ్రమను పెట్టి గృహ పరిశ్రమలను ప్రోత్సహించనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా భీమవరం గ్రామములో అగ్గిపెట్టెల పరిశ్రమను పెట్టి గిరిజనులకు గృహవసతులు కల్పించనందుకు.)

To reduce the allotment of Rs, 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా వర రామచంద్రపురం గ్రామము పరిసర గ్రామాల్లో వెదురుపేళ్ళతో బుట్టలు గిరిజనులు చాలకాలమునుండి అశాస్త్రీయంగా తయారు చేస్తున్నప్పటికి ప్రభుత్వం వారికి ప్రోత్సాహం యివ్వనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా, నూగూరు తాలూకాలోని గిరిజన గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కలిగించక గిరిజనులను అనారోగ్యముపాలు చేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనుల పాత అప్పులను రద్దుచేయకపోవుట చేత వర్తకులు గిరిజనులను చక్రవడ్డీకి గురిచేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs, 100

(భద్రాచలం తాలూకా చట్టి గ్రామంలో గిరిజన విద్యార్థులకు భోజనం వసతి కలిగించక వారిని విద్యా విహీనులను చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(నూగూరు తాలూకా చంద్రుపట్ల గ్రామంలో గిరిజన మరియు వెనుక బడిన విద్యార్థులకు భోజనవసతి ఏర్పాటు కలుగచేయనందుకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Rajagopal Naidu*: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

For not giving grants regularly to the hostels in time.

*Mr. Speaker :* Motion moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes. Castes etc. by Rs. 100

(ఇంటి నివేశన దరఖాస్తులు గత 15, 20 సంవత్సరములు పరిష్కరింప బడక వున్నందుకు, పరిష్కరించబడి అవార్డులు ప్యాసు అయిన స్థలములకు పట్టాలు యివ్వక అన్లే సంవత్సరముల పర్యంతము వున్నందుకు.)

*Mr. Speaker :* Motion moved.

*Sri J. Ananda Rao :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులకు గృహ వసతులు చూపటములో ప్రభుత్వము చురుకుగా పనిచేయనందుకు నిరసిస్తూ.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(గవర్నమెంటు పాలసీ ఆచరణలో ఎలా సద్వినియోగం కాకుండా పోతుందో వివరించేందుకు అవకాశం కోరుతూ.)

*Mr. Speaker :* Motions moved. (Pause)

మిస్టర్ స్పీకర్ : ఈ సందర్భములో ఒక విషయము గౌరవసభ్యుల దృష్టికి తీసుకురావలసి ఉన్నది. గౌరవసభ్యులు కాకాని వెంకటరత్నంగారు ఇదివరకు ఒకసారి "స్పీకర్‌గారు స్కూల్ మాస్టర్" అని అంటూ చెప్పారు. దానిని విత్‌డ్రా చేయించవలసివచ్చింది. వారు కష్టంమీదనే విత్‌డ్రా చేశారు. వారి లీడర్ విత్‌డ్రా చేయమంటే చేశారు. మళ్లీ ఇంకొకటి మొదలుపెట్టారు. **Really it is bad.** వారు రెండు రోజులనుండి నాకు చీట్లు పంపించారు. నేను వారిపేరు పిలవలేదు. టైమ్ లేకపోయింది. చీట్లు పంపించారు. నాతో ప్రత్యేకంగా మాట్లాడలేదనుకోండి. మాట్లాడినా, మాట్లాడకపోయినా ఒకటే. మాట్లాడకపోయినంత మాత్రంచేత పిలవకపోవటంలేదు. టైమ్ లేకపోయింది. వారు అసెంబ్లీలో మాట్లాడకపోవటంవల్ల వారి డెల్టా కంతా అన్యాయం అయిందట. అది అన్యాయం కాదు. వారు మాట్లాడక పోయినందువల్ల అక్కడ అన్యాయం జరిగిందనికాదు. మంత్రులు కరస్పాండెన్స్ జరుపుతారు. అన్యాయం జరగకుండాచేస్తారు. ఇక్కడ గౌరవసభ్యులు మాట్లాడగానే న్యాయం జరుగుతుంది, వారిని ఇక్కడ మాట్లాడ నివ్వకపోవటంతోనే అన్యాయం జరిగిపోయింది అనటం తప్పు. నన్ను మాట్లాడ నివ్వకపోవటంతోటే మా డెల్టాకు అన్యాయం జరిగిపోయింది అనటం తప్పు. "కృష్ణాజిల్లా డెల్టా ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని మనవిచేస్తూ నా అసమ్మతిని ఇందుమూలముగా తెలియజేస్తున్నాను" అని వ్రాశారు. స్పీకర్ మాట్లాడనివ్వక పోవటంతోటే అసమ్మతిని ఎవరైన తెలియపర్చటం ఉన్నదే- అది క్లియర్ ఇన్‌డిసిప్లెన్. దానితో ఏమీ సందేహం లేదు. "మీ యందు అగౌరవము లేదు" అని వ్రాశారు. అగౌరవము లేదంటే పనికిరాదు. "నేను చేసింది పొరపాటు. **I express regret unconditionally**" అంటేతప్ప నేను ఒప్పుకోను. వారన్నది రైటని

గౌరవసభ్యులందరూ (ఈ హవుస్) అంటే అది వేరే విషయము. కాబట్టి దీనిని ఎల్లుండి తమఎదుట పెడుతున్నాను. ఆయనకు అవకాశం, టైము ఇస్తున్నాను. **He must say it is wrong and express unconditional regret** అంతే గాని- లేకపోతే లేదు. ఆ మోస్తరుగా వారు తెలియచేయటానికి గాని, లేదా సభవారి చర్యకు లోబడటానికి గాని- ఎల్లుండివరకు టైమ్ ఇస్తున్నాను. లేకపోతే- ప్రతివారు ప్రొటెస్ట్ చేస్తూ 'నన్ను మాట్లాడనివ్వలేదని' ఉత్తరం వ్రాస్తే ఎట్లా ?

***శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోల్)**: అధ్యక్షా, ఈ సోషల్ వెల్ ఫేర్ పద్దు గురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. సోషల్ వెల్ ఫేర్ పద్దును 8 లక్షల 63 వేల 500 రు. లు గత సంవత్సరం కంటె యీ సంవత్సరం తగ్గించారు. షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌కు గత సంవత్సరం కంటె యీ సంవత్సరం బడ్జెట్‌లో 3 వేల 800 రు.లు తగ్గించారు. షెడ్యూల్డ్ కాస్ట్‌కు గత సంవత్సరం కంటె యీ సంవత్సరం బడ్జెటులో 11 లక్షల 15 వేలు, నేరస్థజాతులవారికి 39 వేలు, బాక్ వర్డ్ క్లాసెస్ వారికి 3 లక్షల 49 వేలు రూపాయలు అదనం చేశారు. అందులో తగ్గించలేదు. సోషల్ వెల్ ఫేర్ ఫర్ వుమెన్‌కు గత సంవత్సరము కంటె యీ సంవత్సరం 6 లక్షల 57 వేల రూపాయలు తగ్గించారు. ప్రభుత్వ ఆదాయం గత సంవత్సరం 7808.1 లక్షలైతే యీ సంవత్సరం 8115.3 లక్షలు. గత సంవత్సరం కంటె యీ సంవత్సరం ప్రభుత్వ ఆదాయం 2 లక్షల 8 వేల రూపాయల వరకు పెరిగింది. ఆ రేష్యోలోనే యీ సోషల్ వెల్ ఫేర్ పద్దులో కూడ 10 లక్షల రూపాయల వరకైనా ఎక్కువ చేయటానికి బదులు 8 లక్షల 63 వేల 500 రు. తగ్గించారు. అది చాలా విచారకరమైన విషయము. అట్టడుగున పడి పేద పరిస్థితిలో ఉన్న హరిజనులు లాంటి అంటరాని కులాల వారికి యీ పద్దు క్రిందనే సహాయం చేయవలసిఉంటుంది. వారికి ఎన్నోవిధాల సౌకర్యాలు చేయాలని ప్రభుత్వము ఒకవైపున తలుస్తూ, రెండోవైపున గత సంవత్సరం కంటె యీ సంవత్సరం వారికి సంబంధించిన పద్దులో డబ్బు తగ్గించటము చాలా విచారకరము. రేపు అయినా యీ లోపాన్ని సరిచేయటానికి ప్రభుత్వంవారు ఆలోచించాలి. షెడ్యూల్డ్ ట్రయిబ్స్, షెడ్యూల్డ్ కాస్ట్స్, బాక్ వర్డ్ కాస్ట్స్ యొక్క సంక్షేమము ముఖ్యంగా వారి యొక్క ఆర్థికాభివృద్ధి మీదనే ఆధారపడిఉన్నది అన్నది చాలా ప్రధానమైన విషయము. కాబట్టి ప్రభుత్వము వీరికి ఆర్థిక సహాయము చేయుటకు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. కాని, ప్రభుత్వం వీరికి ఆర్థిక సహాయము చేయుటకు హెచ్చు శ్రద్ధ తీసుకోవటం లేదు,

ఇప్పుడు మన రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల బంజరు భూమి వుంది. అందులో 5 లక్షల ఎకరాలు మాత్రమే పంపకం జేశామని గతంలో మన రెవిన్యూ మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే యీ పంపకమైన మూడు లక్షల ఎకరాలలో కూడ హరిజనులకు, యింకా వెనుకబడిన తరగతులవారికి ముట్టిన భూమి ఎంతో చూస్తే, చాలా తక్కువగా కనిపిస్తుంది. ఒకసారి assign చేసిన తరువాత, అందులో నుండి రాజకీయ బాధితులకు పోయిన భూములు కూడ చాలా వున్నవి. మొత్తం భూమినంతా సక్రమంగా పంపిణి చేయడానికిగాను ప్రభుత్వం యింతవరకు ఒక పథకాన్ని కూడ తయారు చేయలేదు. పైగా 20, 30 సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్న హరిజనులను యితర వెనుకబడిన తరగతులవారిని, షెడ్యూల్డు ట్రైబ్సును భూముల నుండి తొలగించడానికి అనేక G.O.లను, తీసుకువస్తున్నారు. మొదట నిషేధభూముల జాబితా తయారు చేస్తామన్నారు. తరువాత ఎన్నో సంవత్సరాలనుంచి సాగు చేసుకుంటున్నవారిని కూడ తొలగించడానికి పూనుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే తీసుకోవలసిన చర్యగా నేనొక విషయాన్ని మనవి జేస్తాను. ఆంధ్రలో పోరంబోకులు, తెలంగాణాలో పంచరాయి భూములు, అభ్యంతరం గల భూములని వీటి సాగుచేసుకుంటున్న వారిని తొలగించ వలయునని జారీచేసిన G.O. లను వెంటనే రద్దుచేస్తూ, హరిజనులు, యితర వెనుకబడిన కులాలవారికి preferene యిస్తూ యీ పంచరాయి భూములను పోరంబోకు భూములను పంచడానికి పూనుకోవాలి. అప్పుడే కొంతవరకు వీరు అభివృద్ధి కావడానికి అవకాశముంటుంది. భూసంస్కరణల విషయంలో యితర రాష్ట్రాలతో పోటీ చేయలేని స్థితిలో మనం వున్నాం. భూసంస్కరణల బిల్లు రావడానికి యింకా ఆలస్యము అవడము వలన చివరకు ఒక సెంటు భూమికూడ మిగలకుండ పోయే పరిస్థితి ఏర్పడినది. వెనుకబడిన యీ మూడు తరగతులు వారికి యితర రాష్ట్రాలలో వారి అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కలుగజేశారు. జమీందారుల వద్ద, పెద్ద పెద్ద భూస్వాముల వద్దనుండి భూమిని తీసుకుని యీ తరగతులు వారికి ఆ భూమిని లీజుకు యిస్తున్నట్లుగా షెడ్యూల్ కాస్ట్స్ కమిషన్ రిపోర్టు చెబుతున్నది

*(Sri P. Satyanarayana in the Chair)*

లంక భూములను హరిజనులకు వెనుకబడిన తరగతుల వారికి నామినల్ లీజుకు యిచ్చు విధానమును ప్రభుత్వం అవలంబించవలసి యున్నది. ప్రస్తుతం ఈ లంక భూములను వేలంలో పెట్టి, వీరికి రాకుండా చేస్తున్నారు. వీరు సొసైటీగా ఏర్పడి యీ భూములను తీసుకొనడానికి సిద్ధముగా వున్నారు. గనుక వీరి చేతులలో నుండి యీ భూములు పోకుండా ప్రభుత్వం ప్రయత్నించాలి.

ఇండ్లస్థలాల కేటాయింపును ఒక సమస్యగా తయారుచేసినారు. వీటిని కేటాయించడంలో ఎంతో ఆలస్యం జరుగుతున్నది. ఒక్కొక్క కేసులో 15 సంవత్సరాలు పట్టిన ఘటనలు కూడా వున్నవి. తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా అంతర్వేదిపాలెంలో రెండుచోట్ల హారిజనులు 6, 7 సంవత్సరముల నుండి పిటీషన్లు పెట్టుకుంటూన్నప్పటికి యింతవరకు స్థలాలు అక్వైరు చెయ్యలేదు. ఆక్టులను సవరించడానికి సంవత్సరం పర్యంతము పడుతున్నది. మొదట కేటాయించిన భూములనే తిరిగి ఆ భూస్వామి యివ్వనంటున్నాడనో, మరెందుచేతనో ఆపివేసి స్మశాన భూములు మొదలైనవి చూపి ఆ భూములను యిస్తామంటున్నారు. ఒక్కొక్కసారి గెజట్ నోటిఫికేషన్నును కూడ రద్దు చేస్తున్నారు. అవార్డులు పాసైనప్పటికి రైతులు తమ భూములకు ప్రభుత్వం యిచ్చిన డబ్బు సరిపోదని కోర్టులకు వెళ్లిన కృష్ణాజిల్లాలో అనేకం వున్నాయి. ఈ విధంగా యిండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం చూపించవలసినంత శ్రద్ధను చూపించక పోవడం వలన అనేకమంది హారిజనులకు అన్యాయం జరుగడం, న్యాయం సకాలంలో జరుగకపోవడం జరుగుతున్నది. ఒక దరఖాస్తు పెట్టుకుంటే, దానినిగూర్చి ప్రాథమిక ఎంక్వయిరీ జరపడానికే 6, 7 సంవత్సరాల తరబడి కాలము తీసుకుంటున్నారు. ఈ విషయంలో శ్రద్ధ గైకొనవలసిందిగా కోరుతున్నాను. ఉదాహరణకు తూర్పు గోదావరిజిల్లా తుని తాలూకా తొండంగి గ్రామ హారిజనుల విషయంలో యింతవరకు ఎంక్వయరీ జరుగలేదు. ఇదే తాలూకాలో కృష్ణాపురం హారిజనేతరులు 6300 రూ.లు 5 సంవత్సరముల క్రితం చెల్లించిన వారికి యింకా స్థలములు ఎక్వైరుచేసి యివ్వలేదు. దుర్భరముగా నున్నది. వారు బానిసలుగా చూడబడుతున్నారు. లేకపోతే వారిని ఆ స్థలాల నుండి లేపేస్తారు. ఈ విధంగా ఎక్కడెక్కడయితే ఈ మూడు వెనుకబడిన తరగతులవారు వుంటున్నారో, వారికి ఆ భూములపై ప్రొప్రయిటరీ హక్కు ఏర్పడేట్లుగా ఒక చట్టాన్ని చేయవలసిందని షెడ్యూల్ కాస్ట్సు కమీషనర్ గారు వారు రాష్ట్ర ప్రభుత్వాలకు తమ రిపోర్టులో ఒక సలహాను యిచ్చారు ఇప్పుడు, పెట్టుకున్న దరఖాస్తులకే స్థలాలు యివ్వలేక పోతున్నారు. ఇంక యీ సమస్యను ఎప్పుడు పరిష్కారం చేస్తారో తెలియదు. భూస్వాముల స్థలాలలో వుండి, బాధపడుతున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నది.

వారిని తొలగించకుండా ఉంచుటకు ఒక్క ఆర్డరు అయినా issue చేయలేదు. ఈనాడు అటువంటి ఆర్డర్లు అవసరం. నేను పైన చెప్పిన 3 తరగతుల వారిని భూములనుంచి తొలగించకుండ చూడాలి. వారికి ప్రత్యేక స్థలాలను యిచ్చేవరకు అయినా వారిని ప్రస్తుతం ఉంటున్న భూములనుంచి వెళ్ళగొట్టడానికి వీలులేదని ఆర్డరులు ఇవ్వాలి. వారిపై దౌర్జన్యం జరుగకుండా వారికి

రవు ఇవ్వాలి. ఈనాడు ఇండ్ల స్థలాలకు 32,47,000 రూపాయలు కేటాయించారు. ఇది చాల కఠినమైన, ఆందోళనకరమైన సమస్య. రెవిన్యూ పద్దు క్రింద రు. 3,198.2 లక్షలు ఖర్చుచేస్తున్నాము. పెట్టుబడుల ఖర్చు క్రింద 8,244.01 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నాము. రు. 11,442.3 లక్షల మొత్తములో ఇండ్ల స్థలాలకోసం 32 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నామంటే చాలా హాస్యాస్పదంగా ఉన్నది. అసెంబ్లీలో యీ సమస్య వచ్చినప్పుడల్లా ప్రతి సభ్యుడు తీవ్రంగా అడగడం, దీనికోసమే ఎక్కువ time తీసుకుని మాట్లాడడం జరుగుతున్న విషయం మనందరకూ తెలిసినదే. ఇప్పుడు కేటాయించినదానికి రెట్టింపు మొత్తము కేటాయించినా యీ ఇళ్ళ స్థలాల సమస్యకు ఏమాత్రం చాలదు. సంవత్సరానికి ఒక కోటి రూపాయలు చొప్పున 10 సంవత్సరములు వరుసగా కేటాయించినట్లయితే యీ ఇండ్ల స్థలాల సమస్యను తీర్చగలమేమో !

ఈ మూడు తరగతుల ప్రజలలో కొంతమంది పోరంబోకు స్థలాలలో ఇండ్లు వేసుకొని నివసిస్తున్నారు. వారిలో ఎక్కువ మంది హరిజనులున్నారు. వీరు దాదాపు 20 సంవత్సరములనుండి ఆ స్థలాలలో వుంటూ, కొబ్బరి, అరటి, చింత మొదలగు చెట్లు వేసుకొని జీవిస్తున్నారు. కొబ్బరిచెట్టుకు ఒక రూపాయి, చింతచెట్టుకు అర్ధరూపాయి, అరటిచెట్టుకు నాలుగణాలు చొప్పున పన్నులు వేస్తున్నారు.

**శ్రీ ఓ అప్పారావు (అనకాపల్లి) :** అధ్యక్షా, కోరం లేదు.

**శ్రీ జి. నాగేశ్వరరావు :** 4 రూపాయల వరకు కూడ పన్నులు వేస్తున్నారు. ప్రభుత్వ భూములను గ్రామ కంఠాలుగా మార్చి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం యింతవరకు పూనుకోలేదు. ప్రతిరోజు తహశీల్దారు, కలెక్టరుల దృష్టిలోకి ఇటువంటి సమస్యలు తీసుకువెళ్లుతున్నాము. ప్రభుత్వ భూమిలో ఉన్న వారికి కూడ పట్టాలు ఇవ్వలేకపోయారు ; రక్షణయినా ఇవ్వలేకపోతున్నారు. వారు పెనాల్టీలకు గురి అవుతున్నారు. గ్రామాధికారులు లంచాలు తినడానికి అవకాశము కలుగుతోంది. కైకలూరు తాలూకాలో గుమ్మిడి అనే గ్రామము ఉన్నది. House sites విషయముతో ఆ గ్రామానికి సంబంధించి ఒక award pass అయినది. దానిని ప్రభుత్వంవారు withdraw చేసుకొని, భూములు ఇవ్వకుండ ఆపుచేశారు. గుడివాడ తాలూకాలో దొండపాడు అనే గ్రామము ఉన్నది. దీనికి సంబంధించికూడ award pass అయినది. ఆ భూమి ఇద్దరు రైతులది. ఒకరైతు డబ్బు తీసుకొన్నాడు ; ఇంకొకరైతు తీసుకోలేదు. వారిద్దరు కోర్టులకెక్కారు. సంవత్సరాల తరబడి ఆ వ్యవహారం అట్లానే ఉన్నది. పెదపాలపర్రు గ్రామానికి సంబంధించి డబ్బు తీసుకొని, కోర్టు

లకు వెళ్ళడం జరిగింది. గుమ్మలూరు గ్రామానికి సంబంధించి award pass అయినది. వీరుకూడ కోర్టుకు వెళ్ళారు. కైకలూరు తాలూకాలో గోపవరం, పెక మూరు గ్రామాలున్నాయి. అచ్చటకూడ ఇండ్లస్థలాల విషయంలో ఆలస్యం జరుగుతోంది. ఇదిచాల విచారకరమైన విషయం. ఇళ్ళ స్థలాలకు సంబంధించి Social Welfare Officer, వెల్ ఫేర్ ఇన్‌స్పెక్టరు కొంత కార్యక్రమము చేస్తారు. వీరు చేసినదానిని Health Officer గారు approve చేయాలి. తరువాత, కలెక్టరు approve చేయాలి. ముగ్గురు చేతులలోకి పోవడంతో ఆలస్యాలు జరుగుతున్నాయి. ఈ విధానం చాల అధ్వాన్నంగా ఉంటున్నది. దీనిని గురించి గతంలోకూడ ప్రభుత్వానికి కొన్ని సూచనలు వచ్చాయి. ఈ కార్యక్రమమును Social Welfare Departmentఅయినా పూర్తిగాతీసుకోవాలి, లేక రెవిన్యూ డిపార్టుమెంటు అయినా పూర్తిగా తీసుకోవాలి. అంతేకాని, దీనిని ముగ్గురి చేతిలో పెట్టడంవల్ల సంవత్సరాల తరబడి ఆలస్యమవుతున్నది. అందువల్ల స్థలాలను acquire చేసే అధికారాలతోసహా లేబర్ డిపార్టుమెంటుకు ఇస్తే త్వరగా acquire చేయడానికి అవకాశము ఉంటుంది. ఇండ్లస్థలాల విషయములో Acquisition Act ప్రకారం ఉన్న procedure ను మార్చడానికి ప్రయత్నం చేయాలి. ఇదివరకు, emergency clauses ను apply చేస్తామని statement ఇచ్చారు. Apply చేస్తున్నామన్నారు. కాని ఈ రోజున ప్రభుత్వం ఫలానాభూమి కావాలని తీసుకున్న తరువాత అవతలివారికి కోర్టుకువెళ్ళే అధికారం ఎక్కడ నుంచి వచ్చింది ? ప్రభుత్వం డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. ఇండ్లస్థలాల విషయంలో emergency clauses ను strict గా apply చేస్తూ, అవతలివారు కోర్టుకు వెళ్ళడానికి వీలులేకుండ చేసినట్లయితేనే మనం అనుకున్న ప్రకారం హరిజనులకు భూము లివ్వగలుగుతాము. Acquisition Act లో ఉండే లోపాలను కూడ సవరించడానికి పూనుకోవాలి. ఇండ్ల స్థలాలనిచ్చు విషయంలో పై అధికారం సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్ గారికో, కలక్టరుగారికో ఉండాలి. అంతేకాని Health Officer కూడా చూడాలి అనడంతోనే వారు మంచి భూము లనుకూడ అనారోగ్యకరమైన భూములని వ్రాయడం జరుగుతోంది. అందువల్ల కొన్నిభూములు నిచ్చుటలేదు. దీనికి అనేక కారణాలున్నాయి. ప్రభుత్వం నేను చేసిన సూచనను గమనిస్తుందని అనుకొంటున్నాను. మొన్న మంత్రి గారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 1956 నుంచి 1959 వ సంవత్సరము వరకు 4 సంవత్సరముల కాలంలో నెల్లూరు తాలూకాలో 88 petitions వస్తే 25 పిటీషనులను dispose off చేశామని, 63 petitions pending లో ఉన్నాయనీ చెప్పారు. 4 సంవత్సరములలో 63 petitions పెండింగులో ఉన్నాయి. 25 petitions మాత్రమే dispose off చేశామన్నారు. కాని, వాటి విషయంలోకూడ acquisition పూర్తి అయివుండదని నేను ఘంటా

పద్ధంగా చెబుతాను. కోవ్వూరు తాలూకాకు సంబంధించి 4 సంవత్సరములలో 97 పిటీషనులువస్తే 36 పిటీషనులను dispose off చేశారు. 61 petitions pending లో ఉన్నాయి అని చెప్పారు. ఎంత జాప్యంజరుగుతున్నదో తెల్సుకో డానికి యీ ఒక్క విషయమే సరిపోతుంది. హరిజనులకు ఇండ్ల స్థలాలను ఉచితంగా ఇచ్చే అవకాశం ఉన్నది. చెట్టి బలిజ, గౌడ మున్నగు చాలకులాలు వెనుకబడిన తరగతులవారు ఉన్నారు. వారు ఇండ్లస్థలాలు కొనుక్కోలేరు. అందువల్ల Act ను సవరించకపోతే వారికి ఇండ్లస్థలాలు వుచితంగా యివ్వాలి.

*Smt. C. Ammanna Raja :* The hon. Member has brought to your notice, Sir, that there is no quorum. I think you have to take action, Sir.

(The bell was rung)

శ్రీ జి. నాగేశ్వరరావు : Backward classes కు ...

శ్రీ పి. సుందరయ్య : 'పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్—నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే—గవర్నమెంటు బెంచిలు కోరం నిలబెట్టలేదు కాబట్టి ఈ డిమాండుపై ప్రభుత్వపక్ష సభ్యులు మాట్లాడకుండానైనా చేయండి. లేకపోతే శాసనసభ చర్చించడం అర్థంలేకుండా పోతుంది. ఈరకంగా కోరం లేకుండాచేసి రేపు మధ్యాహ్నం 1½ గంటలకు గిల్లిటన్ చేయించి ప్రతిపక్షం వారు మాట్లాడే అవకాశంలేకుండా చేస్తున్నారు.

Except the Ministers, nobody from the Government side should be allowed to speak.

*Sri J. B. Muthyal Rao (Gajwel-Reserved)* : The concerned Minister is there; there is no necessity for any other Minister to remain in the House.

*Sri K. Punnayya* : We are all here. Why should we be deprived of that opportunity. Let us not be deprived of that opportunity.

శ్రీ బసవమానయ్య : అమ్మన్నరాజాగారు కోరం అడిగారు. సెక్రటరీ గారు లెక్కవేసి చెప్పాలికదా!

డిప్యూటీ చైర్మన్ : ఎంతసేపు గంట వాయించినా కోరంలేదు. కాబట్టి సభను మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేస్తున్నాను.

**The House then adjourned for lunch till Half Past Three of the clock.**

The House re-assembled at half past three of the clock
(*Mr. Speaker in the chair*)

## GOVERNMENT BILL

### *The Hyderabad Gram Panchayat (Andhra Pradesh Amendment) Bill, 1960*

*Mr. Speaker* : Now the Hon. Minister will move the Hyderabad Gram Panchayat Bill.

*Minister for Planning (Sri P. Ranga Reddy)* : Mr. Speaker Sir, I beg to move that the Hyderabad Gram Panchayat (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a first time.

*Mr. Speaker* : Motion moved.

శ్రీ పి. రంగారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు చాలా అవసరమైనటువంటి బిల్లు. తెలంగాణా జిల్లాలకు సంబంధించినంతవరకు అనేకమైన పంచాయతీలకు ఎన్నికలు జరగవలసి ఉన్నది. దాదాపు 1100 పంచాయతీలకు ఎన్నికలు జరగాలి. ఆంధ్రలో జరిగి, ఇక్కడ తెలంగాణాలో జరగకపోవటానికి కారణము ఒకటి ఉన్నది. 1956వ సంవత్సరములో గత హైదరాబాదు ప్రభుత్వము ఒక యాక్టు pass చేశారు. దాని ప్రకారము పంచాయతీలకు టరమే అయిపోయింది. అది అయిపోయినప్పటికినీ పంచాయతీలయొక్క Panches, Sarpanches and Deputy Surpanches అందరుకూడ ఇంకను function చేస్తూ ఆఫీసులు నడుపుతున్నారు. ఈనాడు ఈ సవరణ బిల్లుద్వారా పంచాయతీలకు మరల ఎన్నికలు జరిగి, కొత్తగా Panches, Sarpanches- ఏర్పడాలి. వారుకూడ పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను సభ్యులుగా ఉండటానికి వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టుతున్నాము. ఈ పంచాయతీ ఎన్నికలు త్వరలో జరిపించటానికి వీలుఅవుతుంది. సభ్యులు కూడ ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతున్నారు. దీనికి సంబంధించిన విషయము మరొకటికూడ ఉన్నది. తెలంగాణాలో ఉన్న Village Officers పంచాయతీలలో పూర్వపు యాక్టు ప్రకారము మెంబర్లుగా ఉండే అవకాశము ఉన్నది. కాని వీరు Office of profit ను hold చేయడమువల్ల, యాక్టు ప్రకారము వీరికి ఇకమీద పంచాయతీలలో సభ్యులుగా ఉండే అవకాశము ఉండదు. వీరిలో ఎవరైనా ఆ ఆఫీసును వదులుకోదలచినవారు పంచాయతీలలో మెంబర్లుగా ఉండవచ్చు. Office of profit hold చేసేవారికి మాత్రము అవకాశము తొలగించడము అయినది. వారుకూడ ఎన్నికలద్వారా Panches గాను, Sarpanches గాను ఎన్నుకోబడాలి. అందుకు ప్రభుత్వానికి అభ్యంతరము ఉండదు. ఇప్పటివరకు తెలంగాణాలో చాలా కుటుంబాలు, దరిదాపు సగముమంది ఈ శాఖకు సంబంధించినవారుగా ఉండడమువల్ల వీరిలో చాలా మంది మంచి అనుభవజ్ఞులుగా ఉన్నవారుకూడా ఉన్నారు. ఎవరెవరైతే

**Village Officers** గా పనిచేస్తున్నారో, వారికి ఈ పంచాయతీ ఎన్నికలలో పాల్గొనటానికి వీలులేదు. ఆ విధముగ బిల్లులో నియమము పెట్టబడింది. మిగిలినవారు ఎవరైనాసరె పంచాయతీ ఎన్నికలలో పాల్గొని పంచలుగాను, సర్పంచలుగాను రావచ్చు కనుక దీనికనుగుణ్యముగ రెండవసవరణ ప్రవేశపెట్టబడింది. ఈ రెండు సవరణలు సభవారు ఆమోదించవలసియున్నది. ఈ బిల్లును ఆమోదించి pass చేస్తే, వెనువెంటనే పంచాయతీ ఎన్నికలు జరిపించటానికి వీలుఅవుతుంది గ్రామోద్యోగాలు చేపట్టకుండా విడిచిపెట్టినవారితో అందరు ఎన్నికలలో పాల్గొనవచ్చు. కాబట్టి బిల్లును సభవారందరు ఏకగ్రీవముగ pass చేయవలసిందిగా కోరుతూ దీనిని ప్రతిపాదిస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, తెలంగాణాలోని 11 వందల పంచాయతీలకు లోకల్ కమిటీలకు ఎన్నికలు జరుపుటకు వచ్చిన లీగల్ చిక్కులను తొలగించే నిమిత్తం యీ బిల్లు తేబడినదని మంత్రిగారు చేసిన వాదన సమంజసముగా లేదు. ఈ వాదన యీనాటిదే కాదు, ఎప్పటి నుంచో ఇదేవిధంగా చెబుతూ ఎన్నికలు వాయిదా వేస్తూ వచ్చారు. ఈ బిల్లులోని ఏ క్లాజు వల్ల ఎన్నికలు పెట్టడానికి అవకాశం కలుగగలదో నాకు అర్థం కావడం లేదు. 1952 లో పాస్ చేసిన చట్టం ప్రకారం ఎన్నికలు జరుపబడ్డాయి అదేవిధంగా 1956 వ సంవత్సరంలో పాస్ చేసిన చట్టం ప్రకారం ఎన్నికలు జరుపవలసివున్నది మూడేండ్ల క్రిందటే ఎన్నికలు జరుపవలసి వున్నప్పటికీ ఒకవిధంగా చూస్తే చట్ట విరుద్ధంగా కూడా పంచాయతీ కార్యక్రమాలు జరుపబడ్డాయి. ఆ పనులన్నిటినీ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో వాలిడేట్ చేయవలెననే తలంపుతో యీ బిల్లు తేబడినట్లు తోస్తోంది. ఈనాడు ప్రభుత్వానికి మెజారిటీ వున్నది కదా అని చట్ట వ్యతిరేకంగా జరిగిన పనులకు ఆమోదముద్ర వేయబూనడం సరియైన విధానం కాదని మనవిచేస్తున్నాను. దాదాపు ఏడు వేల పంచాయతీలకు యీసరికే ఎన్నికలు జరుపబడ్డాయి. 1952 వ సంవత్సరంలో పాస్ చేయబడిన పంచాయతీ చట్టం ప్రకారం ఏర్పాటుచేయబడ్డ పంచాయతీలలోని సభ్యులచేత పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిపించారు. అయితే మెదక్ జిల్లాకు సంబంధించి వచ్చిన ఒక కేసులో హైకోర్టువారిచ్చిన తీర్పును గుర్తించి అనుకుంటాను తక్కిన 11 వందల పంచాయతీలకు ఎన్నికలు జరిపే నిమిత్తం యీ బిల్లు తెచ్చినట్లున్నది. వెనుకటి పంచాయతీ సభ్యులు సమితి సభ్యులను, పరిషత్తు సభ్యులను ఎన్నుకొనే హక్కు లేదని హైకోర్టు భావించినందువల్ల యిలా ప్రభుత్వం చేయబోతున్నది. అయితే ఎన్నికలలో పాల్గొనుటకు హక్కులేనివారిచేత యింతవరకు ఎన్నో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఎన్నుకోబడినట్లు రూఢిఅగుచున్నది. అటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాన్ని లీగలైజ్

చేసే నిమిత్తం ప్రభుత్వంవారు ఈ బిల్లును తెచ్చారు. తమకు మెజారిటీ వున్నది కదా అనే ధైర్యంతో ప్రభుత్వంవారు యిటువంటి న్యాయవిరుద్ధమైన విధానాన్ని అనుసరించడం మంచిదికాదు. ఈ ఒకటి రెండు రోజులలో ఈ బిల్లును ఆమోదించకపోయినట్లయితే అసెంబ్లీని ప్రొరోగ్ చేయించి ఆర్డినెన్సు జారీచేయించగలమని కూడ ప్రభుత్వంవారు చెప్పే హక్కుంది. నాలుగైదు సంవత్సరముల నుండి ఎన్నికలు జరపడం లేదు. అదేవిధంగా మరో రెండేండ్లు జరిపితే ఏం చేయగలరు అనే పద్ధతిలో ప్రభుత్వం నడుస్తున్నది. అయితే వెనుకటి ప్రభుత్వం అలా చేసింది, కాని మా విధానం వేరు అని మీ ప్రభుత్వం అంటే అది వేరె విషయం ఇంతవరకు దాదాపు ఏడువేల పంచాయతీలకు ఎన్నికలు జరిపారు. ఏ చట్ట ప్రకారం ఆ ఎన్నికలు జరిపారో ఆ చట్ట ప్రకారమే తక్కిన 11 వేల పంచాయతీలకు ఎన్నికలు జరపడం అవసరం అలాచేయకుండా యిప్పుడీ బిల్లు తీసుకొనిరావడం మంచిదికాదు. వెనుకటి చట్టం ప్రకారం బలూత్‌దార్, వతన్‌దార్, నేరడి, యిస్నేదార్ మొదలైనవారు ఎన్నికలకు నిలబడే హక్కు లేదు. ఆ చట్టం కూడ కాంగ్రెసువారు మెజారిటీగా వున్నప్పుడే పాస్ చేయబడినది. ఆ చట్ట ప్రకారంగా ఆరేడువేల పంచాయతీలకు ఎన్నికలు జరిపి పదికొండువందలకు మాత్రం ఎన్నికలు జరుపకుండా వుండడం విచారనీయం. వతందార్, యిస్నేదార్, నీరడి మొదలైనవారికి 1956 లోనే ఎన్నికలకు నిలబడే హక్కు కలుగజేసి వుండవచ్చు. వెనకటి పంచాయతీలకు కొంతమందిని సభ్యులుగా నామినేట్ చేసి వారిచేత అధ్యక్షుని ఎన్నిక జరిపించారు. కాంగ్రెసు వారే అధ్యక్షులుగా ఎన్నుకోబడుటకు ఆ రీత్యా అవకాశం కలిగింది అట్టి వారిచేత పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిపించే నిమిత్తమే 1956 వ సంవత్సరంలో పాస్ చేసిన చట్టం ప్రకారం ఎన్నికలు జరిపించలేదు. ఎన్నికలు జరుపవలెనంటే 1956 వ సంవత్సరంలో పాస్ చేసిన యాక్టు ప్రకారం జరుపవచ్చు. అందుకు అభ్యంతరం లేదు కాని ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం వెనుకాడుతున్నది 1956 వ సంవత్సరంలో పాస్ చేసిన యాక్టులో వున్న లోపాలను సవరించడానికి యీ బిల్లును తెచ్చామంటున్నారు. ఆ లోప మేమిటో సరిగా తెలియజెప్పవలసి వున్నది. నీరడీలు, వతందార్లు, బలూద్దారులు మొదలైనవారు తెలంగాణా జనాభాలో దాదాపు సగం మంది వున్నారని మంత్రిగారు చెప్పుచున్నారు. బహుశా యీ సమాచారం సరికాదని నా అభిప్రాయం. తెలంగాణా జనాభా దాదాపు నూటపది నూటయిరువై లక్షలు మాత్రమే వుంటుంది. వారిలో దాదాపు ఏభై మంది బలూద్దార్ వతందార్ మొదలగువారనడం యదార్థం కాదేమో. 1956 వ సంవత్సరపు చట్టం ప్రకారం అట్టి వారు ఎన్నికలలో పాల్గొనడానికి హక్కు లేదు కనుక యీ బిల్లు తెచ్చామంటున్నారు. 1956 వ సంవత్సరంలో యాక్టు పాస్ చేసి

ఇప్పుడు ఆ సమాచారం ఆనాటి శాసన సభ్యులకు తెలియదా అని అడుగు తున్నాను. ఆనాటి శాసన సభ్యులలో చాలా మంది యీనాడు కూడా యీ సభలో వున్నారు. అటువంటి లోపభూయిష్టమైన చట్టం ప్రకారం దాదాపు ఒకేమారు పంచాయతీలకు ఎన్నికలు జరిపి తక్కినవాటికి జరుపకపోవడం మంచిది కాదు. శాసనసభలో మెజారిటీ వున్నది కాబట్టి ఏమైనా చేయవచ్చు అని ప్రభుత్వం అనుకోవడం మంచిది కాదు. త్వరగా పంచాయతీలకు ఎన్నికలు జరుపుతామని ప్రభుత్వం వారంటున్నారు. ఈ త్వరలో అంటే పదేళ్లు కావచ్చు, నాలుగైదేళ్లు కావచ్చు, మూడేళ్లు కావచ్చు. అయితే 1960 జూన్ 30 వ తేదీ నాటికి పంచాయతీ ఎన్నికలు అధ్యక్ష ఎన్నికలతోసహా జరిగిపోవలెనని మేమొక సవరణ ఇచ్చాము. ప్రభుత్వం ఆ సవరణను అంగీకరిస్తే బాగుంటుంది. ఏకారణం చేతనైనా వారు మా సవరణను అంగీకరించకపోయినట్లయితే కడకు మేము చెప్పినట్లు వచ్చే జూన్ 30 వ తేదీ నాటికి ఎన్నికలు పూర్తిచేస్తాం అని వాగ్దానా మిచ్చినప్పటికీ మేము మా సవరణలను ప్రెస్ చేయము. రెండవ సెక్షన్ క్రింద వున్న రెండవ ఎక్స్‌ప్లనేషన్‌లో యీ విధంగా వుంది:

*Clause 2: Explanation.*

**(ii) by reason only of his holding the office of a village official or watandar viz., Patel, Patwari or Hissedar in watan unless he is himself actually performing any service connected with his office or watan"**

గవర్నమెంటు ఎంతవరకు అంగీకరించిందంటే, వతన్‌పనిని నేను చేస్తూ ఉంటే, అనగా పటేలు పట్వారీ పనిని నేను చేస్తూఉంటే నాకు హక్కు లేదు అనేంతవరకు అంగీకరించినారన్నమాట, అంటే ఆ పటేలు పట్వారీ పదవులలో ఉండి ఆ పనిని నిర్వహిస్తూఉంటే, ఆ అధికారాలు ప్రజలలో వినియోగించేందుకు అవకాశముంటుంది కాబట్టి, అటువంటివారు గ్రామపంచాయితీకి సభ్యులుగా నిలబడటానికి హక్కులేదు అనేది ఒప్పుకొన్నారు. కాని తెలంగాణాలో వతన్ హక్కు ఉన్నదనుకోండి, పటేలు పట్వారీగా చేయవచ్చు. కాని ఇక్కడ ఉన్నది ఏమిటంటే—నాకు హక్కు ఉన్నప్పటికినీ కూడ నేనే స్వయముగా చేయాలనిలేదు. నా తరఫున ఒక గుమస్తాను పెట్టవచ్చు: దానిని **application** పెట్టాలి, గవర్నమెంటు దానిని ఆమోదించాలనుకోండి, మూడేళ్ళు అనో, అయిదేళ్ళు అనో, ఎంతో ఉంటుంది. ఏమైనప్పటికినీ, అట్లా నేను గుమాస్తాను పెట్టి చేయించేదానికి కూడ నాకు హక్కుఉన్నది. కనుక ఇప్పుడు మేము మార్చింది ఏమిటంటే **"unless he is himself"** అనిన తరువాత **"or through his nominee actually performing any service"** అని పెట్ట మన్నాము. నేను పటేలు పట్వారీగా ఆపని చేస్తూఉంటే, నేను గ్రామములో

పంచాయితీ సభ్యుడుగా నిలబడేదానికి వీలులేదని గవర్నమెంటు చెప్పుచున్నది. దానియొక్క ఉద్దేశమేమిటి? గ్రామంలో నేను పటేలు పట్వారిగా పనిచేస్తూ ఉంటే కొన్నికొన్ని బాధ్యతలు నిర్వహిస్తున్న మనిషిని కాబట్టి, ప్రజలమీద ఒత్తిడి, పలుకుబడి తెచ్చి నేను ఎన్నుకోబడే దానికోసము ఆ అధికారాలు వినియోగిస్తాననే ఉద్దేశంతో, గవర్నమెంటు సర్వెంట్‌గా పనిచేస్తున్నప్పుడు దాంట్లో నిలబడేదానికి హక్కులేదని ఒక **democratic** సాంప్రదాయముగా దానిని గవర్నమెంటు అంగీకరించింది. ఆ విధముగా అన్నప్పుడు, నేను ఆ పనిని ప్రత్యక్షముగా చేయకపోయినా, నాగుమస్తా చేస్తున్నప్పుడుమాత్రం ఆబాధ్యత నాదికాదా? అప్పుడుమాత్రం పలుకుబడి నాకులేదా? అయితే అసెంబ్లీ విషయంలో కూడ అట్లే చట్టముచేశామని కొందమంది మంత్రులు చెప్తున్నారు. అంటే అసెంబ్లీలో **eligibility** గురించి చెప్పుతున్నారు. కాని అసెంబ్లీ నియోజకవర్గము ఒక గ్రామానికి సంబంధించినదికాదు. 50 గ్రామాలకు, 100 గ్రామాలకు, 200 గ్రామాలకు సంబంధించింది. నేను ఒక గ్రామంలో పట్వారీగా ఉంటే, ఆగ్రామంలో నా పలుకుబడిని, నా ఉద్యోగ ధర్మాన్నిబట్టి నేను ప్రాబల్యం ఉంచినా, మిగిలిన 99 గ్రామాలలో నాకు పలుకుబడి లేదుకదా? దానికి రివిన్యూమంత్రిగారు ఇంకోవాదన చేస్తున్నారు. డబ్బు ఉన్నవారు ఎట్లా పెత్తందార్లుగా ఉండరు, బాగా డబ్బుఉన్నవారు పలుకుబడి చేస్తున్నారా లేదా, అందుచేత వాళ్లందరిని మీరు **disqualify** చేయమంటారా అని అంటున్నారు. దానికి మేము ఏమి అంటాము: దానికంతా రాజ్యాంగచట్టము ఉన్నది. కాబట్టి ఆసంగతి వదలివేయండి. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారు దీంట్లో నిలబడకూడదు అనే సాంప్రదాయం ఇక్కడ పెట్టుకొన్నాము. ప్రభుత్వఉద్యోగాన్ని గుమాస్తాద్వారా చేయించడానికి నాకు హక్కుఉన్నప్పుడు గుమాస్తాను పెట్టుకొని జరుపుతాము అన్నప్పుడుకూడ దీంట్లో నిలబడేదానికి హక్కు లేదు అని ఉండాలన్నాము. కావలసివస్తే ఆవతన్ పనిని ఇంకెవరికైనా అప్పచెప్పండి. గవర్నమెంటుకు వప్పచెప్పండి. వాళ్లు ఇష్టంవచ్చినవారిని చేసుకోనివ్వండి. అంతేగాని నేను **nominate** చేసినటువంటి గుమాస్తా ఆగ్రామానికి పటేలు పట్వారీగా పనిచేస్తూఉన్నంతకాలం నాకు ఎన్నికలలో నిలబడే దానికి అవకాశంఇవ్వడం అనేది మీరుపెట్టిన క్లాజుకే వ్యతిరేకము గనుక ఈసవరణ అంగీకరించవలసినదని కోరుతున్నాము. కాని దీనిని మంత్రిగారు అంగీకరించే సూచనలు ఇంతవరకు అట్టే కన్పడడంలేదు. నేను ఈ విషయంలో ఒకటి మంత్రిగారిని అడుగుతున్నాను. వారు ఏక్లాజుపెట్టారో, దాని **spirit** కు మేము చెప్పినది ఏమైనా వ్యతిరేకంగా ఉన్నదా అని అడుగుతున్నాను. లేకపోతే, ఎందుకుగాను దీనిని అంగీకరించరు? మాకు **majority** ఉన్నదనే వాదనతప్పితే ఇంకేదైనా ఉన్నదా? లేక, మేము ఆవిధంగా పెట్టకపోతె మీరేమి చేస్తారు అంటె, ఉన్నది ఉన్నట్లుగానే **pass**

చేస్తారండి అది మీరు pass చేయకపోతే మరేమి చేస్తారు? Rules of procedure పట్టుకొని రెండురోజులు సాగిస్తారు. 26 తారీఖుతో అది అయిపోతుంది. మరి ఈబిల్లు pass చేయలేదు. కాబట్టి మేము ఎన్నికలు జరపము" అంటారు. ఈరకంగా చేయడం అనేది న్యాయంకాదు. ఇదివరకు జరిగింది ఎట్లా జరిగిపోయింది. అందుచేత ఇదివరకు జరిగినదానిని validate చేస్తామంటే దానికేమీ అనడంలేదు. కాని ప్రభుత్వంయొక్క interest ఈవేళ త్వరగా ఎన్నికలు జరపాలని, అందుచేత మేము చెప్పినటువంటిది "or through his nominee" అనేదాన్ని, ప్రభుత్వం ఏ spirit తో ఆక్లాజు పెట్టారో అది ఆచరణలో పెట్టడానికి కొరకు, అంగీకరించవలెనని కోరుతున్నాము. ఈ చిన్న సవరణకు అంగీకరించి జూన్ 30 తేదీలోపల ఎన్నికలు పూర్తిచేసి మూడు నెలల్లో సర్పంచ్ ఎన్నికలు కూడ పూర్తిచేస్తామని మంత్రిగారు సవరణ రూపములో అంగీకరించినా మాకు అభ్యంతరంలేదు. లేక శాసనసభలో మంత్రిగారు మాటఇచ్చినా మాకు అభ్యంతరమేమీ లేదు.

ఒక గౌరవసభ్యుడు : ఇదివరకు మంత్రిగారు ఎన్నోసార్లు మాటఇచ్చారు కాని ఆచరణగా చేయలేదు.

శ్రీ పి. సుందరయ్య : పోనీ, ఈ కొత్త మంత్రివర్గానికి ఇంకో chance ఇస్తాము. ఎందుకంటే మంత్రివర్గములో కూడా కొన్ని మార్పులు రావచ్చు కాబట్టి మంత్రిగారు దీనికి ఒప్పుకొన్నట్లయితే, త్వరగా ఈబిల్లు pass చేసి ఇంకోదానికి పోయేదానికి వీలుంటుంది. కనుక మేము చాల న్యాయంగా చాల సమంజసంగా చెప్పినదానికి మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను

*Sri Gopal Rao Ekbote* (*High Court*): Mr. Speaker, Sir, This amending Bill proposes to amend the present Act on two counts. As far as the first point is concerned, I think there cannot be two opinions. It is not only necessary but very urgent also. Therefore, we should push it through without any further delay. I do not think that for that purpose it will be necessary to send the Bill to the Andhra Pradesh Regional Committee even, because under the present Act, section 25 prescribes the term of office of the present village panchyat members to that of the unexpired term of their office which has long before expired. All the panchayats today are working in Telangana without any legal basis. Therefore, without connecting this issue with the larger question of holding elections either immediately or

after some reasonable time——without connecting this part of the amending Bill with that question, I would request the House to appreciate the difficulties which the panchayats are facing on account of this legal flaw. Not only that, but from these village panchyats several members have been now sent by way of election to the Block Samithis and then from block samithis they are going to Zilla Parishads. The entire structure has been subjected to scrutiny by our State High Court and in one case it was found that they may not be allowed to work as far as Block Samithi is concerned because they do not have any legal bottom. Therefore, it is necessary to allow these units———the best roots of democracy————to function really genuinely and sincerely. It is necessary to remove all these legal obstacles from their way. For these two reasons, Sir, I submit that the first portion of the Bill should immediately be taken up and passed through because as it is there may be several contracts which the Village Panchyats must have entered into, the Block Samithis also must have entered into and even the Zilla Parishads must have entered into. Therefore, in order to avoid all illegal consequences of such contracts and their holding of office, it is necessary not only to give them a legal basis but with a retrospective effect and validating all their acts which they have done during this period that they held the office.

With regard to the second amendment also I wish to bring to the notice of the hon. Minister certain aspects of the problem As far as section 17 of the present Act is concerned, it only mentions offices of profit. Now, it must not only be an office, but it must also be an office of profit. Therefore a question with regard to the interpretation of these words has already arisen in several cases which might throw the entire machinery out of gear. In fact when the Hyderabad Gram Panchayat Act was passed, it was contemplated by the then Government that by way of either rules or supplementary Act, to lay down the qualifications or disqualifications for the purpose of that Act as we have for the purpose of the Representation of Peoples' Act. We have a removal of disqualification Act even in our State. On that model or on that pattern, the State Government wanted to do that. But it could not do. I think it is high time to remove that anomoly which

exists in that field also. For example, there are two categories as far as Watandars or Village officers are concerned, in this area of the State. There are persons who hold the office and they are normally called as pattedars. Now these pattedars either work themselves or through their shareholders or through their gumasthas. It is not only that. A nominee is only of Gumastha. Some times the share holder also works on behalf of the pattedars. Some times Gumastha also works and some times the pattedar himself works. So, for all these contingencies we have to take a broader decision whether we want to disqualify all of them because they are in some way or the other connected with the village office. My submission in that respect is that as far as Hissedars or shareholders are concerned, they are not either appointed by the Government and they do not act any more as the agents of the Government. Therefore, there is no meaning in disqualifying them. The present amendment requires some clarification. Some clarity will have to be brought into in order to mention that these Hissedars or shareholders will not be in any case disqualified. That is as far as these shareholders are concerned.

Now, with regard to the Gumastha or the Asaldar, as we call them, or the Pattedar, who actually holds the office, if he works, the amending Bill then makes it very clear that he holds the office not only as an Asaldar or Pattedar, but actually performs the duties assigned to him by the Government as an Agent of the Government. Therefore, naturally, he incurs disqualification and there is no point in allowing him to contest the election, but in cases where he either transfers his watan or nominates somebody else not as a Gumastha qut as a nominee, then in that case, his responsibility vis-a-vis the Government also comes to an end. Therefore, if the word 'nominee' is broadly used, it is likely to be again misinterpreted and might give rise to several forms of litigation. Therefore, it is not advisable to keep a word which will have rather a wide meaning, unless Mr. P. Sundarayya wants to limit his amendment to the Gumastha alone. The word 'nominee' might invite lot of troubles as far as that is concerned. Therefore, as far as Hissed ar is concerned, he connot be disqualified. As for the Pattedar who does not actually hold the office, but mearly is a pattedar, and receives

remuneration, since that is a hereditary office, he cannot be disqualified. The intention behind the amending Bill is very clear and simple, that those who actually hold the office and derive profit by working that, those who are responsible as far as their discipline is concerned with the Government and subjected to their disciplinary action, they alone are disqualified and I think that is the fair and just interpretation as far as this Bill is concerned. It is this portion of the amending Bill which is vitally connected with the elections, because if we take a broader decision that these categories of persons should not be disqualified, then there is no meaning in rushing through the election and then disqualifying a section of the society for no reason. Simply because we cannot take a decision at an early date, it will not be fair to deprive them of their franchise. Therefore, I request the House that this portion of the Bill also be pushed through, passed and elections held, because they are long due, and I am glad to find that even the Goverment is anxious to hold the election at an early date.

Therefore, without with-holding the discussion, I once again request the House to see that this Bill is passed.

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు-జనరల్). అధ్యక్షా, ఇప్పుడు ఎహోబ్రశేగారుమాట్లాడిన తరువాత సుంపిరయ్యగారుచెప్పినది చిత్రంగావున్నది. నా వెనకటి హైదరాబాదు ప్రభుత్వంలో ఎక్బ్రశేగారే స్థానిక సంస్థలకు మంత్రిగా నబడుతోంది.ఉండేవారు. అయితేఅప్పుడు వారు చెప్పేది, ప్రభుత్వం ఈచట్టము రాకుండా పాతపంచాయితీలకు ఎన్నికలు జరిపే అధికారము కోల్పోయిందని చెప్పటమేకాక; పాత పంచాయితీల term of office అయిపోయిందని, అయిపోయినతరువాతకూడ వీరు చేసిన కార్యక్రమము నడిపారు కాని validity లేదని, అంతేగాక అవి సమితి ఎన్నికలలో, జిల్లా పరిషత్తు ఎన్నికలలో పాల్గొన్నాయని, వాటిని హైకోర్టు కాదు అన్నది అంటోంది — కాబట్టి ఈ చట్టాన్ని pass చేసినట్లయితే అవి చేసినపని legalise చేయవచ్చును, సమితులు, జిల్లా పరిషత్తులు చేసిన కార్యక్రమాలు legalise చేయవచ్చునని ఎహోబ్రశేగారు చెప్పారు తప్పితే, ఈ చట్టాన్ని ప్యాస్ చేయకుండ ప్రభుత్వం ఎన్నికలు జరిపే అవకాశం లేదని చెప్పుటలేదు. కాని మన మినిస్టరుగారు అట్లా చెబుతూ వచ్చారు. వారి నమ్మకంకూడ అదే. **Legal Department** యిచ్చిన సలహానుబట్టి—ఈ చట్టములో యీ మార్పులులేకుండ కొత్త సమితీవచ్చి **possession** తీసుకొనే

వరకు అవి సజీవంగా ఉంటాయి, వాటి కార్యక్రమం అంతా legal గా ఉంటుంది అనేదాన్ని చట్టములో చూపెంచేదాకా కొత్త ఎన్నికలు జరపడానికి వీలుకాదు, అని మంత్రిగారి విశ్వాసం, లీగల్ డిపార్టుమెంటు సలహాకూడ.

2వ క్లాజులోని నామిని అనే అమెండ్ మెంట్ విషయంలో 'గుమాస్తా' అని పెట్టడంలో మాకు అభ్యంతరం లేదు. కాని అసలుదారు గుమాస్తాను appiont చేయడంలేదు. ఇప్పుడు వారికత్తుల ద్వారా భాగస్తులుకూడ ఒక భాగాన్ని తను వాటాకు వేసుకొని ఒక గుమాస్తానుపెట్టే వీలున్నది. అందు వల్ల ప్రభుత్వం ఒప్పుకుంటే 'నామినీ' బదులు 'గుమాస్తా' అని పెట్టుటకు మాకు అభ్యంతరం లేదు. ఎన్నికలు త్వరగా జరిపే విషయంలో మినిస్టరుగారు ముఖ్యంగా ఆలోచించాలి. హామీలు యిస్తారు కాని యిచ్చిన హామీలను ఎంత వరకు పాటిస్తున్నారు? సంజీవయ్యగారు స్థానిక సంస్థల డిమాండుకు సంబంధించి ఉపన్యాసం యిస్తూ గత సంవత్సరం చెప్పారు— పాత పంచాయితీలు ఈ సమితి ఎన్నికలలో పాల్గొనవు, పాత పంచాయితీల ఎన్నికలు జరుపకుండ ఈ సమితి ఎన్నికలు జరపము, పాతపంచాయితీల అధ్యక్షులు ఈ ఎన్నికలలో పాల్గొనరు, అని చెప్పారు. కాని పాత పంచాయితీల ప్రెసిడెంట్సు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. కొన్నిచోట్ల అధికారానికి వచ్చారు. కొన్నిచోట్ల మెజారిటీలో వారే ఉండి, రిజల్టును తారుమారు చేశారు. హైకోర్టు 'కాదు' అని అన్నా. retrospective effect యిచ్చి legalise చేస్తున్నారు. మేము ఎన్నికల సందర్భంలో పాతవాటికి ఎన్నికలు పెట్టకపోవడం సబబుకాదని చెప్పాం. ఇప్పుడు ఇంకొక రామరా వింటున్నాము. మంత్రిగారు కూడ ఒక సందర్భంలో అన్నారు. పంచాయితీల బిల్లు డిస్కషన్‌లో ఉన్నది, Comprehensive Bill ప్యాస్ అయ్యేదాకా టౌన్ కమిటీసుకు ఎన్నికలు జరపము అంటున్నారు. టౌన్ కమిటీస్ విషయంలో అనేకసార్లు చెప్పాము. ఈ పంచాయితీల బిల్లు ప్యాస్ చేసినంత మాత్రాన టౌన్ కమిటీస్ ఎన్నికలు జరపడానికి అవకాశం కల్పిస్తుంది అనేది ఎక్కడా లేదు. టౌన్ కమిటీసుకు పాతచట్టము ననుసరించి ఎన్నికలు జరిపిస్తాము; Comprehensive Bill వచ్చిన తరువాత దీని క్రిందికి వాటిని తీసుకొంటాము అని ఈ Floor మీద చెప్పారు. కనుక టౌన్‌కమిటీస్ ఎన్నికలు కూడ త్వరగా జరిగేట్లు చూడాలని నా అభిప్రాయం. దాని విషయంలో కూడ ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Assurances Committee లో చెప్పండి.

శ్రీ కె యస్. నరసింహారావు : Assurances Committee పని సరిగా సాగుటలేదు. ప్రత్యేక staff ను యివ్వలేదు. మన Secretariat స్వతంత్ర మైనది కాదు. G.A.D. కి లోబడిఉండాలి. G.A.D. లో ఉన్న డిప్యూటీ

సెక్రటరీ యీ సెక్రటరీ మీద పెత్తనం చేస్తూఉంటాడు. ఇంకా ఇద్దరు క్లార్కులు, ఇద్దరు ప్యూన్లు కావాలంటే ఒక్కరిని ఇస్తామన్నారు. ఈ పరిస్థితులలో 90 assurances మాత్రమే వచ్చాయి. ఇతిమ్మాయి తియలేక పోయారు. అందువల్ల Assurances Committee కి staff లేని కారణంచేత సరిగా function చేయుటలేదు.

మిస్టర్ స్పీకర్ : ఆ రిపోర్టు ఎప్పుడు వస్తుందో చూద్దాము.

*శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ఈ పాతపంచాయితీల validation విషయంలో legal aspect ఎట్లా ఉన్నా, గ్రామాలకు వెళ్లితే పాత పంచాయితీల ఎన్నికలు ఎందుకు జరుపుటలేదు అనే ఆందోళన ఉన్నది. పాతవారికి ఎంతకాలం గడువు యిస్తారు ? వారు రాజులా, మహారాజులా, అసలు ఎలెక్షన్లు పెడతారా, లేదా అని ప్రజలు అడుగుతున్నారు, చాల గందరగోళంగా ఉన్నది. ఏ కాన్‌స్టిట్యూయన్సీకి వెళ్లి చూసినా ఆందోళన ఉన్నది అది గుర్తించి తప్పక వెంటనే ఎలెక్షన్లు జరపాలి. ఇప్పుడు పాత వాటిని validate చేయబోతున్నారు. ఎలెక్షన్లు ఎప్పుడు జరుపుతారు అని అడిగితే త్వరగా అని చెప్పడమే గాని జరుపుటలేదు. తరువాత ఎన్నికలు జరిగే తేదీలు స్పష్టంగా నిర్ణయించడం లేదు. తేదీలు స్పష్టంగా నిర్ణయం జరగాలి.

రెండవది, వతన్‌దార్లకు, పట్వారీలకు, నిరడీలకు ఎన్నికలకు నిలబడే హక్కు విషయం ఉన్నది; తెలంగాణాలో పరిస్థితి వేరు. వతన్‌దార్ అంటే గుమాస్తా ద్వారా గ్రామ పరిపాలన చేస్తాడు. పరిపాలన చేయడం అంటే ఆ ఊరికి యజమానిలా ఉంటాడు. ఇక్కడ ఎంత డెమాక్రటిక్ సెటప్ (set-up) ఏర్పాటు చేసినా జిల్లా పరిషత్ లెవెల్‌లో ఏర్పాటుచేసినా, పంచాయితీ సమితి లెవెల్‌లో ఏర్పాటుచేసినా అది సరిగా గ్రామాలలోకి వ్యాపించుటలేదు.

ఇదివరకు అక్కడ అధికారము చెలాయించినట్లు మాలిపటేల్, పట్వారీ, మళ్ళీ ఇంకో వేషంలో వచ్చి కూర్చుంటాడు. అతడు తన రాజ్యపరిపాలన తన గుమాస్తా ద్వారా చెయించుకొంటూ తాను మాత్రం పంచాయితీ బోర్డ్ మెంబరుగావచ్చి అధ్యక్షుడుగా కూర్చుంటాడు. అటువంటప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడ ఉన్నట్లు ? అక్కడ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ సాగవు. ప్రజలను నిరంకుశంగా పరిపాలించే అలవాట్లు అతనికి ఉన్నవి. ఏ ఒక వ్యక్తి గురించి నేను చెప్పటం లేదు. అటువంటి పరిస్థితి గ్రామాలలో ఉన్నది. ఉదాహరణకు ఒక సంగతి చెబుతాను. మా అన్నగారికి, మాకు ఉంది వతన్. మేము ఒక గుమాస్తా పెట్టుకొని మా గ్రామంలో పరిపాలన చేస్తున్నాము. మీరు రండి. మా అధికారాన్ని మీరు ఎట్లా తీస్తారో చూస్తాము మీరు మా అధికారాన్ని

వతన్‌దారు విషయంలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలమధ్య చాలా భేదం ఉన్నది. ఆంధ్రలో వతన్‌దారు అంటే ఒక్కరే. తెలంగాణాలో వతందార్ అంటే చాలామంది ఉంటారు. గ్రామములో పది ఇరవై ఇళ్ళు, పటేల్-పట్వారీలవి ఉంటాయి. దాదాపు పది ఇరవై కుటుంబాలు వారివి ఉంటాయి. వారికి రెండు అణాలు మూడు అణాలు చొప్పున భాగాలు ఉంటాయి. కాబట్టి, గౌ. సభ్యులు చెప్పినది అంగీకరిస్తే, వారందరూ ఎన్నికలలో నిలబడి పాల్గొనేదానికి వీలు లేదు. అది సరైన విషయముకాదు. బలూతీదారులంటే — పూర్వము నుండీ గ్రామాలలో ఉన్న హరిజనులందరికీ బలూతా ఉండినది. కొత్తగా వచ్చిన హరిజనులకు ఉండదుగాని, పూర్వనుండి ఉన్న హరిజనులందరూ బలూతీదార్లుగా ఉన్నారు. ఇప్పుడు ఈ సవరణబిల్లు తీసుకురాకపోతే, వారందరికీ ఎన్నికలలో నిలబడే అవకాశము దొరకదు, వారికికూడ ఎన్నికలలో నిలబడే అవకాశము దొరకవలసిఉన్నది. వారేమి పనిచేస్తారని అంటున్నారు. నా నియోజకవర్గంలో గణాపురం అనే గ్రామంలో సర్‌పంచ్, నాయబ్ సర్‌పంచ్‌గా హరిజనులే ఉన్నారు. ఆ రెండు పదవులలోకూడ హరిజనులే ఉన్నారు. కాబట్టి వారేమీ పనిచేయరని అనడం తప్పు. ఇతర సవర్ణులుకూడ కావాలని హరిజనులను ఎన్నుకొన్నారు. కొన్నిచోట్ల వారు స్వప్రయత్నమువల్ల కూడ వచ్చారు. వారి ఉపయోగం కొరకు యీ అమెండ్‌మెంట్ అంగీకరించ వలసియున్నది.

మిస్టర్ స్పీకర్ : — గ్రామంలో వతన్‌దార్లుగా చాల కుటుంబాలు ఉన్నప్పుడు, పని ఎవరుచేస్తారు ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : గుమాస్తాగా పనిచేయుటకు ఎవరైనా గవర్నమెంటుకు అప్లికేషన్ పెడతారు. గవర్నమెంట్, తహశీల్‌దార్ యోగ్యులైన వారిని గుమాస్తాగా నియమిస్తారు. వారు గుమాస్తాగా ఉండి పనిచేయవలసింది ఎంతకాలమో, అదికూడ నిర్ణయిస్తారు. ఆ టైమ్‌వరకు వారిని అసలుదారు తొలగించే అవకాశం ఉండదు. అతడిమీద వతందార్లకు ఏమీ అధికారం ఉండదు. అతడిమీద గవర్నమెంట్‌కు మాత్రమే అధికారం ఉంటుంది. గుమాస్తా ఉన్నంత మాత్రముచేత అసలుదారు అధికారం చెలాయిస్తాడనే విషయము సరైనదికాదు.

ఇప్పుడు ఈ బిల్లును అంగీకరించకపోతే గ్రామంలోని (దాదాపు) సగం మంది ప్రజలకు యీ ఎన్నికలలో నిలబడేహక్కు లేకుండా పోతుందని చెప్పినప్పుడు అది సరైన విషయంకాదని కొందరు గౌరవ సభ్యులు ఆక్షేపించారు. వారి ఆక్షేపణ సవ్యమైనది కాదని మనవిచేస్తున్నాను. నేను ఇప్పుడు చెప్పినట్లు గ్రామంలోని హరిజనులందరూ బలూతాదారులే. పటేల్ పట్వారీలు కరణములు, సేత్‌సింధీలు, వీరి కుటుంబాలవారు, బలూతీదార్లు— వీరందరూ కలిపి ఆ గ్రామంలో సగంమంది ఉంటారు. ఈ సగంమందికి ఎన్నికలలో నిలబడే అవ

కాశం లేకుండా పోతున్నది. వారు ఇంతవరకు జరిగిన కొన్ని నెల పంచాయితి సమితీల ఎన్నికలలో పాల్గొనకుండా పోయారు. అప్పుడు ఎందుకు యీ సవరణ తీసుకురాలేదని గౌరవ సభ్యులు ప్రశ్నించారు. అప్పుడు పొరపాటు జరిగింది. ఎలక్షన్ టైములో వారినిగురించి అందరికీ ఆలోచించవలసిన అవసరం వచ్చింది. నేను సంజీవరెడ్డిగారివద్దకు వెళ్ళి "దీనివల్ల తెలంగాణావారికి అన్యాయం అవుతున్నది" అని చెబితే "నాకు తెలంగాణాలో ఈ రకంగా ఉన్నట్లు తెలియదు; ఆంధ్రలోమాదిరి ఒక్కరే వతందార్ ఉంటాడని అనుకొన్నాను, అందుచేత దానిని ఆలోచించలేదు; తరువాత అమెండ్‌మెంట్ తీసుకువద్దాము" అని అన్నారు. అప్పుడే సవరణ తీసుకువచ్చేందుకు టైమ్ లేదు. ఎలక్షన్స్ ప్రారంభమయినవి. ఎలక్షన్స్ ఆపటానికి వీల్లేదని వారు చెప్పారు. కాబట్టి ఇవాళ ఆ లోపాలు సవరించుటకై యీ సవరణబిల్లు తీసుకురావటం జరిగింది.

అయితే యీ ఒక్కచట్టంలోనే ఈవిధంగా పొరబాటు జరిగింది. మనం మనుష్యులం, పొరపాటు ఎప్పుడైనా జరుగుతుంది. లేకపోతే ఒక్కసారే మనం చట్టాన్ని చేసుకుంటేచాలు. మరల సమావేశం కానక్కర్లేదు. అనుభవం ద్వారా మనం చేసిన పొరబాట్లను తెలుసుకుని, చక్కదిద్దుకొనడానికి యిక్కడ మరల సమావేశమయి, సవరణలు తెచ్చుకుంటుంటాము. 'మీరు ఒకసారి తప్పు చేశారు, అది హృదయపూర్వకంగా చేశారో లేక మరేవిధంగా చేశారో మాకు తెలియదు, దానిని సవరించడానికి వీల్లేదు' అనే వాదన సరియైనది కాదని, ఆ వాదనలో బలంలేదని మనవిజేస్తున్నాను.

'ఎలక్షన్సు తొందరగా కావాలి' అన్నారు. ఈ శాఖామంత్రిగారికి అన్ని విషయాలు తెలుసు వారు వివరంగా, అవి వెంటనే జరిపేందుకు వీలవుతుందీ, లేనిదీ మనవిజేస్తారు. ఈ మూడు విషయాలు స్పష్టంచేస్తూ నేను యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : On a Point of information, Sir; ఉపముఖ్యమంత్రిగారు ప్రతిపక్షసభ్యులు అపోహలో వున్నారని కొన్ని points clarify చేస్తానని లేచినట్లున్నారు. గ్రామోద్యోగులు ఎన్నికలలో నిలబడవలయునన్న, ఆంధ్రప్రాంతములో, వారి సెలవు దరఖాస్తు పూర్తిగా sanction అయి వుండాలి. మరి, యిక్కడ అది ఆచరణలో వుందో, లేదో తెలియదు.

***Sri S. K. V. Krishnavataram* (*Tadepalligudem-General*) :** I think he is not correct. He has got to resign his job both under the Representation of Peoples' Act as well as under the Panchyat Act and his resignation must be accepted by the time of the scrutiny. Mr. Murti Raju had to resign his job as he was a village

munsiff. So too in the recent muncipal elections of Tadepalligudem, a person had to resign his village munsifship to stand as a municipal councillor. So there is an absolute prohibition both under the Village Panchayats Act as well as Representation of Peoples' Act for any body who is enjoying an office of profit to stand for an election. This is clear.

*Mr. Speaker*: But his son can be there.

*Sri S. K. V. Krishnavataram*: His son will be registered as the next heir, under the Madras Village Officers Hereditary Act. Whenever an incumbent is dismissed or is otherwise disqualified to hold office under the Act, the option is there for his heir to register himself as an heir and if he is a minor, a deputy will act in his place till he attains majority. That is the position.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పింది చట్ట రీత్యా యిటీవలివరకు వస్తున్న విధానమే. కానీ మొన్న పంచాయితీలు, పంచాయితీ సమితుల ఏర్పాటు సందర్భములో పంచాయితీ ఎన్నికలలో గ్రామోద్యోగులు నిలబడవలయునన్న సెలవు పెడితే చాలునన్నారు. ఆఖరి రోజులలో నామినేషన్ దాఖలు అయిన తరువాత సెలవు పెట్టకపోయినా నిలబడవచ్చుననికూడా అన్నారు. అలాంటి సర్క్యులర్ ప్రభుత్వమువారు executive authority ద్వారా జారీ చేసినట్లు తెలుస్తున్నది. అది చట్టరీత్యా అమలులో వున్నదా, లేదా? ఆ విషయాన్ని మంత్రిగారు clarify చేస్తే బాగుంటుంది. ఇప్పుడు గౌరవసభ్యులు వారు తప్పక ఎన్నికలలో పాల్గొన వలయుననే పట్టుదలతో ఆ విషయాన్ని చెప్పలేదు. శ్రీ సంజీవరెడ్డిగారుకూడ 'నాకు యీ సంగతి తెలియదు; యిప్పుడు టైము లేదు; తరువాత చూచు కుందాము' అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు యీ రెండు ప్రాంతాలలో వున్న చట్టాన్ని సవరిస్తామని యిచ్చిన హామీ యీ validity act వల్ల పూర్తి అవుతుందేమోననే భయం మంత్రిగారికి వుంటే, అది సరి కాదేమోనని నా అభిప్రాయం. 4 ఏళ్లు గడిచినప్పటికీ, యిప్పటివరకు చట్టములో వున్న లోపాలు సరిచేసుకోవడం జరుగలేదు. ఆంధ్రప్రాంతములోనున్న అనేక చట్టాలు తెలంగాణాప్రాంతములో కూడ అమలు చేయడానికి సభలో ప్రవేశ పెట్టి 24 గంటలలో ఆమోదింపచేసుకున్నారు. ఆ ప్రకారం ఎన్నికలు జరుగ వలెనన్నదే అభిప్రాయమే వుంటే యీ ఆలస్యం జరిగివుండేది కాదు. ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో ఒక గ్రామోద్యోగి ఎన్నికలలో నిలబడవలయునన్న

గన స్థానములో మరియొకనిని తానే నియమించవలెనని వున్నది. ఇది ఎంత వరకు సమంజసమైనా దానిని సవరించుకోడానికి వీలువున్నదీ, లేనిదీ మంత్రిగారు స్పష్టపరిస్తే బాగుంటుందని నా మనవి.

మిస్టర్ స్పీకర్ : ఇదివరకు ఎన్నికలలో యీ వతన్‌దార్ల కుటుంబీకు లందరూ 'క్విట్ రెంట్' కట్టేశారు. అది వబ్బుక్రింద యిస్తున్నారు. అందువలన భూమిని అనుభవించడం, పంచుకోవడం, భాగస్థులవశం అనే ప్రశ్న పోయింది. ఇక్కడ భూమి అనేది 'వతన్' ఒక మాలిపటేల్, పోలీస్‌పటేల్‌కు వున్నది. వారి కుటుంబమంతా అనుభవిస్తారు. ఆ భాగస్థులందరినీ **disqualify** చేసి **elections** పెట్టారా యిదివరకు ?

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట): అధ్యక్షా, తీసుకురాబడిన సవరణ సందర్భంలో సేత్‌సింధీలు, ఇస్తేదారులు గురించి మాకు ఏమీ ఆక్షేపణ లేదు. దానిని అంగీకరించవలసిన విషయమే. ప్రతి గ్రామానికి పట్వారీ, పోలీసు పటేలు, మాలీసుపటేలు—ముగ్గురు చొప్పున ఉంటారు. 1951 **Act** ను అనుస రించి జరిగిన ఎన్నికలలో వతన్‌దారులు నిలబడ్డారు. సర్పంచులుగా ఉన్నారు; పట్వారీ పని కూడా చేస్తూవచ్చారు. ఉదాహరణకు చినకొండూరు హాల్కా లోపల వంగెడిపల్లి గ్రామంలో పట్వారిగా వున్నవారే సర్పంచిగా కూడా ఉన్నారు. 1959 ఎన్నికల సందర్భంలో గౌరవనీయులైన మంత్రిగారు వతన దారులు పాల్గొనకూడదని జి. వో. ప్రకటించిన మాట వాస్తవమే. ఆనాడు జి. వో. ను ప్రకటించి ఈనాడు జి. వో. ను వెనుకకుతీసుకుని వారందరికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తున్నదనేది ఆలోచించవలసిన విషయం. ఆ జి. వో. ను యథావిధంగా ఉంచి వతనందారులు ఎన్నికలలో పాల్గొనకూడదనే **stand** మీదనే ఉంటే మంచిగా ఉంటుంది. గ్రామంలో పటేలు, పట్వారీ, మాలీపటేలు అనేక అధికారాలు చెలాయిస్తూ వుంటారు. ఒక వైపు పట్వారీ పని చేసుకుంటూనే వారి కొడుకులను తమ్ములను సర్పంచీ లుగా నిలబెట్టిన ఉదాహరణలు, ఘటనలు చాలా ఉన్నాయి. గ్రామ ప్రజలపై చాలా కాలంనుండి అధికారాలు చెలాయించుకుంటూ వస్తున్నారు. కనుక వారు ఈనాడు అధికారంలోనికి రాలేకపోతున్నారు. కనుక ఈ రకంగా తీసుకు రావాలని చూస్తున్నారు. క్రింది ప్రజలు అధికారంలోనికి వస్తున్నారు, వారు సమర్థతగా పనులు నిర్వహించలేరు, తెలివిగలవారు మిగిలిపోతున్నారని శ్రీ రంగారెడ్డిగారు సెలవిచ్చారు. వారితోపాటు తెలివిగలవారు లేరనే సమస్య కాదు. మిగిలినవారు కూడా పనులు నిర్వహిస్తూనే ఉన్నారు. పటేలు, పట్వారీలే తెలివిగలవారు, మిగతావారు తెలివిలేనివారు అని చెప్పేవాదన సరియైన వాదన కాదని మనవిచేస్తున్నాను! పటేలు, పట్వారీలు ఎమ్.ఎల్.ఏ. ని

వొచ్చి చెప్పారు. పటేలు పట్వారీలు గ్రామాలలో తరతరాలనుంచి రైతాంగం మీద మిగతా ప్రజలమీద అధికారం చెలాయిస్తున్నారు. వారి కొడుకులను తమ్ముళ్లను నిలబెట్టారంటే తప్పకుండా ప్రజలు ఒక రకమైన భయంలో ఉంటున్నారు.

అలాంటి వారికి యిప్పుడు అవకాశం ఇవ్వడం అవసరమని గుర్తించటం సరియైనదికాదు. అసలుదారు ఎవరైతే ఉన్నారో ఆ అసలుదారుకును ఆయన కొడుకులకును అలాంటి అవకాశం ఇవ్వకూడదు గవర్నమెంటు ఏదైతే G O. ను issue చేసినదో ఆ G. O. stand మీద ఉండాలి. దానిని ఉపసంహరిస్తూ తీసుకు వచ్చిన సవరణను ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం : చాల బాధ్యులైన శాసనసభ్యులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు, సూర్యనారాయణరాజుగారు చెబుతున్నారు ఒక G. O. వచ్చిందని వారన్నది statement అయిఉండవచ్చు. "జాగ్రత్త, నిలబడకండి, రేపు ఏమైనా చిక్కులు వస్తాయి" అని చెప్పే సర్క్యులరు అయి ఉండవచ్చు, ఏదో ఒకటి ప్రభుత్వం దగ్గర నుంచి ఒక ఆర్డరు, నిలబడ వద్దని వచ్చిందనీ అయినా కొంతమంది పంచాయతీ సమితీలకు వైస్ ప్రెసిడెంటులుగా నిలబడ్డారనీ చెప్పినారు.

మిస్టర్ స్పీకర్ : ఎక్కడ ? తెలంగాణాలోనా, ఆంధ్రలోనా.

శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం : ఆంధ్రలో,

మిస్టర్ స్పీకర్ : ఆంధ్రలో అయితే, ఇర్రెలవెంట్. తెలంగాణా గురించి మాటలాడండి.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) . ఆంధ్రకు సంబంధించి ఏమోకాని తెలంగాణాకు సంబంధించి నాకు తెలుసును. Actual గా ఒక సర్క్యులరును ఇచ్చినాము. విలేజి ఆఫీసర్లు ఉండకూడదు ఉన్నట్లయితే వారికి డిస్క్వాలిఫికేషను వస్తుందని ఒక సర్క్యులరు ఇచ్చినాము. ఆంధ్ర పొజిషన్ నేను చెప్పలేను.

మిస్టర్ స్పీకర్ : ఆంధ్రలో ఇదివరకే Law ఉంది. దానికి భిన్నంగా G.O. యిస్తే ఆంధ్రలో ఎవరూ care చేయరు. Are they going to care the Government ? They are not so helpless.

శ్రీ డి. సంజీవయ్య : The present bill relates to Telengana. తెలంగాణాలో అటువంటి సర్క్యులరు ఇవ్వలేదు.

On the other hand, a different circular has been issued saying that village officers are disqualified and they should not stand for election.

శ్రీ యస్. కె వి. కృష్ణావతారం I agree. వారు చెప్పారు కనుక చాల డౌట్సు క్లియర్ అయిపోయాయి ప్రస్తుతపు సవరణకు పూర్వం ఏముందంటే actual గా office లో లేకపోయినప్పటికి office కి claiments అయి ఉంటే...

మిస్టర్ స్పీకర్ Office మాట కాదు. They are enjoying the emoluments of the vatans

శ్రీ యస్. కె వి. కృష్ణావతారం : అప్పుడు వీలు లేదని లోగడ ఉండేది. ఇక్కడ actual గా office లో ఉండేవారే అనర్హులని వారికి disqualification attach అయ్యేటట్లు ప్రస్తుతం సవరణ తీసుకువచ్చారు. కాని, ఏమని చెబుతున్నారంటే ఒక ఉద్యోగి వేరే ఒక గుమాస్తాను పెట్టుకోవచ్చు. లేకపోతే ఆ ఉద్యోగి తరువాత ఇంకో షేర్ హోల్డరు నుండి వారి కుటుంబంలోని వారికి ఎవరికైనా సరే తాను మళ్ళీ ఆ ఉద్యోగాన్ని ఇవ్వవచ్చునని చెప్పారు. అందుకే తమరు అడిగారు. "Religious Endowments లో అర్చకులు చాలమందికి వాటాలు ఉంటాయి. అర్చకత్వం హక్కులో అర్చకులు ఒకరి తరువాత by turns ఒకరు చేయడం లాంటిదా, ఇది ఎలాంటిది ? సౌరిషటం జాబా ?" అని తమరు కూడా ప్రశ్నించారు తమరు కూడా ఇందాక చెప్పడంలో లోగడ తాలూకాబోర్డు ప్రెసిడెంట్లుగా గ్రామ మునసబు కూడా ఉండవచ్చునని చెప్పారు. నిజమే. శాసనసభ్యులుగా ఉండి పబ్లిక్ ప్రాసిక్యూటరుగా, గవర్నమెంటు ప్లీడరుగా కూడా కొంతమంది పనిచేసేవారు. అలాంటి అదృష్టం మాకు వీలులేకుండా ఇప్పుడు పోయింది. ఇప్పుడు disqualification గానే ఉంది

మిస్టర్ స్పీకర్ : 1930 లో ఇవన్నీ Municipal Acts లోనూ పెట్టారు.

శ్రీ యస్ కె వి. కృష్ణావతారం . నిజమైన ప్రజాస్వామ్యముగా రూపొందించే నిమిత్తం స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు గల వ్యక్తిని ఎన్నుకునే నిమిత్తం రానురాను ఇలాంటి మార్పులు తీసుకురావడం జరిగింది. Office of profit ఉన్నవారికి ఎందుచేత అనర్హత పెట్టారంటే office of profit ఉండడం వల్ల ఆయనకు ప్రభుత్వముతోటి కొన్ని obligations ఉండడం వల్ల ఆయనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యముల తోటి తన విద్యుక్త ధర్మాలను నిర్వహించ చేయలేరనే ఉద్దేశముతోటి పెట్టారు. రెండవది office of profit ఉండడం వల్ల ఉదాహరణకు పటేలుగాని, పట్వారీగాని తనయొక్క పలుకుబడిని వినియో

గించి persuasion గాని అధికారంయొక్క పలుకుబడినిగాని ఉపయోగించి తన ఉద్యోగాన్ని సంపాదించుకోడానికి అవుతుంది అనే రెండు ఉద్దేశములతో యీ అనర్హతలు పెట్టారు. కాబట్టి ఎప్పుడైతే ఎలెక్షను వచ్చిందో తాను సెలవు పెట్టుకుని తప్పుకొని ఒక గుమస్తాను ఇంకో వతనుదారుగా ఇస్తూంటారు. గుమాస్తాకు ఇవ్వడంవల్ల పరిస్థితులు ఏమాత్రం మారవు. It is the most undesirable practice. గుమస్తాను పెట్టడంవల్ల యీయనకు అధికారం యేమి తగ్గింది? గుమాస్తాను పెట్టుకొనినా అతడు తెల్లవారితే పటేల్ పట్వారి ఇంటికివెళ్ళి దస్తరాలు అక్కడపెట్టుకొని వ్రాస్తూ ఉంటాడు. ఫలానావారి ఆస్తి జప్తు చేయవలసినదనీ వారిమీద ఇంకోవిధంగా coercive process తీసుకురావచ్చు. తన అధికారాలు వినియోగించడానికి సర్వఅవకాశాలు పటేల్ పట్వారీలకు ఉంటాయి. కాబట్టి గుమాస్తా ఉండడం లేదా nominee ద్వారా ఉండడం అది సరిగాలేదు. ఏమని పెట్టవచ్చంటే పటేల్ పట్వారీలుగా act చేసేవారు దానికి పనికిరారు అనేటటువంటిది స్పష్టంగా ఉండవలె. గుమాస్తాక్రింద పనికిరాకుండా ఉండే మిగతా వతనుదారులు పని actual గా చేయనివారు ఉండవచ్చు. కాని వారు ఇందులోకివస్తే మాత్రం అది resign వేయవలె అనే disqualification పంచాయతిచట్టంలో మొదట్లో qualifications ఉన్నప్పటికీ certain disqualifications will entitle them to office on account of certain things happening. అలాగే ఏదైనా పెట్టుకుంటే మంచిది. దీనివల్ల చాలమంది తెలివితేటలు గలవారు ఎలెక్షనులో రావడానికి వీలుండదని మంత్రిగారు చెప్పారు. అది సమంజసముగా లేదు. మనం ఒక principle పెట్టుకున్న తరువాత పటేల్, పట్వారీగా ఉండకూడదు వారు గుమాస్తాల ద్వారా ఉండడం అనేది ఎంతమాత్రము మంచిపని కాదని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి : అధ్యక్షా, చాలా చిన్న విషయముపై చాలమంది చర్చ చేయడం జరిగింది. త్వరగా పూర్తవుతుందనుకున్నటువంటి విషయము కొంత కాలహరణం జరిగింది. కాని కొంత పొరపాటు అభిప్రాయం ఇందులో రావడంవల్ల ఇది జరిగిందేమో అనుకుంటాను. తెలంగాణా పంచాయతి బిల్లు వ్యవహారం ఆలోచిస్తుంటే యీ మధ్యలో పంచాయతిసమితి విషయం కూడా తీసుకొనివచ్చినారు. ఒకటి, వతనుదారులు పంచాయతీలలో పాల్గొనడానికి అనర్హత ఉన్నదనీ గవర్నమెంటు instruction ఇచ్చినారనీ స్పష్టం చేసినారు. కాని దీనిని తీసుకువచ్చి పంచాయతి సమితులలో పటేల్స్ ఆంధ్ర ప్రాంతంలో పాల్గొన్నారు అని దానికి దీనికి club చేసినారు. రెండూ వాస్తవమే. ఇక్కడ "Disqualification ఉంది. మీరు పాల్గొనవద్దు" అని చెప్పినమాట వాస్తవమే.

అక్కడ పంచాయతి సమితికి సంబంధించినంతవరకు పంచాయతి సమితులు జిల్లా పరిషత్తు Act క్రింద ఎవరైనా గ్రామ మునసబుగా పనిచేస్తున్నప్పటికీ తాను coopt చేసుకోబడి అధ్యక్షులు కావడానికి ఎటువంటి అభ్యంతరం లేదని వారు Act చూపించి clarification ఇమ్మంటే ప్రభుత్వం clarification యిచ్చినమాట వాస్తవము. ఈ రెండూ club చేసి ఒకదానిని గురించి మాటలాడినప్పుడు రెండవది ఎందుకు వర్తింపజేయలేదనే గందరగోళం జరిగింది.

మిస్టర్ స్పీకర్ It depends upon the wording of the Act. అంతేతప్ప, ఊరికే general lectures యివ్వటం వల్ల ప్రయోజనం లేదు. Act తెలిసినవారు ఎవరైనా చెప్పండి. Otherwise there is no use.

శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం : తేడా ఏమీలేదు. ఆంధ్రలో పంచాయతీ చట్టంప్రకారం తేడా ఉండదని మంత్రిగారు చెప్పారు. గ్రామమునసబుగాని కరణంగాని పంచాయతీ ఎన్నికలలో నిలబడడానికి అవకాశం లేదు, ఇప్పుడు కూడా. కాని cooption లో వచ్చి పంచాయతిసమితి అధ్యక్షులు అవడానికి సావకాశం ఉంది.

I am not speaking of Panchayat Samithis or Zilla Parishads. Under the Madras Village Panchayats Act, could a patel or patwari seek elections? That is the point.

*Mr. Speaker :* No.

శ్రీ జి. అచ్చన్న : జిల్లా పరిషత్తు చట్టం మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తించే చట్టమా లేక ఆంధ్రకే వర్తిస్తుందా ? తెలంగాణాకు వర్తించదా ? జిల్లా పరిషత్తు చట్టం పురస్కరించుకుని issue చేసిన circular అయినప్పుడు ఆంధ్రకు వర్తిస్తుంది, తెలంగాణాకు వర్తించదు. అని చెప్పడం సమంజసం అవుతుందా ?

శ్రీ పి. రంగారెడ్డి: పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు co-option సంబంధించినంతవరకు ఆంధ్రదేశానికంతకు వర్తిస్తుంది. ఇక్కడ పంచ్, సర్పంచ్, ఉపపంచ్ రావడము అనేదానిమీద మనము చర్చ చేస్తున్నాము. వారు ఎవ్వరు పాల్గొనడానికి వీలులేదని స్పష్టముగా వుంది.

**Section 14 of the Madras Village Panchayat Act 1950 lays down that no village headman or karnam or a village servant and no other officer or servant of the State or Central Government or of a Panchayat, munici-**

pal council, etc. shall be qualified for election as a member of the Panchayat."

దానిలో స్పష్టముగా వుంది. దానివల్ల కొంత గందరగోళము వచ్చింది అని అనుకొంటాను. వతన్‌దారుల గురించి డిప్యూటీ ముఖ్యమంత్రిగారు స్పష్టము చేశారు. ఈ act ను తీసుకొని రాకపోతే ఎలక్షన్సు పెట్టడానికి వీలుండదా అని ప్రతిపక్షనాయకులు, ఇతర సభ్యులు చెప్పారు. ఎలక్షన్సు పెట్టడానికి వీలుంటుందనే చెప్పుతున్నాను నేను ఇదివరకు ఒక ప్రశ్నను answer చేసినపుడు సరిగా చెప్పలేకపోయాను. తరువాత పరిశీలన చేశాను. ఇది pass కాలేకపోయినట్లయితే ఎలక్షన్సు పెట్టడానికి వీలులేదు అనేమాట ఏమీలేదు. ఆ పంచాయితీ బోర్డులయొక్క ప్రెసిడెంట్ల term అయిపోయింది. అయినప్పటికి ఆఫీసులలోనే వుండి దినచర్యలు జరుపుతున్నారు. వాటిని regularise చేయవలసిన అవసరముందనేది గౌరవసభ్యులు గ్రహిస్తారని అనుకొంటాను. అందువల్ల దీనిని తీసుకొని వస్తున్నాము. కాని ఎలక్షన్సు కొరకేనని అనుకోనక్కరలేదు ఈ ఎలక్షన్సును త్వరగా పెట్టడము జరుగుతుందా అనే సందేహాన్ని ప్రతిపక్ష నాయకులు వెలిబుచ్చారు. వారికి స్పష్టముగా చెపుతున్నాను. ఎలక్షన్సు పెట్టే విషయములో ఏమీ సందేహము వుండనక్కరలేదు జూన్ ఆఖరులోగా ఈ ఎలక్షన్సును పూర్తిచేయాలని వారు amendment ద్వారా సూచించారు ఏప్రిల్, మే, జూన్, ౩ మాసాలు వుంది. ఈ బిల్లు pass అయిన ౩ నెలల లోపల ఎలక్షన్సు తప్పనిసరిగా పూర్తిచేస్తామని నేను చెపుతున్నాను. ఏదైన కారణాలవల్ల 1, 2 గ్రామాలలో నిలిచిపోతే అది వేరే విషయము దీనిని post-pone చేశారనే విషయము కాకుండా దీని విషయములో తీసుకోవలసిన చర్య లన్నింటిని తీసుకొని ౩ నెలల లోపల ఎలక్షన్సు పూర్తిచేస్తామని చెపుతున్నాను. Particular గా date fix చేయవలసిన అగత్యములేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వమువారికి majority ఉంది. హెచ్చుగా ఇటువంటివి తీసుకొనివస్తారని హెచ్చుగా చెప్పారు. అటువంటిభావము మాకు లేదని సవినయముగా మనవిచేస్తున్నాను. Majority తోనే నడిపించాలనుకొంటే అది వేరే విషయముగా వేయవచ్చును. కాని అటువంటి భావము లేదు. నిజముగా చెప్పవలసివస్తే మాకు మెజారిటీ వుంది అనేమాట మరచిపోయామేమోనని అనుకొంటాను. అట్లాగే ప్రతిపక్షము ఒకటి వుందని జ్ఞాపక ముంచుకోవలసిన అగత్యములేకుండా పోతున్నది. అది మంచిదే మన మంతా సుహృద్భావముతో వ్యవహారాలు నడిపించుకొంటున్నాము. ఏదో మాకు మెజారిటీ వుంది కనుక మా యిష్టమువచ్చినట్లు నడిపించుకొంటున్నామని ప్రతిపక్ష నాయకులు అనుకోనక్కరలేదు. దీనిని త్వరగా ఆమోదించిన త్వరగా ఎలక్షన్సు పెట్టడానికి అవకాశాన్ని కల్పించినవారు అవుతారు. ౩ మాసాలలోగా ఎలక్షన్సును పూర్తి చేయడానికే ప్రయత్నిస్తాము.

శ్రీ పి. సుందరయ్య. శ్రీ ఎక్బోటేగారు చెప్పిన గుమాస్తా అనే పదానికి ప్రభుత్వమువారు ఒప్పుకొంటారా? మేము రెండు పాయింట్సు చెప్పాము, ఈ చట్టము లేకపోయినా elections జరిపేదానికి అభ్యంతర మేమీ లేదని చెప్పాము. అది ప్రభుత్వమువారు కూడ ఒప్పుకున్నారు. ఎన్నికలు పెట్టదలచు కొంటే పెట్టవచ్చు లేకపోతే మానేయవచ్చు అది వేరేసంగతి. పాతదానిని validate చేసే విషయములో మా అభిప్రాయాలు చెప్పాము. కాని దీనిలో ఒక చిన్న పాయింటుమాత్రమే వుంది. వతన్‌దారుగా వున్న ఆయన పరిషత్తు ఎన్నికలలో పాల్గొనడానికి హక్కు లేదని దీనిలో ప్రభుత్వంవారు పెడుతున్నారు. ఆ principle ప్రకారమే ఆ వతన్‌దారుగా పనిచేస్తున్న ఆయనతోపాటు, అతనుక్రింద గుమాస్తాగా పెట్టుకొన్న ఆయనకూడ పరిషత్తు ఎన్నికలలో నిలబడ డానికి హక్కు లేదు ఓటు ఇచ్చేదానికి హక్కు వుంది. ఇది ప్రభుత్వమువారు ఒప్పుకొంటారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి : గుమాస్తా అంటే రెండు విధాలు వున్నది. తాను వతన్‌దారుగా వుండి private గా గుమాస్తాను పెట్టుకొని పనిచేసేది ఒకటి వుంది. అట్లాఅయితే వారు చెప్పినట్లు ఆక్షేపణీయముగా వుంటుంది. అటువంటి సందర్భములలో మేముకూడ ఒప్పుకొంటాం ఆ గుమాస్తాను సర్కారు తమ అంగీకారముతో పెట్టినపుడు అసలుదారుకు ఆ గుమాస్తామీద ఏమీ అధి కారముండదు కనుక అటువంటి సందర్భములోనే exemption చేయమంటు న్నాము. వారుచెప్పిన theory ప్రకారము వారు అంగీకరించవలసిన బాధ్యత వారిపై వుంటుంది కనుక ప్రైవేటుగుమాస్తా అయితే అవసరములేదు సర్కారు అంగీకారముతో పెట్టిన గుమాస్తాఅయితే వారికి disqualification వుండదు.

*Mr. Speekar* : I shall put the first reading of the Bill to vote.

*Sri P. Sundarayya* : No, Sir, We want clarification from the Hon. Minister. On the basis of the clarification by the hon. Minister, we will have to move certain amendments.

మిస్టర్ స్పీకర్. Second reading లో move చెయండి

శ్రీ పి సుందరయ్య ; Second reading ఎట్లాగండి ఇప్పుడు మేము ఒక Clarification ను అడిగాము. 'Amendment ను అంగీకరిస్తారా లేదా అని అడిగాము. We are going to move our amendments. Let the Hon. Minister say whether he is accepting our proposition

or not. On that basis we have to move our amendments in the second reading stage

మిస్టర్ స్పీకర్ : ఈ బిల్లు ఎలాగ రిజనల్ కమిటీకి పోతుందికదా! ఎందుకు మనకి తగాదా !

శ్రీ పి. సుందరయ్య : ఇది రీజినల్ కమిటీకి పోతుందా లేక ఆకాశకమిటీకి పోతుందా అనేది వేరు విషయము.

శ్రీ కె. వి. రంగారెడ్డి : రీజినల్ కమిటీవారమయిన మేము ఇక్కడనే అంగీకరిస్తున్నాము. దానికి మళ్ళీపోవలసిన అవసరములేదు.

శ్రీ పి. సుందరయ్య : మా ఉద్దేశము ఈ బిల్లు pass చేయడానికి ముందుగానే చెప్పాము. ఇదివరకు వారు legal గా చేశారు. వారు చేసిన పనిని validate చేసేదానికి reciprocal చేస్తున్నారా ! దానిమీద వారికి majority వుంది. మా అభిప్రాయాలు మేము చెప్పాము. దానిమీద మేము పట్టుపట్టదలచుకోలేదు. కనీసము ప్రభుత్వంవారు వతన్‌దారు పాల్గొనేదానికి అవకాశం లేకుండా ఎలా చేస్తున్నారో అదే విధముగా అతను క్రిందవున్న గుమాస్తాకు కూడ పాల్గొనే అవకాశముండకూడదు. ప్రైవేటు గుమాస్తా సంగతి లేనేలేదు. గవర్నమెంటు accept చేసిన గుమాస్తాసంగతి అయినాసరే, ఆ హక్కు ఆ గుమాస్తాకు లేదు అనేదాన్ని ప్రభుత్వంవారు అంగీకరిస్తారా ? అంగీకరించకపోతే మాకు ఉభయ భ్రష్టుత్వము, ఉపరి సన్యాసమెందుకు ? వారికి majority వుంది కనుక validate చేస్తున్నారు. వారు పెట్టిన principle ప్రకారము గుమాస్తాకుకూడ పరిషత్తుఎన్నికలలో నిలబడడానికి హక్కులేకుండాచేయమంటే అది న్యాయము అని అంటారు. మేము ఎందుకని ఈ బిల్లుకు pass చేయాలి.

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఒక వతన్‌దారు వుంటాడు. అతని క్రింద ఒక గుమాస్తాను appoint చేస్తారు ఆ appoint అయిన గుమాస్తా వుండేదానికి వీలు లేదనా మీరు అడిగేది.

శ్రీ బి. ఎల్లారెడ్డి (బిగ్గారం) : గుమాస్తా ఎలాగా వుండేదానికి వీలులేదు. వతన్‌దారు వుండేదానికే వీలులేదని చెపుతున్నాము. ఎందుకంటే అసలు యజమాని అలాగే వుంటాడు. జీతగానికి disqualification ఇస్తే ఏమి లాభముంది. అసలు యజమానికే disqualification ఇవ్వాలి.

శ్రీ పి. సుందరయ్య : దానిని గురించి మంత్రిగారేమంటారో చెప్పమనండి.

*Mr. Speaker*: Now the question is whether it should be referred to the Regional Committee. It is a

Regional Bill. It is introduced here. Now, the Member in charge may make a motion that it should be referred to the Regional Committee. Is the Hon. Minister moving the motion?

శ్రీ పి. రంగారెడ్డి : గౌరవ సభ్యులంతా ఒప్పుకొంటే రీజినల్ కమిటీకి పంపకుండానే second reading కు పంపవచ్చునని నా ఉద్దేశము.

శ్రీ పి. సుందరయ్య : మా ఉద్దేశ మదేనండి. అందుకొరకే పాతచరిత్ర యొక్క లోతుకి పోకుండా ప్రభుత్వము పెట్టిన principle ప్రకారమే ఒక సవరణను పెట్టాము. దానిని అంగీకరిస్తారో లేదో చెప్పండి. అంగీకరించకపోతే- We will demand that it should be sent to the Regional Committee దానిమీద rules of procedure అంతా వుంటుంది. We will see after it comes from the Regional Committee Reasonable గా వుండేటట్లు చూస్తే బాగుంటుంది అని చెప్తున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి : ఈ amendment కు ఒప్పుకోనడము చాల కష్టమవుతుందండి. దీనివల్ల వచ్చే పెద్ద లోటేమీ లేదు వారు కూడ ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : Regional Committee కి పంపాలని మేము demand చేస్తున్నాము.

*Sri P. Ranga Reddy:* All right, Sir, I move "that the Hyderabad Gram Panchayats (Andhra Pradesh Amendment) Bill 1960 be referred to the Andhra Pradesh Regional Committee for consideration and report."

*Mr. Speaker*: Motion moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"That the Hyderabad Gram Panchyat (Andhra Pradesh Amendment) Bill, 1960, be referred to the Andhra Pradesh Regional Committee for consideration and report.

The motion was adopted.

శ్రీ ఎన్. పి. చెంగల్వరాయనాయుడు (వేపంజేరి): అధ్యక్షా, ఇదివరకు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ కొన్ని మాటలు మాట్లాడారు. అది న్యాయంగా వుండదేమో! వాటిని expunge చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: దానిలో అభ్యంతరమేమీ లేదు. కొంచెము heat లో మాట్లాడారు. Now we postpone it

ఆర్థికశాఖ మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి): అధ్యక్షా, ఇది ప్రతిపక్ష సభ్యులు ఒప్పుకొన్నదే

శ్రీ పి. సుందరయ్య: అప్పటి పరిస్థితులు వేరు, ఇప్పటి పరిస్థితులు వేరు Opposition ను మీరు ఖాతరు చేయకుండావుంటే మేము మా పద్ధతిని follow అవుతాము. అసెంబ్లీని prorogue చేసి ordinance ద్వారా తీసుకొని రండి. ఇది 61 క్లాజులతో కూడిన బిల్లు. వర్తకులందరిని జైళ్లలో పెట్టే క్లాజులతో సహా వున్నవి అవన్నీ ఎక్కడకుపోతాయి

మిస్టర్ స్పీకర్: ఒప్పుకోవడమో, ఒప్పుకోకపోవడమో నాకు సంబంధించినది కాదు. అవసరమయితే Session ను పొడిగిస్తాము

We have already fixed certain dates. The last date for passing the Demands is to-morrow. Therefore, I want to request the Hon. Minister for Social Welfare to give her reply before 1-30 p. m. so that the votes may be taken on her Demand as well as we may guillotine the other Demands. We must finish the whole thing tomorrow.

ఈ బిల్లును ప్రవేశపెట్టిన తరువాత దానిని పూర్తిచేసి పోవాలి అవసరమయితే రేపు ఒకటి ముప్పావువరకు కూర్చుందాము.

We now adjourn till 8-30 A. M. tomorrow.

*The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 24th March, 1960.*